


నేటి దినపత్రిక సూర్య



visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
సంపుటి 10 | సంచిక 273
బుధవారం | 2 ఆగస్టు 2017 | విజయవాడ
| పేజీలు 12+8+8 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : దశమి మ. 2.29 నక్షత్రం : అనూరాధ సా. 4.33, వర్జ్యం రా. 10.45 నుంచి 12.31 వరకు
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.42 నుంచి 12.33 వరకు సూర్యోదయం: ఉ. 5.59 గం; సూర్యాస్తమయం: సా. 6.45 గం.

ఎల్ఈటీ కమాండర్ దుజానా హతం



11లో

• ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపిన భారత సైన్యం • లష్కరే తోయిబాలో కీలక ఉగ్రవాది • దుజానా హతంతో నేతను కోల్పోయిన ఉగ్రవాదులు

సిట్ విచారణకు కాస్త విరామం



3లో

• డ్రగ్స్ కేసులో సినీ ప్రముఖుల విచారణ పూర్తి • మూడు గంటలు సాగిన నందు విచారణ • రెండో లిస్టుపై కొనసాగుతున్న సస్పెన్స్

పాక్ ప్రధానిగా అబ్బాసీ బాధ్యతలు



11లో

• నవాజ్ షరీఫ్ రాజీనామాతో ఖాళీ అయిన ప్రధాని పదవి • సోదరుడు వచ్చే వరకూ తాత్కాలిక ప్రధానిగా అబ్బాసీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

చంద్రుల ఆశలపై నీళ్లు

అసెంబ్లీ సీట్ల పెంపు లేదని స్పష్టం చేసిన కేంద్ర మంత్రి హన్స్‌రాజ్

ఎంపీల ప్రశ్నకు స్పష్టతనిచ్చిన కేంద్రం





• ఇప్పట్లో అసెంబ్లీ పునర్విభజన ఉండదు • ఆర్టికల్ 170ను సవరించాల్సిందే • అసెంబ్లీ సీట్ల పెంపు ఇప్పట్లో సాధ్యం కాదు • ఎంపీలు మురళీమోహన్, ప్రభాకర్‌రెడ్డిల ప్రశ్నకు సమాధానమిచ్చిన హోం శాఖ సహాయ మంత్రి • అసెంబ్లీ సీట్ల పెంపుపై ఆశలు పెట్టుకున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు • ప్రధాని వద్ద పలుమార్లు మొరపెట్టుకున్న చంద్రబాబు, కేసీఆర్ • సీట్ల పెంపునకు అంగీకరించని తెలుగు రాష్ట్రాల బీజేపీ నేతలు • పెంపు లేదని మరింత స్పష్టత ఇచ్చిన కేంద్రం

తెలుగు రాష్ట్రాల్లో పాలన కొనసాగిస్తున్న ఇద్దరు 'చంద్రుల'ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయేందుకు రూపొందించిన 'విభజనచట్టం'లో తెలంగాణ, ఏపీలో శాసనసభ సీట్లు పెంపునకు సంబంధించి ఉంది. దీంతో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శాసనసభ స్థానాలను పునర్విభజించాలంటూ ఇప్పటి వరకు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు.

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి :ఈ విషయంపై పలు మార్లు ప్రధాని నరేంద్ర మోడీకి సైతం మొరపెట్టుకున్నారు. గత వారం క్రితం తెలగు రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలు పెంచుతారంటూ ఇందుకు కేంద్రహోంశాఖ చర్యలు చేపట్టిందంటూ వార్తలు వచ్చాయి. అయితే రాష్ట్రపతి నామ్‌నాథ్‌కోవింద్ ప్రమాణస్వీకారానికి హాజరైన తెలంగాణ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ప్రధాని భేటీలో ఈ అంశాన్ని నరేంద్రమోడీ దృష్టికి తీసుకొచ్చారు. అప్పుడు ఆయన పునర్విభజన సాధ్యం కాదంటూ చెప్పినట్లు వార్తాకథనాలు వచ్చాయి. అయితే ఈ విషయాన్ని మంగళవారంనాడు కేంద్రహోంశాఖ మంత్రి హన్స్‌రాజ్ సస్పెన్షన్‌కు తెరదించారు. తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల పెంపు అంశంపై కొనసాగుతోన్న సస్పెన్స్‌కు కేంద్రం మరో మారు తెరదించింది. ఆంధ్రప్రదేశ్ విభజన

మిగతా 6లో

సాంకేతికతతో ఆదర్శపాలన

టెక్నాలజీతో ఎంతో డబ్బు ఆదా

• ఇ-ఏడాదిగా 2017 సంవత్సరం • పౌరసేవల్లో దేశానికే ఆదర్శం • ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంకేతికత సాయంతో పారదర్శకమైన, ఆదర్శవంతమైన పాలనను ప్రజలకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాలన సులువవుతోందన్నారు. మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ-ప్రగతిపై అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 2017ను ఈ- సంవత్సరంగా చంద్రబాబు ప్రకటించారు. పౌర సేవలు అందించడంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా ఉందన్నారు. డిజిటల్ ఏపీ కోసం క్లౌడ్‌ను వినియోగిస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని అన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పేరిట మరో సాంకేతిక విప్లవం నడుస్తోందని, దాన్ని అందిపుచ్చుకోవడంలో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. తుపాన్లు, పిడుగులు వంటి వాతావరణ సమాచారాన్ని ముందస్తుగానే ప్రజలకు తెలియజేసి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారిస్తున్నామన్నారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు అందుకనుగుణంగా మారాల్సిన అవసరాన్ని సీఎం గుర్తుచేశారు. ఏ ధృవపత్రమైనా, ఎలాంటి అనుమతులునైనా రియల్‌టైంలో అందిస్తున్నామన్నారు. నేరాలకు పాల్పడిన వారిని అప్పటికప్పుడే పట్టుకుంటున్నట్టు స్పష్టంచేశారు. ఏ విషయాన్నయినా క్షణాల్లో పరిష్కరిస్తున్నామని, ప్రజలు తన కార్యాలయానికి రాకుండానే

మిగతా 6లో

దిగ్విజయ్‌ను తప్పించిన కాంగ్రెస్

తెలంగాణ బాధ్యతలు కుంతియాకు

• ఏపీ ఇన్‌చార్జి నియామకానికి కసరత్తు • పార్టీ బలోపేతం కంటే వివాదాలకే డిగ్గీ కేంద్రబిందువు • కొన్నిసార్లు తలనొప్పిగా మారిన డిగ్గీ వ్యాఖ్యలు • సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ • దిగ్విజయ్‌ని తప్పిస్తూ కీలక నిర్ణయం • ఏపీకి ఎవరు వస్తారన్నదానిపై ఆసక్తి





న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న దిగ్విజయ్‌సింగ్‌ను పార్టీ అధిష్టానం తప్పించింది. దిగ్విజయ్‌స్థానంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా కుంతియాకు బాధ్యతలను అప్పగించగా, ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి నియామకానికి మరికొంత సమయాన్ని తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా దిగ్విజయ్‌ను తప్పించి, ఆయన స్థానంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించిన సుశీల్‌కుమార్ షిండేను నియామిస్తారన్న ఊహగహానాలు వినిపించాయి. దిగ్విజయ్ పార్టీ బలోఎతం కంటే ఎక్కువగా వివాదాస్పద వ్యాఖ్యలతోనే వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. దిగ్విజయ్ వ్యాఖ్యలతో కొన్నిసార్లు ఏమి సమాధానం చెప్పాలో తెలియక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తలలు పట్టుకున్నారు. తెలంగాణ పోలీసులపై దిగ్విజయ్ చేసిన ఆరోపణలు తీవ్ర వివాదస్పదమ య్యాయి. అలాగే మియాపూర్ భూ కుంభకోణంలోను మంత్రివర్గంలోని ఒక కీలకమంత్రిత్వ శాఖ

మిగతా 6లో



నీతి ఆయోగ్‌కు పనగారియా రాజీనామా

• గతంలో కొలంబియా వర్సిటీలో అధ్యాపకుడిగా పనగారియా • సెలవుపై ఇండియాకు వచ్చిన పనగారియా • ఇప్పుడు సెలవు పొడిగించేందుకు అంగీకరించని వర్సిటీ అధికారులు • ఇండియాలో పదవిని వదులుకోవాలని నిర్ణయం

6లో

సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్

పీఎం భార్గవ అస్తమయం

• గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భార్గవ • ఆయన వయసు 89 సంవత్సరాలు • సెంటర్ ఫర్ మాలిక్యులర్ బయాలజీ ఫౌండేషన్ డైరెక్టర్ • 1986లో పద్మభూషణ్‌తో సత్కరించిన భారత ప్రభుత్వం • నేడు అంత్యక్రియలు

6లో



అంతా ఇంతే!



పాయింట్ల పరిధి దాటినట్టుంది సార్ అందులో పారేసాడు

వైపీపీలోకి శిల్పా చక్రపాణిరెడ్డి?

• అనుచరులతో జోరుగా మంతనాలు • ఉపపోరులో వలసల జోరు? • వైసీపీలోకి శిల్పా చక్రపాణిరెడ్డి? • వలసనేతలతో మారుతున్న వ్యూహాలు • కర్నూలులో మారుతున్న రాజకీయ సమీకరణలు • బంధుత్వాలు, వర్గపోరు కీలకం కానున్నాయా? • చక్రపాణిరెడ్డి చేరికతో మారనున్న రాజకీయ ముఖచిత్రం • ఈ వలసలు ఎవరి కొంప ముంచుతాయి?

కర్నూలు, మేజర్‌న్యూస్: టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్దమైందని విశ్వసనీయంగా తెలుస్తోంది. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగిన శిల్పా మోహన్‌రెడ్డి సోమవారం తన సోదరుడు, టీడీపీ ఎమ్మెల్సీ అయిన శిల్పా చక్రపాణి రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ మారే విషయంలో శిల్పా చక్రపాణిరెడ్డి సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఇదే అంశంపై తన అనుచరులతో ఆయన జోరుగా చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. దీంతో టీడీపీ నేతలు శిల్పా చక్రపాణిరెడ్డిని బుజ్జగించే చర్యలకు దిగారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మంత్రి కాల్వ శ్రీనివాసులు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు రంగంలోకి దిగి చక్రపాణి రెడ్డితో మంతనాలు జరిపే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనే దీంతో సీఎం రమేష్‌తో చక్రపాణి రెడ్డి అనుచరులు వాగ్వాదానికి దిగారని తెలుస్తోంది. తమకు

మిగతా 6లో



రూ.2600 కోట్లతో భూగర్భ డ్రెయినేజీ

స్వచ్ఛ పంచాయతీలుగా అన్ని గ్రామాలు

• నరేగా అనుసంధానంతో ఏర్పాటు
• 4 లోగా పరిపాలనా అనుమతులు
• 15న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలకు శంకుస్థాపన
• ఏపి ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి లోకేష్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.2600కోట్ల వ్యయంతో భూగర్భ డ్రెనేజీ వ్యవస్థ ఏర్పాటుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. దాదాపు 10వేల కిలోమీటర్ల మేర భూగర్భ డ్రెనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఐదువేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో భూగర్భ డ్రెనేజీ ఏర్పాటుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నరేగా అనుసంధానంతో నాణ్యమైన భూగర్భ డ్రెనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికను లోకేశ్ ఖరారు

మిగతా 6లో

దేశభక్తికి నిజమైన నిర్వచనం పింగళి వెంకయ్య

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సగర్వంగా రెపరెపలాడే మన జాతీయ జెండాను చూసినంతనే త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. అనే మాటలకు పింగళి నిజమైన నిర్వచ నమనికొని యాడారు. 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్లపెనుమర్రులో జన్మించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కే కాక, దేశానికే ముద్దుబిడ్డ అని, తుది శ్వాస దాకా విలువలకు నిబద్ధుడై, నిజాయతీగా జీవించారని చంద్రబాబు కొని యాడారు. 19 ఏళ్లకే బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో చేరారని, ఆఫ్రికాలో జరి గిన ఆంగ్లో-బోయర్ యుద్ధంలో పాల్గొన్నారని చెప్పారు. పింగళి వెంక య్య కు ఆనాడు మహాత్మునితో ఏర్పడిన తొలిపరిచయం ఐదు దశాబ్దాలు కొనసాగిందని అన్నారు. పింగళి వెంకయ్య మహాత్ముని అభిమానం పొంది ఆయన సూచనలతో జాతీయ జెండాకు రూపకల్పన చేసిన ధన్యజీవి అని శ్లాఘించారు. జాతీయ పతాకాలను పరిశీలించి మన దేశ జాతీయపతాకాన్ని తయారు చేశారన్నారు. ఆయన వ్యవసాయం, భూభౌతిక శాస్త్రం మీద ఎం తో ఆపేక్ష కనపరిచారని, జపనీస్ సహా అనేక విదేశీ భాషల్లో ప్రవేశం ఉందన్నారు.



బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- బీసీలు ఆత్మ గౌరవంతో జీవించే పథకాలను రూపొందిస్తున్నాం
- కులవృత్తుల్లో అత్యాధునిక యంత్రాల వినియోగానికి ప్రణాళిక
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బీసీ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం సచివాలయంలో శాలివాహన (కుమ్మరి) సంఘ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీసీలు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా పథకాలను రూపొందిస్తున్నామని మంత్రి జోగు రామన్న అన్నారు. రాజకీయంగా, సామాజికంగా బీసీలు ఎదుగాలని ఆయన అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుల వృత్తులతోనే ఆధార పడి ఉందన్నారు. కులవృత్తుల్లో అత్యాధునిక యంత్రాల వినియోగానికి ప్రణాళికలు రచిస్తున్నామని ఆయన తెలిపారు. పాత పద్ధతులను ఆచరించడం మానుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగావృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. మానవ జీవితానికి కుమ్మరి వర్గాల ఉత్పత్తులు ముడి పడి ఉన్నాయని ఆయన అన్నారు. మనిషి పుట్టుక, గిట్టుక, పెళ్లీళ్లు, సహా ప్రతి అంశంలో కుమ్మరి వర్గాల మట్టి ఉత్పత్తుల అవసరం విధిగా ఉంటుందన్నారు. కుమ్మరి వర్గాలు ఆధునిక పద్ధతుల్లో వ్యాపారం చేసుకునేందుకు, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. అందు కోసం రాజస్తాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రల్లో అమలు జరుగుతున్న పలు కార్యక్రమాలను పరిశీలించేందుకు ప్రత్యేకంగా బృందాలను త్వరలో పంపుతామని ఆయన తెలిపారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ కుమ్మరి వర్గాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అశోక్‌కుమార్, అదనపు కార్యదర్శి సైదా, అదనపు డైరెక్టర్లు మల్లయ్య భట్టు, అలోక్ కుమార్, కుమ్మరి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం పదవి కోసం యాగం చేయడమా

టిడిపి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం పదవి కోసం ప్రతిపక్ష నేత జగన్ యాగం చేయడమా అని టిడిపి ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని, ఓట్ల కోసం బైబిల్ పట్టుకోవడం, యాగాన్ని ప్రారంభించడం లో ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదన్నారు. వర్షాలు పడాలని యాగం చేయించడం లేదని, ముఖ్యమంత్రి కావాలనే రెండేళ్ళు జగన్ యాగం చేయిస్తున్నారని ఆరోపించారు. రోజా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ప్రజల్ని మభ్య పెట్టడానికి వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వైసిపి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రశాంత్ కిషోర్ తో జగన్ ట్యూషన్లు చెప్పించుకున్నా ముఖ్యమంత్రి కావాలనడం కలే అన్నారు. ఎన్నికల్లోపు జగన్ జైలుకెళ్ళడం ఖాయమన్నారు. తండ్రి చనిపోతే కన్నీళ్ళు పెట్టుకోని జగన్ పట్టిసీమకు నీళ్ళొస్తే కన్నీళ్ళు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ పై ఉన్న కేసులకు వెంటనే జడ్జిమెంటు ఇవ్వాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు త్వరలోనే లేఖ రాస్తామన్నారు. జగన్‌కు రాజకీయ గురువు కెసిఆర్ అని, ఎన్ని సర్వేలు చేయించినా మళ్ళీ టిడిపి దే ప్రభుత్వమని వెంకన్న స్పష్టం చేశారు.

అన్నపూర్ణ భోజన పథకంపై ఏపీ ఆరా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అన్నార్థుల ఆకలి తీర్చేందుకు జీహెచ్ఎంసీ ప్రారంభించిన 'అన్నపూర్ణ' (ఐదు రూపాయల భోజన పథకం)పథకం దేశంలోని పలు రాష్ట్రాలు ఆరా తీస్తున్నాయి. ఈ పథకం అమలుపై ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేశాయి.

- అధ్యయనానికి వచ్చిన ఏపి మునిసిపల్ కమిషనర్లు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌తో భేటీ

ప్రస్తుతం ఈ పథకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరా తీస్తున్నది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల కమిషనర్లు మంగళవారంనాడు పథకం తీరును పరిశీలించారు. తిరుపతి, విజయవాడ, గుంటూరు, మంచిలీపట్నం, శ్రీకాకుళం, కడప, ఒంగోలు తదితర నగరాల మున్సిపల్ కమిషనర్లు నేడు జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని సందర్శించి కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కూడా అన్నపూర్ణ పథకంలాంటి భోజన పథకాన్ని ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం నిర్ణయించినందున జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న అన్నపూర్ణ ఐదు రూపాయల భోజన పథకాన్ని అధ్యయనం చేయడానికి హైదరాబాద్ వచ్చినట్టు కమిషనర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 150 అన్నపూర్ణ కేంద్రాల ద్వారా ప్రతిరోజు కేవలం ఐదు రూపాయలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకానికిగాను సంవత్సరానికి జీహెచ్ఎంసీ ద్వారా 39కోట్లు కేటాయించామని తెలిపారు. నగరంలో పేదలు, కార్మికులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నగరానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి ఈ భోజన కేంద్రాల ద్వారా తక్కువ ధరకే భోజనం అందుతుందని కమిషనర్ వివరించారు. ఈ సమావేశం అనంతరం నగరంలోని ఐదు రూపాయల భోజన కేంద్రాలను మున్సిపల్ కమిషనర్లు పరిశీలించారు. హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కిచెన్‌ను కూడా వారు పరిశీలించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ శోభ, విజయవాడ కమిషనర్ నివాస్, కర్నూల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, నెల్లూర్ కమిషనర్ ఢిల్లీరావు, గుంటూరు కమిషనర్ అనురాధ, విజయనగరం కమిషనర్ ఎ.కనకమహాలక్ష్మి, ఒంగోలు కమిషనర్ వెంకటకృష్ణ, మచిలీపట్నం కమిషనర్ రావు, , కడప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, అనంతపురం కమిషనర్ పి.వి.వి.ఎస్.మూర్తి, రాజమండ్రి అడిషనల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పా మోహన్‌రెడ్డి మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేశారు



కర్నూలు,సూర్యప్రతినిధి: భూమా నాగిరెడ్డి చనిపోయిన తర్వాత శిల్పా మోహన్‌రెడ్డి మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేశారని మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు.మంగళవారం మంత్రి మాట్లాడుతూ అయినా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించామని ఆమె తెలిపారు. శిల్పా మోహన్ రెడ్డికి ఓట్లు వేస్తే అభివృద్ధిని అడ్డుకుంటారని నంద్యాల ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. పవన్ కళ్యాణ్‌తో భూమా కుటుంబానికి మంచి సంబంధాలే ఉన్నాయని చెప్పారు. ఉప ఎన్నికల్లో పవన్ మా కుటుంబానికి అండగా నిలుస్తారని ఆమె చెప్పుకొచ్చారు.

నంద్యాల అభివృద్ధిని అడ్డుకుంటున్న జగన్ : కే ఈ కృష్ణమూర్తి



నంద్యాల ,సూర్యప్రతినిధి: నంద్యాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్షనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కాళ్లు, చేతులు ఆడటం లేదు అమరావతిలో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసి విఫలమైన నంద్యాల అభివృద్ధిని సైతం అడ్డుకోవాలని చూస్తున్నారని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఆరోపించారు. మంగళవారం టీడీపీ పార్టీ కార్యలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అవినీతి పుట్టి అవినీతిలో పెరిగిన సాక్షి అడ్డం పెట్టుకొని వైసీపీ అభివృద్ధి నిరోదకుల పార్టీగా మారిందని ధ్వజమెత్తారు. ఆపార్టీ చెందిన నాయకుడు,మాజీ మంత్రి దర్మాన ప్రసాధరావు మాజీ సైనికులకు చెందిన 50 ఎకరాల భూమిని ఆక్రమించారని,వైసీపీ నాయకులందరు ఓముఠాగా ఏర్పడి అవినీతి బాటలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ పత్రిక సాక్షి అబద్దాలు,అవాస్తవాలు ప్రచారం చేస్తూ అవినీతి, అబద్దాల పుట్టగా మారిందని,అందుకే జనం సాక్షి పత్రికను చదవటం మానేశారన్నారు. అభివృద్ధికి అడ్డుపడటమే జగన్ నైజమని కేఈ తెలిపారు.

వెంకయ్య తప్పుకోవడం వల్ల బీజేపీకి కొంత నష్టమే : పురంధేశ్వరి



విజయవాడ, మేజర్‌న్యూస్ః వెంకయ్య నాయుడు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవడం ఏపీలో బీజేపీకి కొంత నష్టమేనని బీజేపీ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యను ఏపీ ప్రభుత్వం దృష్టికి తేవడంలో జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ సఫలమయ్యారని అన్నారు. పవన్ కళ్యాణ్‌కి ఏ నిర్ణయమైనా తీసుకునే స్వేచ్ఛ ఉందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షంతో కలిసిపనిచేస్తున్నా సొంతంగా బలపడాలని అనుకుంటున్నామని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని అమిత్ షా చెప్పారని ఆమె వెల్లడించారు. పార్టీల మధ్య పొత్తులు వ్యక్తుల మధ్య ఒప్పందాలు కాదని, పొత్తులపై ఎన్నికల సమయంలో కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. తమ పార్టీ రాజకీయ లబ్ధి కోసం నిర్ణయాలు తీసుకోదని, ప్రజల సంక్షేమం కోసం సిద్ధాంతపరంగా నిర్ణయాలుంటాయని స్పష్టం చేశారు. ఏపీలో జరుగుతున్న పరిణామాల గురించి కేంద్రానికి చెబుతుంటామన్నారు. సభలు, పాదయాత్రలకు అనుమతి నిరాకరించడం సబబు కాదన్నారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడాన్ని ఆమె తప్పుబట్టారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం సరికాదన్నారు. రిజర్వేషన్లు అనేవి ఒక పద్ధతి ప్రకారం ఇస్తారని, రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకెళితే కేంద్రం కూడా దృష్టి సారిస్తుందని పురందేశ్వరి తెలిపారు.

టీఆర్ఎస్‌తో కలవడమా?: బీజేపీ చీఫ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వచ్చే ఎన్నికల్లోనూ కేంద్రంలో బీజేపీదే అధికారం అని, నరేంద్ర మోదీనే ప్రధానిగా ఉంటారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే లక్ష్మణ్ అన్నారు. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనపైనా విమర్శలు చేశారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులను వంచించారని విమర్శించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో ఎట్టి పరిస్థితుల్లో జతకట్టేది లేదని తేల్చి చెప్పారు.

తెలుగుదేశం పార్టీని పటిష్ఠం చేయాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు దేశం పార్టీని పటిష్ఠం చేయాలని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయంలో మైలవరం నియోజకవర్గ పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో క్రిందిస్థాయి వరకు తీసుకు వెళ్ళాలని యడకోధఃధః వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, దీపం, రహదారులు, డ్రైయిన్లు, చెరువుల పూడికతీత పనులు, కాలువల మరమ్మత్తులు ఇలా అన్ని అభివృద్ధి పనులను కోట్ల రూపాయలతో గ్రామాల్లో చేసినట్లు తెలిపారు. ఇంకా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు వగైరాలు రాబోవు జన్మభూమి కార్యక్రమంలో పూర్తి స్థాయిలో ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు చింతలపూడి ఎత్తిపోతలకు త్వరలో భూమిపూజ నిర్వహిస్తామని పట్టిసీమ తరహాలో సంవత్సరంలోపు పూర్తి చేసే దిశగా పనులు జరుగుతాయని వివరించారు. బెల్ట్ షాపులు పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని దీనిపై ముఖ్యమంత్రి గారు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని ఎవ్వరిని ఉపేక్షించేది లేదని తెలిపారు. గ్రామాల్లో ఇంకా బెల్టు షాపులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్క బెల్టు షాపు నడిపేందుకు వీలులేకుండా ఎక్సై జ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పలు చోట్ల రహదారి మరియు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని సభ్యులు మంత్రి ఉమా దృష్టికి తీసుకురాగా వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవలాని అధికారులకు తగిన ఆదేశాలు జారీచేసారు.

ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అబ్దుల్‌ఖాదర్



విజయవాడ, మేజర్‌న్యూస్ః నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం అబ్దుల్ ఖాదర్‌ను ఏపీ పీసీసీ ప్రకటించింది. కర్నూలు జిల్లా కమిటీ సిఫారసు మేరకు కాంగ్రెస్ అధిష్టానవర్గం ఆమోదం ప్రకారం పోటీకి నిలబెట్టినట్లు ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలు దుష్టయానికి, కాంగ్రెస్‌పార్టీకి మధ్య జరిగే ఎన్నికని పేర్కొన్నారు. బిజెపి, టిడిపి, జగన్ పార్టీలు ఒకపక్క, కాంగ్రెస్‌పార్టీ వైపుగా పోటీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరా భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎపిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.శైలజానాథ్, ఎపిసిసి ఉపాధ్యక్షులు ఎన్.తులసిరెడ్డి, సూర్యానాయక్, ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, జంగాగౌతమ్‌లతో కలిసి రఘువీరారెడ్డి మాట్లాడారు. కేంద్రానికి అధికారంలో ఉన్న తెలుగుదేశం, ప్రతిపక్ష పార్టీలు రాజీపడ్డాయని, ప్రతిపక్షంగా ఉన్న జగన్‌పార్టీ రాష్ట్ర అవసరాలను సాధించడంలో డీలా పడిపోయిందన్నారు. అందుకే బిజెపి, టిడిపి, వైసీపీలు ఒకటన్నారు. ప్రత్యేక హోదా మొదలుకుని పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు కర్మాగారం, దుగరాజపట్నం పోర్టు, వెనుకబడిన జిల్లాలకు నిధులు, రాజధాని నిధులు తదితర వాటిని సాధించడంలో కేంద్రంతో రాజీపడ్డారన్నారు. ప్రజల అవసరాల కంటే పార్టీల వ్యక్తిగత శ్రేయస్సేకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మోదీ దగ్గర మార్కులు పొందాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్రాన్ని పణంగా పెట్టారని విమర్శించారు. ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ మైనార్టీలు, దళితులపై గత మూడు సంవత్సరాలుగా దాడులు పెరిగిపోయాయన్నారు. మతాంతర వివాహం చేసుకున్న అబ్దుల్ ఖాదర్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేయడమైనదన్నారు. ఈనెల 4 లేదా 5వ తేదీల్లో నామినేషన్ దాఖలు చేస్తామన్నారు.

తెలంగాణలో రాజ్యహింస పెరుగుతోంది

టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో రాజ్యహింస పెరిగిందని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవార ఆయన గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ కుల రాజకీయాలు చేస్తుందని టీఆర్ఎస్ నేతలు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. థర్డ్ డిగ్రీ జరిపితే, ఒక దళిత ఎంపీగా బాల్క సుమన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. సిరిసిల్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ ఈఘటనపై నోరు విప్పలేదు కాబట్టే కాంగ్రెస్ బాధితులకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా దిగ్విజయ్ తొలగింపుపై మల్లురవి వివరించారు.

విక్రమ్ గౌడ్ స్వీయ సుపారీ



హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్: విక్రమ్‌గౌడ్ కాల్పుల మిస్టరీని పోలీసులు చేధించారు. విక్రమ్ డైరెక్షన్‌లోనే కాల్పుల డ్రామా జరిగినట్లు పోలీసులు విచారణలో స్పష్టమైంది. డబ్బుకోసం తన తండ్రిని బెదిరించేందుకు విక్రమ్‌గౌడ్ ఆత్మహత్య డ్రామా ఆడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విక్రమ్ చెబితేనే తాము కాల్పులు జరిపినట్లు వారు విచారణలో ఒప్పుకున్నారు. విక్రమ్, అతని భార్య షిపాలి పొంతనలేని సమాధానాలతో కేసును తప్పుదోవ పట్టించారని పోలీసులు భావిస్తున్నారు. కాల్పులకు కారణమైన తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. .కాల్పుల ఘటన జరిగిన నాటి నుంచి కేసు రోజుకో మలుపు తిరిగింది. కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు 10బృందాలతో దర్యాప్తు చేశారు. ప్రధానంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకే విక్రమ్ ఆత్మహత్య డ్రామా ఆడినట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. దీంతో విక్రమ్, షిపాలిపై 3సెక్షన్ల కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉందని సమాచారం. చేపట్టిన ఏ వ్యాపారంలోనూ రాణించలేకపోయిన విక్రమ్ గౌడ్ ఆర్థికంగా నష్టాలు చవిచూస్తున్నారు. వారసత్వంగా వస్తున్న స్థిరాస్తులు కరిగిపోయాయి.తండ్రి ముఖేష్‌గౌడ్ కూడబెట్టిన ఆస్తులు తన బంధువు పేరుతో ఉండటాన్ని విక్రమ్ జీర్ణించుకోలేకపోయాడు. పైగా తనకు ఆస్తి దక్కకుండా బాబాయ్ కట్టడి చేస్తున్నాడనే భయం కూడా విక్రమ్‌లో ఉంది. ఓ వైపు సొంత ఆస్తి దక్కకపోవడం, మరోవైపు వ్యాపారంలో నష్టాలు, ఇంకో వైపు నుంచి అప్పు ఇచ్చిన వారి నుంచి తీవ్ర ఒత్తిడి ఇవే విక్రమ్ ఆత్మహత్య డ్రామాకు పురిగొల్పినట్లు సమాచారం.విక్రమ్‌గౌడ్, అతనిభార్య షిపాలి నుంచి పలు వివరాలను సేకరించారు. సాంకేతిక సాక్ష్యాధారాలతో విక్రమ్‌గౌడ్ ఇంట్లోకి ఎవరూ రాలేదని పోలీసులు నిర్ధరించుకున్నారు. అతనే ఆయుధంతో ఆత్మహత్యా యత్నం చేసుకున్నట్టు అనుమానిస్తున్నారు. విక్రమ్ మాత్రం బయటి నుంచి వచ్చిన దుండగులు తనను కాల్చారన్న మాటలకే కట్టుబడి ఉన్నాడు. ఫోన్‌కాల్స్, కాపలాదారు చెప్పిన సాక్ష్యాల ఆధారంగా విక్రమ్ సంఘటన జరిగిన రోజు అరగంటపాటు బయటకు వెళ్లారని గుర్తించారు. తలుపు వేయవద్దంటూ విక్రమ్ తనకు చెప్పినట్లు కాపలాదారు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజా సమస్యలపై స్పీకర్ కోడెల శివప్రసాదరావు రివ్యూ సమావేశం నిర్వహించారు. గుంటూరు గెస్ట్ హస్ లో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ, పంచాయతీరాజ్, రెండు నియోజకవర్గాల పరిధిలోని అధికారులు పాల్గొన్నారు. ముందుగా అధికారులతో మాట్లాడుతూ సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అద్దంకి-నార్కేట్ పల్లి హైవే వేసేటప్పుడు నకరీకల్లు వద్ద దెబ్బ తిన్న తాగునీటి పైప్ లైన్ వ్యవస్థను ఇప్పటికీ ఎందుకు పరిష్కరించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే రెండు నియోజకవర్గాల పరిధిలోని ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య ఉంటే పంచాయతీ, అధికారులు కోఆర్డినేషన్ తో సమస్య పరిష్కారించాలని ఆదేశించారు. గ్రామాల్లో 30ఆర్వోప్లాంట్లు ఇస్తున్నామని వీటిని ఏ గ్రామాల్లో ఏర్పాటు చేయాలి ఈ ప్లాంట్ ద్వారా వచ్చే వేస్ట్ వాటర్ ఎలా ఉపయోగించాలి, మినరల్స్ ఎంత ఉండాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల పరిధిలోని రహదారుల అభివృద్ధి, విస్తరణపై రోడ్లు, భవనాల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. సత్తెనపల్లి పట్టణంలో రోడ్లు, ప్రభుత్వ గెస్ట్ హస్ అభివృద్ధి పనులపై చర్చించారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్లకు ఇరువైపులా చెట్లునాటడం ప్రాజెక్టులో భాగంగా చేపడితే భాగుంటుందని సూచించారు. ఇదే విషయం సీఎంతో కూడా మాట్లాడినట్లు గుర్తుచేశారు. అనంతరం సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలోని నకరీకల్లు, రాజుపాలెం మండలంలోని గిరిజన తండాల సమస్యలపై చర్చించారు. ఈ తండాల్లో అటవీ, శాఖ ల పరిధిలోని భూ సమస్యలపై చర్చించారు. ఇక్కడ తండాల్లో పట్టాల విషయంలో ఇబ్బందులు ఉండడం వల్ల అభివృద్ధి ఆగిపోతుందన్నారు. రెవిన్యూ, అటవీ, ఈ మూడు శాఖల సమన్వయం తో సమస్య పరిష్కారించాలని సూచించారు. ఈ తండాలు, ఫారెస్ట్, పరిధిలో ఉండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా రెండు నియోజకవర్గాల పరిధిలోని మిగిలిన అంగన్‌వాడీ పాఠశాలలు, శ్మశానవాటికలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మనం చేసుకోంటున్న అభివృద్ధిని చూసి అంగన్‌వాడీ పాఠశాలలు, శ్మశానవాటికల నిర్మాణంలో చేయూతనివ్వడానికి ముందుకు వస్తున్నారన్నారు.



గురుకుల పరీక్షపై స్టే ఎత్తివేత, అయినా తొలగని అడ్డంకి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః గురుకుల డిగ్రీ మహిళా కళాశాలల్లో అధ్యాపకుల పోస్టుల భర్తీపై హైకోర్టు ధర్మాసనం స్టే ఎత్తివేసింది. అయితే, జీవో 1274పై స్టే కొనసాగుతున్నందున పరీక్ష నిర్వహించే అవకాశం లేదు.గురకుల మహిళ డిగ్రీ కళాశాలల్లో 546 పోస్టులను కేవలం మహిళలతోనే భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ ప్రకటన జారీ చేసింది. పోస్టులు పూర్తిగా మహిళలకే కేటయించడాన్ని సవాలు చేస్తూ వెంకట నర్సయ్య గౌడ్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. గల నెల 30న జరగాల్సిన పరీక్ష దీంతో వాయిదా పడింది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రభుత్వం హైకోర్టు ధర్మాసనం వద్ద అప్పీల్ దాఖలు చేసింది. ఇవాళ విచారణ జరిపిన ధర్మాసనం స్టే ఎత్తివేసింది. అయితే, మహిళల గురుకులాల్లో మహిళలనే ఎంపిక చేయాలంటూ ప్రభుత్వం జారీ చేసిన 1274 జీవోపై దాఖలైన మరో వ్యాజ్యంలో హైకోర్టు స్టే కొనసాగుతోంది. నోటిఫికేషన్లన్నీ ఆ జీవో ప్రాతిపదికనే ఇచ్చినందున టీఎస్‌పీఎస్సీ గురుకుల పరీక్షలన్నీ వాయిదా వేసింది. తాజాగా స్టే ఎత్తి వేసినప్పటికీ జీవో 1274 పై స్టే కొనసాగుతున్నందున డిగ్రీ కళాశాల అధ్యాపక ఉద్యోగాల పరీక్ష జరిగే అవకాశం లేదు. మరోవెపు ఆ జీవోపై కూడా స్టే ఎత్తివేయాలంటూ ప్రభుత్వం హైకోర్టు ధర్మాసనం ఎదుట అప్పీల్ దాఖలు చేసింది. త్వరలో దీనిపై విచారణ జరిగే అవకాశం ఉంది.

విచారణకు విరామం

- మలి విడతలో మహామహులు
- అనతికాలంలో ప్రముఖులకు నోటీసులు
- ముగిసిన హీరో నందు విచారణ
- ఇప్పటి వరకు 27మందిని విచారించిన సిట్
- 90 గంటల పాటు సిట్ విభాగం సాగిన వైనం
- డ్రగ్స్ కేసులో 19 మంది అరెస్ట్



(హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్): డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు కెల్విన్ ఫోన్‌కాల్స్ డేటా ఆధారంగా వర్ధమాన హీరో నందు అలియాస్ ఆనంద కృష్ణను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. డ్రగ్స్ కేసులో భాగంగా 12వ రోజు మంగళవారం ఉదయం నందు నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయానికి హాజరయ్యారు. కెల్విన్, జీశాన్‌లతో నందుకు పరిచయం ఉందని, అందులో భాగంగానే డ్రగ్స్ వ్యవహారంపై ప్రశ్నించనున్నామని సిట్ అధికారులు ఇప్పటికే వెల్లడించిన విషయం విదితమే. ఆ దిశగా సిట్ అధికారులు...నందూను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. సుమారు మూడు గంటల పాటు ఆయన్ని సిట్ అధికారులు విచారణ జరిపారు. ప్రధానంగా కెల్విన్‌తో సంబంధంపై సిట్ ఆరా తీసినట్లు తెలిసింది. నందు విచారణతో తొలి విడత విచారణ పూర్తయింది.కాగా వర్ధమాన నటుడు తనీష్‌ను కూడా సిట్ సోమవారం నాడు ప్రశ్నించిన విషయం విదితమే. ఇప్పటివరకూ సిట్ అధికారులు చిత్రపరిశ్రమకు చెందిన 11మందిని విచారణ చేశారు. ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, కెమెరా మెన్ శ్యామ్ కే నాయుడు, నటుడు సుబ్బరాజు, హీరోలు తరుణ్, నవదీప్, సినీనటి చార్మీ, ముమైత్ ఖాన్, ఆర్ట్ డైరెక్టర్ చిన్నా, హీరో రవితేజ, ఆయన డ్రైవర్ శ్రీనివాసరావు, తనీష్ సిట్ విచారణకు హాజరయ్యారు. కాగా తర్వలో మరికొందరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం.

టాలీవుడ్‌ను కుదిపేసిన డ్రగ్స్ కేసులో నోటిసులందుకున్న వారందర్నీ సిట్ విచారించింది. మంగళవారం నాడు చివరిగా నటుడు నందును సిట్ ప్రశ్నించింది. అయితే మంగళవారం నాడు సిట్ కార్యాలయం వద్ద జరిగిన పరిణామాలను చూస్తే మాత్రం మొదటి దశతోనే విచారణకు బ్రేక్ పడినట్లుగా తెలుస్తోంది.! ముఖ్యంగా సిట్ కార్యాలయం వద్ద అధికారులు ఏర్పాటు చేసినటువంటి భారీకేడ్లు, మీడియాకు కేటాయించినటువంటి పాయింట్‌ను తొలగించడం జరిగింది.

కాగా మరికొంతమంది ప్రముఖులకు నోటీసులు జారీ చేసే అవకాశముందని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే డ్రగ్స్ కేసులో వెయ్యిమందిని గుర్తించామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే నోటీసులందుకోబోయే వారిలో చాలా మంది ప్రముఖు లున్నారు.. వారినుంచి మాకు ఒత్తిడి వస్తోందని సిట్ అధికారులు చెప్పినటువంటి నేపథ్యంలో రేపట్నుంచి దర్యాప్తు తీరు ఎలా ఉండబోతోందన్నది కొంత సంశయంగానే ఉంది.ఇకపై నోటీసులిచ్చిన వారందర్నీ గోప్యంగా విచారించాలన్న యోచనలో సిట్ ఉన్నట్లు తెలుస్తోంది.

మొదటి దశలో విచారించిన వారందరీ వాంగ్మూలాన్ని చార్జ్‌షీట్ లో ఉంచుతామని అధికారులు మీడియాకు వివరించారు. కేసు ఎఫ్ఐఆర్, నిందితుల అరెస్ట్ అనంతరం 90 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశముంటుంది. అయితే అధికారులు ఎప్పుడు చార్జ్‌షీట్ దాఖలు చేస్తారన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల గడువు 15 వరకు పొడగింపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2017-18 సంవత్సరానికి రాయితీపై స్వయం ఉపాధి పథకాల రుణాలు పొందడానికి గడువును ఆగస్టు 15వ తేదీ వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

- అర్హులు దరఖాస్తులు చేసుకోవచ్చు
- బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాల మంజూరు
- 21 నుంచి 30 ఏళ్ల లోపు వారు అర్హులు

2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని యువతీ యువకులకు బ్యాంకు రుణాల అనుసంధానంతో వివిధ పథకాల ద్వారా రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.లక్ష వరకు 80 శాతం రాయితీ, రూ.2 లక్షల వరకు 70 శాతం రాయితీ, రెండు లక్షలకు పైబడిన రుణాలకు 60 శాతం రాయితీ, గరిష్టంగా ఒక్కో వ్యక్తి రూ.5 లక్షల వరకు రాయితీని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విడుదల చేయనున్నట్లు తెలిపారు. రెండెకరాలు, ఆపైన ఉన్న షెడ్యూల్డు కులాలకు చెందిన వారికి సాగునీటి పథకాల కోసం 100 శాతం రాయితీపై బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా ఎస్సీ కార్పొరేషన్ రాయితీ డబ్బులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన 21 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు ఆగస్టు 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని మండలాల్లో ఎంపీడీవోలు, మున్సిపల్ పరిధిలోని వారు మున్సిపల్ కమిషనర్‌కు తమ దరఖాస్తులను అందించాలన్నారు. దరఖాస్తులతో పాటు మీసేవా ద్వారా జారీ చేయబడ్డ కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు ప్రతులు సమర్పించాలని, పట్టణ ప్రాంత ప్రజల వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రూ.1 లక్షలోపు ఉండాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నా హత్యకు కుట్ర

- నందిగామ మండలం టీఆర్ఎస్ కీలక నేత, ఓ వ్యాపార వేత్త
- కిరాయి రౌడీలను పెట్టి నా కదలికలను కాపు కాస్తున్నారు
- గత రెండు నెలలుగా పలుమార్లు నా ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారు
- అనుక్షణం భయం భయంతో కాలం వెళ్లదీస్తున్నా
- రాజకీయంగా అణగదొక్కేందుకే నాపై కక్ష గట్టారు
- ఓ సామాజిక వర్గానికి చెందిన వారితో కేసులు పెట్టిస్తున్నారు
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి ఆరోపణ
- ఉన్నత స్థాయి పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ : అన్ని వర్గాల ఆధరాభిమానాలతో జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో జెడ్పీటీసీగా ఎంపికై... జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు స్థానిక నేతలు నన్ను హతమార్చేందుకు కుట్ర చేస్తున్నారని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ (ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో విలీనమైన కొత్తూరు మండలం జెడ్పీటీసీ) నవీన్‌రెడ్డి ఆరోపించారు. నూతనంగా ఏర్పడిన నందిగామ మండల స్థాయి అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ కీలక నేత, ఇదే ప్రాంతంలో ఓ బడా వ్యాపార వేత్తగా చలామణి అవుతున్న మరో వ్యక్తితో కలిసి నన్ను హత్య చేసేందుకు యత్నిస్తున్నారని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. స్థానికంగా ఉండే కొంతమంది కిరాయి రౌడీలను నియమించుకొని గత రెండు నెలలుగా వారితో నా కదలికలను ఫాలో అవుతున్నారన్న నవీన్‌రెడ్డి... ఇప్పటికే కొన్ని పర్యాయాలు తన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించినట్లు వాపోయారు. తాను నివాసముండే గ్రామం మారుమూల ప్రాంతం కావడంతో ఎప్పుడు ఏ విధంగా ముప్పు ముంచుకొస్తుందోనని అనుక్షణం భయం భయంతో కాలం వెళ్లదీస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే ఉన్నత స్థాయి పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

కేసుల్లో ఇరికిస్తున్నారు...

ఇదిలా ఉంటే... నందిగామ మండలం మొదళ్ళగూడ గ్రామానికి చెందిన యువకుడు సిద్దేశ్వర్‌పై ఈనెల 23న దాడి జరిగింది. ఈ దాడి నవీన్ రెడ్డి, ఆయన అనుచరులే చేశారని ఆరోపిస్తూ... బాధితుడి సోదరుడు వెంకటేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వీర్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 542లో నవీన్‌రెడ్డికి సంబంధించిన 5.20 ఎకరాల భూమి క్రయవిక్రయాల విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలోనే సిద్దేశ్వర్‌పై దాడి జరిగినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొనడం... అదే ఆధారంగా చేసుకొని కనీస విచారణ కూడా చేయని పోలీసులు తనపై 420 సెక్షన్‌తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం విషయంలో నవీన్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి గురైన బాధితుడే తనపై దాడి చేసిన వారిలో యాదగిరిరెడ్డి అనే వ్యక్తితో పాటు మరి కొంతమంది గుర్తు తెలియని విధంగా ముసుగులు ధరించి ఉన్నారని వెల్లడిస్తున్నప్పటికీ... ఏ ప్రమేయం లేని తనపై కేసులు నమోదు చేయడం విషయంలో అంతర్గతంగా సంబంధిత బడా బాబుల హస్తం ఉందని ఆరోపిస్తున్నారు. కాగా అధికార పార్టీ జెడ్పీ వైస్‌చైర్మన్ స్వయంగా తనకు ప్రాణ హాని ఉందని బహిరంగంగా వచ్చి తన గోడును వెళ్లబోసుకుంటుంటే... ఇక సాధారణ జనం పరిస్థితి ఏమిటనేది ఇప్పుడు అందర్నీ తొలిచేస్తున్న ప్రశ్న.

డబుల్ ఇళ్ల కోసం రైల్వేస్థలాన్ని కేటాయించండి

ఢిల్లీ, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి రైల్వే స్థలం కేటాయించాలని రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభుకు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు కోరారు. ఈమేరకు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాపేట ప్రాంతంలో వున్న రైల్వే శాఖకు సంబంధించిన 12.60 ఎకరాల స్థలాన్ని పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని రైల్వే శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈవిషయమై రైల్వేశాఖమంత్ర సురేష్ ప్రభు సానుకూలంగా స్పందించి సౌత్ రైల్వే జీఎం వినోద్ కుమార్ కు ఫోన్ చేసి ఆ స్థలంకు సంబంధించిన నివేదికలు త్వరితగతంగా అందజేయాలని ఆదేశించారన్నారు.త్వరలోనే చర్లపల్లి వద్ద నిర్మించనున్న శాటిలైట్ టెర్మినల్ కోసం రాష్ట్ర ప్రభుత్వ భూమిని కేంద్రానికి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి తెలిపారు. రైల్వే భూమి ఇచ్చినందుకు భూమికి భూమి లేదా డబ్బు, ఏదైనా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని పద్మారావు తెలిపారు. జంటనగరాల్లో స్థలాల కొరత తీవ్రంగా ఉందని రైల్వే స్థలాలు కేటాయిస్తే పేదప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తే వారికీ లబ్ది చేకూరుతుందని చెప్పారు. త్వరలోనే రైల్వే స్థలాన్ని రాష్ట్రప్రభుత్వానికి అప్పగించనున్నట్లు సురేష్ ప్రభు హామీ ఇచ్చారని పద్మారావు తెలిపారు.



పాయింట్లు పరిధి దాటితే లైసెన్స్ రద్దు

హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా, పోలీసు శాఖలు నెగిటివ్ పాయింట్ల విధానాన్ని మంగళవారం నుంచి అమల్లోకి తీసుకువచ్చాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఇక జరిమానాలతో సరిపెట్టరు. ప్రతి తప్పిదానికి నిర్దేశించిన మేరకు నెగిటివ్ పాయింట్లు విధిస్తారు. అలా 12 పాయింట్లు దాటితే లైసెన్సు రద్దే. హైదరాబాద్‌లో ట్రాఫిక్ వ్యవస్థ కచ్చితమైన నిబంధనల ప్రకారం నడిచేలా చూసేందుకు దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానం అమలవుతోంది. ఇక్కడా పటిష్టంగా దీనిని అమలు చేయడం ద్వారా ప్రయాణం సాఫీగా సాగేలా చూడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. నెగిటివ్ పాయింట్ల విధానం అమలు నేపథ్యంలో డీజీపీ అనురాగ్ శర్మ ట్విట్టర్‌లో కామెంట్ చేశారు.జీరో పాయింట్లు మెయింటెన్ చేస్తూ హీరోగా ఉండండి. 12 పాయింట్ల పెనాల్టీ వ్యవస్థ మంగళవారం నుంచి హైదరాబాద్‌లో అమల్లోకి వస్తుంది' అని తెలంగాణ డీజీపీ అధికారిక ఖాతా ట్వీట్ చేసింది.

నెగిటివ్ పాయింట్ల విధానం ఈ విధంగా ఉంటుంది.. ప్రజా రవాణా వాహనాలు నడుపనుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే: 5పాయింట్లు, దోపిడీలు, స్నాచింగ్‌లకు వాహనాలు ఉపయోగిస్తే 5పాయింట్లు. అలాగే రోడ్డు ప్రమాదంలో బాధితులు మరణిస్తే 5 పాయింట్లు, మద్యం సేవించి కార్లు, భారీ వాహనాలు నడిపితే 4, ద్విచక్ర వాహనాలు నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే 3 , వేగం పరిమితి గంటకు 40 కిలోమీటర్లు ఉండి.. మితిమీరితే3, రేసింగ్, మితిమీరిన వేగంతో వెళితే3, నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను వాహనాల్లో తరలిస్తే 2, రాంగ్ సైడ్ డ్రైవింగ్ 2 , రోడ్డు నిబంధనలు పాటించకుండా వాయు, శబ్ధ కాలుష్యం వెదజల్లే వాహనాలకు 2, వాహనానికి సరైన ధ్రువపత్రాలు లేకుండా నడిపితే 2,రోడ్డు ప్రమాదంలో బాధితులు గాయాలపాలైతే 2, ఆటోలో డ్రైవర్ పక్కన మరొకరిని కూర్చోబెట్టుకుంటే 1, సీటు బెల్టు, హెల్మెట్ పెట్టుకోకపోతే 1 పాయింట్ ఉంటుందని డిజిపి తెలిపారు.



సంపాదకీయం

editpage@suryaa.com

“అమెరికా, రష్యా మధ్య ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు తిరిగి ఆవరించేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రష్యా పూర్వం సోవియట్ యూనియన్‌గా ఉన్న కాలంలో అమెరికాను బద్ధ విరోధిగా పరిగణిస్తుండేది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పులా ఉంటుండేవి. అంతరిక్ష యాత్రలను కూడా పోటా పోటీగా నిర్వహిస్తుండేవి. నాటో కూటమికి అమెరికా, వార్సా కూటమికి సోవియట్ యూనియన్ సారథ్యం వహిస్తుండేవి. గోర్బచెవ్ హయాంలో సోవియట్ యూనియన్ చీలిపోయి వివిధ దేశాలు ఆవిర్భవించి రష్యా ప్రత్యేక దేశం మనుగడ సాగించనారంభించిన తరువాత దాని ప్రాభవం మసకబారింది. పర్యవసానంగా అమెరికా ఏకైక అగ్ర రాజ్యంగా భాసించసాగింది. ఆ దరిమిలా చైనా ఆర్థికంగా, పారిశ్రామికంగా వృద్ధి చెందిన తరువాత వివిధ రంగాలలో అమెరికాను సవాల్ చేయసాగింది. ఇక రష్యాలో వ్లాదిమిర్ పుతిన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశం క్రమంగా వృద్ధి చెందనారంభించింది. పుతిన్ సారథ్యంలో అమెరికాను సవాల్ చేసే స్థితికి ఇప్పుడిప్పుడే చేరుకుంటోంది. రెండింటి మధ్య అప్పుడప్పుడు ఉద్రిక్తతలు కూడా చోటు చేసుకుంటున్నాయి.”

అమెరికా, రష్యా మధ్య మళ్లీ ప్రచ్ఛన్న యుద్ధం?

అమెరికా, రష్యా మధ్య ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు తిరిగి ఆవరించేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రష్యా పూర్వం సోవియట్ యూనియన్‌గా ఉన్న కాలంలో అమెరికాను బద్ధ విరోధిగా పరిగణిస్తుండేది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పులా ఉంటుండేవి. అంతరిక్ష యాత్రలను కూడా పోటా పోటీగా నిర్వహిస్తుండేవి. నాటో కూటమికి అమెరికా, వార్సా కూటమికి సోవియట్ యూనియన్ సారథ్యం వహిస్తుండేవి. గోర్బచెవ్ హయాంలో సోవియట్ యూనియన్ చీలిపోయి వివిధ దేశాలు ఆవిర్భవించి రష్యా ప్రత్యేక దేశం మనుగడ సాగించనారంభించిన తరువాత దాని ప్రాభవం మసకబారింది. పర్యవసానంగా అమెరికా ఏకైక అగ్ర రాజ్యంగా భాసించసాగింది. ఆ దరిమిలా చైనా ఆర్థికంగా, పారిశ్రామికంగా వృద్ధి చెందిన తరువాత వివిధ రంగాలలో అమెరికాను సవాల్ చేయసాగింది. ఇక రష్యాలో వ్లాదిమిర్ పుతిన్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశం క్రమంగా వృద్ధి చెందనారంభించింది. పుతిన్ సారథ్యంలో అమెరికాను సవాల్ చేసే స్థితికి ఇప్పుడిప్పుడే చేరుకుంటోంది. రెండింటి మధ్య అప్పుడప్పుడు ఉద్రిక్తతలు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా తమ దేశంలోని అమెరికన్ దౌత్య సిబ్బందిని భారీ స్థాయిలో తగ్గించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిర్ణయించుకున్నారు. ఆ సిబ్బంది సంఖ్యను 755 మేర తగ్గించాలని అమెరికాను పుతిన్ కోరారు. పుతిన్ తాజా చర్య రెండు అగ్ర రాజ్యాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని సూచిస్తోంది. మాస్కోను, దాని మిత్ర దేశాలను లక్ష్యం చేసుకుంటూ ఆంక్షల బిల్లు ఒకదానిని అమెరికన్ సెనేట్ ఆమోదించిన మూడు రోజులకు పుతిన్ ఈ చర్యకు ఉపక్రమించారు. అమెరికన్ దౌత్య సిబ్బంది తగ్గిస్తున్న స్థాయి కని విని ఎరగనటువంటిది. దీనిని 1917 బోల్షివిక్ విప్లవం అనంతరం రష్యాలో అమెరికన్ దౌత్య కార్యాలయం మూసివేతతో పోల్చవచ్చు. ఉభయ దేశాల మధ్య సంబంధాల మెరుగుదలకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న పుతిన్ అది జరిగేలా లేదని నిరాశ చెందుతున్నారని కూడా ఈ నిర్ణయం సూచిస్తున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో మాస్కో జోక్యం ఉన్నదనే ఆరోపణలపై బరాక్ ఒబామా తన అధ్యక్ష పదవి చివరి దశలో రష్యన్ దౌత్యాధికారులను బహిష్కరించినప్పుడు పుతిన్ ప్రతీకార చర్య తీసుకోలేదు. అమెరికాలో ఏర్పడే కొత్త ప్రభుత్వంతో స్నేహ హస్తం సాచవచ్చనే ఆశతో పుతిన్ ఆవిధంగా వ్యవహరించి ఉంటారు. వాస్తవానికి ట్రంప్ స్వయంగా తన ఎన్నికల ప్రచార సమయంలో మాస్కోతో దృఢమైన సంబంధాలు నెలకొల్పుకోవడం పట్ల ఆసక్తి కనబరిచారు. అయితే, ట్రంప్ ఆ విధమైన సంకేతాలు ఇచ్చినప్పటికీ, అమెరికన్ ప్రభుత్వం మాత్రం మాస్కో పట్ల కఠిన వైఖరినే కొనసాగించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రష్యా జోక్యం ఉన్నదనే ఆరోపణపై దర్యాప్తు ఇంకాకొనసాగుతుండగానే ఆ దేశంపై ఆంక్షల బిల్లు రూపకల్పనలో కాంగ్రెస్ ముందుకు సాగింది. దాదాపు పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ ఉభయ సభలు ఆమోదించిన ఆ బిల్లు రష్యాపై ఆంక్షలను సస్పెండ్ చేయడానికి గాని, ఉపసంహరించడానికి గాని ట్రంప్‌కు గల అవకాశాలను కూడా పరిమితం చేసింది. అధ్యక్షుడు బిల్లుపై సంతకం చేస్తారని వైట్ హౌస్ ప్రకటించిన తరువాత మాస్కో ప్రతీకార చర్యకు ఉపక్రమించింది.

కాగా, రష్యాకు ఈ కొత్త ఆంక్షలు పుండు మీద కారం చల్లిన చందంగా ఉన్నాయి. యూరప్, అమెరికా ఇది వరకే విధించిన ఆంక్షలతో సతమతం అవుతున్న, సరకుల ఉత్పత్తి తగ్గిన సమయంలో తాజా ఆంక్షలు రష్యా ఆర్థిక ఇక్కట్లను మరింత పెంచుతాయి. పుతిన్ తన వంతుగా తిరిగి ఆంక్షలు విధించవచ్చు. కాని, ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికాతో వాణిజ్య సమరాన్ని రష్యా గెలిచే అవకాశాలు అత్యల్పం. అందువల్ల, ఇతర దేశాలలో అమెరికా భౌగోళిక రాజకీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తామని సూచించేందుకు రష్యా ఈ దౌత్య సమరానికి తెర తీసిందని భావించవచ్చు. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల పరిష్కారానికి రష్యా, అమెరికా చేతులు కలిపినప్పుడల్లా సత్ఫలితాలు వచ్చాయి.

అందుకు ఒక చక్కని ఉదాహరణ ఇరాన్ అణుశక్తి ఒప్పందం. సిరియాలో రష్యన్‌లతో కలసి పని చేయడానికి ట్రంప్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడం కూడా ఆ యుద్ధ కల్లోలిత దేశంలో ప్రశాంత పరిస్థితుల పునరుద్ధరణకు దోహదం చేసింది. సిరియా ప్రభుత్వానికి, తిరుగుబాటుదారులకు మధ్య జూలైలో అమెరికా, రష్యా ప్రభుత్వాలు కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం ఇంకా అమలు అవుతూనే ఉన్నది. అది సిరియాలో సంక్షోభానికి కుదురైన రాజకీయ పరిష్కారం సాధ్యం అవుతుందనే ఆశలు కలిగిస్తున్నాయి. అయితే, ఉత్తర కొరియా అణ్వస్త్ర సంక్షోభాన్ని దౌత్యపరంగా పరిష్కరించాలని అమెరికా కోరుకుంటున్న పక్షంలో అది రష్యా సాయంతో సాధించవచ్చు. ఉత్తర కొరియా తన చేష్టల ద్వారా ట్రంప్ ప్రభుత్వానికి విదేశాంగ విధానం పరంగా భారీ స్థాయిలో సవాల్ విసురుతున్న సంగతి విదితమే. ఇక అఫ్గానిస్తాన్‌లో సుస్థిరత సాధన ప్రక్రియలో కూడా రష్యా పాత్ర కీలకమే. ఎందుకంటే అఫ్గానిస్తాన్‌లో తాలిబన్‌లకు రష్యా ఆయుధాలు సరఫరా చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, బాధ్యత గల ప్రపంచ నేతలుగా తమ మధ్య సహకారాన్ని విస్తరించుకోవడానికి, ఈ సవాళ్లను అధిగమించడానికి బదులు అణ్వస్త్ర సంపన్న అగ్ర రాజ్యాలు రెండూ పరస్పర శత్రుత్వంతో ఒకప్పటి ప్రచ్ఛన్న యుద్ధ శకానికి తిరిగి వెళుతున్నట్లు కనిపిస్తోంది. అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికల సమయంలో రష్యాను, ముఖ్యంగా పుతిన్‌ను సందర్భం వచ్చినప్పుడల్లా పొగిడిన ట్రంప్ తమ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గేందుకు చొరవ తీసుకోవాలి. ట్రంప్ వస్తుతః రాజకీయ నాయకుడు కాకపోవడం వల్ల, ఎప్పుడు వ్యాపార దృక్పథంతోనే వ్యవహరిస్తుండడం వల్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయని అనిపిస్తోంది. అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించిన ఆంక్షల బిల్లును వీటో చేసే అధికారం అధ్యక్షునిగా ట్రంప్‌కు ఉన్నది. ఆయన ఇప్పుడు ఆ అధికారాన్ని ఉపయోగించుకుంటే రష్యాతో సంబంధాల మెరుగుదలకు దోహదం చేస్తాయి. అయితే, తమ దౌత్య సిబ్బంది విషయంలో రష్యా డిమాండ్‌కు ప్రతీకారంగా ట్రంప్ ఇంత వరకు వ్యవహరించకపోవడం ఒక విధంగా హర్షణీయం. ఉత్తర కొరియా వైఖరి చాలదన్నట్లుగా, దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న దృష్ట్యా కూడా ట్రంప్‌కు పుతిన్ రష్యాతో సత్సంబంధాలు ఎంతైనా ఆవశ్యకం.

ఆసియాఖండం చుట్టే ప్రపంచ రాజకీయాలు

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్ : 8008359912

- తాలిబన్‌ల గెరిల్లా యుద్ధం
- బిన్ లాడెన్ ను తయారుచేసిన అమెరికా
- గల్ఫ్ దేశాల ఆయిల్‌పై ఆధిపత్యం
- లాడెన్‌ను మట్టు పెట్టేందుకు దశాబ్ద కాలం
- భారత్‌తో సంబంధాలు పెంచుకున్న రష్యా

ప్రపంచ రాజకీయాల భవిష్యత్తు అంతా ఆసియా ఖండ దేశాలలోనే రాబోయే కాలంలో నడుస్తాయని ప్రసిద్ధ వ్యూహకర్త వాల్టర్ లిఫ్ మాన్ 1920 లో తన వ్యాసాలలో పేర్కొన్నారు. అదే విధంగా 1990ల అనంతరం సోవియట్ రష్యా తన అగ్రరాజ్య హోదాను పోగొట్టుకున్న అనంతరం ప్రపంచ రాజకీయాలన్ని కూడ ఆసియా ఖండంలోనే జరుగుతున్నాయి. ఆసియా ఖండపు “సిక్‌మేన్” గా పేరొందిన ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ రష్యా వైదొల గడం ఆ స్థానంను అమెరికా పొందడంతో మొదలయింది. అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌ను నియంత్రించుట ద్వారా తన ఏకైక అగ్రరాజ్య హోదాకు భంగం లేకుండా చూచుకొనవచ్చని ఎంచింది. దానితో ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో అమెరికా బిన్ లాడెన్ అనే ఇంజనీరును సోవియట్ రాష్యాను విచ్ఛిన్నం చేయుటకు వాడుకొని వదిలి వేసింది. అతడు అర్థ దశాబ్దకాలం నిశ్శబ్దంగా ఉండి అమెరికా రహస్య సంస్థ సిఐఏను తన పరిస్థితిని గూర్చి నిలదీశాడు. సిఐఎ తగిన జవాబు ఇవ్వక పోవడంతో ఆఫ్ఘనిస్తాన్‌లోని అమెరికాను ముప్పు తిప్పలు పెడుతూ ‘తాలిబన్’ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించి గెరిల్లా యుద్ధ వ్యూహంతో అమెరికా సైనికుల మీద దాడులు జరిపి అమెరికాకు వ్యతిరేకంగా పని చేస్తూ సోవియట్ రష్యా నుండి విడిపోయినర స్వతంత్ర రాష్ట్రాలు ఖజకిస్తాన్, ఉజబెకిస్తాన్‌ల నుండి అతి తక్కువ ధరలకు ఆయుధాలు కొనుగోలు చేసి ఆఫ్ఘనిస్తాన్‌పై ఆకస్మిక దాడులు చేయడం మొదలు పెట్టి మొత్తం గల్ఫ్ ముస్లిం దేశాలలో అమెరికా దేశానికి వ్యతిరేకులను ఏకం చేసి అమెరికాకు చికాకులు కలిగించే యుద్ధాలు, తిరుగుబాట్లకు పాల్పడుతూ అమెరికా గల్ఫ్ దేశాల ఆయిల్ ఉత్పత్తులపై ఆధిపత్యంను ప్రశ్నించడం అందుకు ఇరాక్, ఇరాన్, సౌదీ అరేబియా, సిరియాలు ఉజబెకిస్తాన్‌లు బిన్ లాడెన్‌కు మద్దతు ఇవ్వడంతో అమెరికా నివ్వెరపోయి మిత్రసేన దళాలను ముఖ్యంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియాల సేనలు ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఆసియా ఆఫ్ఘనిస్తాన్‌లో మోహరించారు. ఆ విధంగా ఆఫ్ఘనిస్తాన్ కేంద్రం పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రవాదులను సృష్టించుకున్న బిన్‌లాడెన్ తాలిబన్‌తో పాటు, జయిషే మహ్మద్, తదితర ఉగ్రవాదులతో గల్ఫ్ దేశాల పెట్రో డాలర్లు సంపాయించి గెరిల్లా యుద్ధ టాక్సిల్లోను, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుసేన్ మద్దతుతో అమెరికాను ఢీకొట్టాడు. కాని అమెరికా ఊహించని విధంగా డబ్లుటిఒ అంతర్జాతీయ వ్యాపార కేంద్రాల మీద మానవ బాంబుల దాడి చేసి నివ్వెరపరిచాడు. నాలుగు విమానాలలో ఉగ్రవాదులను బాంబులతో ఎక్కించి అమెరికా ప్రయాణ విమానాలతోనే దాడి జరిపి, చివరగా పెంటగాన్ అమెరికా రక్షణ శాఖ స్థావరాల మీద కూడ దాడి చేయించాడు. 2001/ 9 నెలలో అమెరికా మొదటిసారిగా ఉగ్రవాదులను ఎదుర్కొన్నది. దానితో ఉగ్రవాది బిన్‌లాడెన్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించి సంవత్సరాలు జరుగుతుండగా బిన్‌లాడెన్‌ను మట్టుబెట్టేందుకు దశాబ్దకాలం పట్టింది అమెరికాకు. బిన్‌లాడెన్ పాకిస్తాన్ సహాయం పొంది. వారి సైనిక స్థావరం వద్ద దాగుకొని ఆఫ్ఘనిస్తాన్ తో గెరిల్లా యుద్ధం సాగించాడు. ఆఫ్ఘనిస్తాన్ పునః నిర్మాణంకు కాంట్రాక్ట్ అమెరికా ఇండియాకు అప్పగించింది. అమెరికా/ పశ్చిమ సైనిక దళాలు బిన్‌లాడెన్‌ను ఎదుర్కొంటూ 8 సంవత్సరాలు గమనించి చివరకు డ్రోని దాడులు వలన బిన్‌లాడెన్‌ను 2009–10 లో హత్య గావించింది. ఈ మధ్య కాలంలో అమెరికాను వ్యతిరేకించిన ఇరాక్ అధ్యక్షుడు సద్దాంహుసేన్ బుష్–, బుష్–2 కాలంలో మానవహక్కులు ఉల్లంఘించాడనే నెపంతో బంధించి ఉరితీయడం జరిగింది. దానితో ముస్లిం దేశాలు అమెరికాపై మరింత కక్ష గట్టాయి. అమెరికా, పశ్చిమ దేశాలు కలిసి ఎంఎన్‌సిల ద్వారా ఆయిల్ కంపెనీలను గల్ఫ్ దేశాలలో ఉన్నాయి. వాటిని కాపాడుకొనుటకు తమ ఏజెంట్ అయిన ఇశ్రాయెల్‌కు మద్దతు నిస్తూ తమ ప్రయోజనాలను గల్ఫ్ దేశాలలో కాపాడుకుంటూ క్రమంగా ఆసియా– ఆఫ్రో



దేశాలలో ఉగ్రవాదులుగా పేరుమోసిన లాడెన్‌ను హత్య చేశారు. మిత్రపక్షాల సైన్యం మధ్య ఆసియా దేశాలలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజాస్వామికంగా పాలకులుండాలనే నినాదంతో ఈజిప్టు, లెబనాన్‌లతో ప్రజాస్వామ్య ప్రభుత్వాలను స్థాపించేందుకు ప్రయత్నించి నియంతలుగా పేరు మోసిన లెబనాన్ నాయకుడు గడాఫీని, ఈజిప్ట్ నియంతను హత్య గావించారు. అనంతరం ఈజిప్ట్ పాలకుడుగానున్నను జైలు పాలు చేయించారు. అట్లా మొత్తం ఆఫ్రో, ఆసియా దేశాలలో చమురు గల్ఫ్ ఆయిల్ బ్యారెల్‌కు (60లీ) 129 లు ఉండేది. దానితో ఎగుమతుల ద్వారా గల్ఫ్‌దేశాలు ఇరాక్, సౌదీ అరేబియా, సిరియాలు సంపన్న దేశాలయినాయి. న్యూక్లియర్ ఆయుధాలను, అణు ఇంధనం యురేనియంను కొనుగోలు చేసి అణుబాంబులు ఆయుధాలు పొందుకొని న్యూక్లియర్ ఆయుధ దేశాలుగా ఇరాక్, సిరియా, సౌదీ అరేబియాలు మరో 55 దేశాలు ఇప్పటికే ఆయుధాలు కలిగిన దేశాలుగా ప్రకటించుకొన్నాయి. పాకిస్తాన్ కూడ చైనా సహాయంతో అమెరికా మిలటరీ ఎయిడ్‌తో న్యూక్లియర్ ఆయుధాలు సంపాయించుట కాక అణు ఇంధన ప్రయోగం చేసి న్యూక్లియర్ యుద్ధంకు రెడీ అని ప్రకటించుకొంది. చైనా ఆసియా ఆధిపత్యం కోసం పాకిస్తాన్‌ను పావుగా వాడుకొంటుంది. అంతేగాక ఇండియాను ఆసియా ఆధిపత్య రాజకీయాలకు దూరం పెడుతుంది. చైనా, చైనా తూర్పు ఆసియా జలాలపై ఆధిపత్యం కోసం ఇండియాను దిగ్బంధం చేసింది. చైనా శ్రీలంక శిక్షణని నెపంతో చైనా మిలటరీ స్థావరంను ఏర్పరచింది. బంగ్లాదేశ్ హిందూ మహాసముద్ర జలాలలో కూడ చైనా తన సైన్యాన్ని మొహరించింది. మయన్మార్ బర్మా చాంగ్‌భుకీ ఇండియాకు మద్దతురాలని ఆమెను ఆదేశ అధ్యక్షురాలిగా చేయకుండా మిలటరీ నియంతను ఎన్నికైన అధ్యక్షుడుగా కొనసాగిస్తుంది. ఇండియా సరిహద్దులలో చైనా టిబెట్‌ను కబళించేందుకు పొంచి ఉంది. టిబెట్‌కు దలైలామాకు ఇండియా రాజకీయాశ్రయం కల్పించగా 1959 లోనే దలైలామా పేరుతో 1962 లో ఇండియాపై సైనిక దాడులు చేసింది. 1962 నుండి 1980 వరకు చైనాతో దౌత్య సంబంధాలు లేవు. వాటిని పునరుద్ధరించేందుకు శ్రీమతి ఇందిరాగాంధీ 1981 లో దౌత్యవేత్త కె.ఆర్. నారాయణన్‌ను పంపింది. చైనాతో దౌత్య సంబంధాలు 1986లో రాజీవ్‌గాంధీ కాలంలో పునరుద్ధరించబడ్డాయి. అయినా చైనా ఇండియాను ఎదగకుండా చేయడం, ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో సభ్యురాలుగా ‘వీటో’ చేస్తుంది. అంతేగాక పాకిస్తాన్ కాశ్మీర్ సమస్య భద్రతా మండలిలో లేవనెత్తినపుడల్లా సోవియట్ రష్యా వీటో చేసేది. అటు సోవియట్ రష్యా ఇండియాకు అనుకూలంగా కాశ్మీర్ సమస్య భద్రతా మండలిలో రాకుండా 17 సార్లు వీటో చేసింది. ఆసియా రాజకీయాలలో రష్యా ఇండియాను సమర్థించిన అమెరికాను తట్టుకునేందుకు చైనాతో సమాంతర సంబంధాలు కలిగి ఉంది. అమెరికా ఇండియాను చైనాపై చెక్ పెట్టేందుకు సమర్థించుతుంటే సోవియట్ రష్యా తన అగ్రరాజ్య హోదా కోల్పోయాక ఇండియాతో మంచి మార్కెట్ సంబంధాలను కలిగి ఉంది. సోవియట్ రష్యా ప్రభుత్వ–ప్రభుత్వ సంబంధాలు ఇండియాతో కలిగి ఉంటే అమెరికా ప్రైవేట్ పెట్టుబడులు పెట్టి అధిక వ్యాపార సంబంధాలు కలిగి ఉంది. ఈ ట్రైయాంగిల్ ఆధిపత్య రాజకీయాలలో పాకిస్తాన్‌ను చైనా, అమెరికాలు పావుగా వాడుకుంటే సోవియట్ రష్యా ఇండియాకు మద్దతునిస్తుంది. ఇండియాకు అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పునఃనిర్మాణ పనులు అప్పగించి ఆఫ్ఘనిస్తాన్‌లో ఉగ్రవాదంను అరికట్టేందుకు మద్దతును కోరుతుంది. ఈవిధంగా ఇండియాను అమెరికా వాడుకొనడం వాజ్‌పాయ్ కాలంలోనే మొదలైంది. ఆయనతో రెండో అణు ఇంధన ప్రయోగంను 2002 లో చేయించింది. అమెరికా ఇండియాతో బుష్–2 దగ్గర సంబంధాలు పెట్టుకొన్నారు. ఒబామా అధ్యక్షుడుగా అయ్యే సమయానికి ఇండియాలో యుపిఎ ప్రభుత్వం వచ్చింది. యుపిఏ ప్రభుత్వం మన్‌మోహన్‌సింగ్–ఒబామాల మధ్య దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి. యుపిఏ కాలంలోనే మానవ హక్కులు, విద్యాహక్కు చట్టం, పని కల్పన చట్టం (యుజిఎన్ఆర్‌జిఏస్) మహిళా రక్షణ చట్టాలు, ఉదారవాద సంస్కరణలు ఇండియాలో రాగా ప్రపంచ రాజకీయాలలో ఇండియా మూడో స్థానంకు చేరుకుంది. ఆర్థిక సంస్కరణలు చేసి కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వ దశాబ్దకాలంలో మన్‌మోహన్ సింగ్ అమలు చేశారు. అప్పుడు ప్రస్తుత ప్రధాని మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడోసారి ఎన్నికైనాడు. గోద్రా సంఘటనతో మైనారిటీలు వంద మంది చనిపోవడంతో మోడీకి పశ్చిమ దేశాలు అమెరికా, ఇంగ్లాండ్‌లు వీసాను నిరాకరించగా మోడీ చైనాకు దగ్గరై ఆయిల్ శుద్ధి కర్మాగారాలు, ఇతర సంస్కరణలతో చైనాను సందర్శించి చైనాకు దగ్గరైనాడు.

మిగతా తరువాయి రోజు

బహుజనులు సంఘటితమైతేనే రాజ్యాధికారం

ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

బహుజనులు సంఘటితమైనప్పుడే సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు లభించడం, అధికారం దగ్గరికి రావడం సంభవిస్తుంది. మెమెక్కడో ఉంటాం. అన్నీ మాకు తెచ్చిపెట్టాలంటే ఎవ్వరూ పెట్టరు. అడుక్కోవడం పక్కన పెట్టి సాధించుకోవడం ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది. బలహీనవర్గాలంటే ఇప్పటికీ వందకు పైగా ఉన్న కులాలే. ఆధునిక కాలం కూడా కులం విషపు కోరలకు బహుజనులు బలైతున్నరు. డెబ్బై ఏండ్ల స్వతంత్ర , ప్రజాస్వామ్య దేశంల కుల వివక్ష ఇంకా కొనసాగుతున్నది. అది అన్ని రంగాలల్ల స్పష్టంగా కనిపిస్తుంది. అందుకు కారణం అంతే స్పష్టంగా కనిపిస్తుంది. కానీ పరిష్కారం మన చేతుల్లనే ఉంది. మనిషి తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదు. ప్రయత్నించకుండా ఏది రాదు. సోమరితనం, బానిసత్వం తప్పా. గెలిస్తే జ్ఞాపకాలు మిగులతై. ఓడితే అనుభవాలు మిగులతై. ఊపిరి ఉన్నంతవరకు ఉనికి కోసం పోరాడాల్సిందే. ఓపిక ఉన్నంతవరకు అస్తిత్వం కోసం ఆరాట పడాల్సిందే. తరతరాలుగా ఆధిపత్యకులాలు చేస్తున్న దోపిడీ దుర్మార్గాలను మన బహుజనులం వ్యతిరేకిస్తూనే ఉన్నం. కాలక్రమంల కొన్ని విజయాలు సాధించుకున్నం. ఇప్పుడు పార్టీల ముసుగుల వివక్ష కొనసాగుతాంది. న్యాయం కోసం, ధర్మం కోసం నిరంతరం పోరాడాల్సిందే. ఓటమి కాళ్ళ దగ్గర, గెలువు కండ్ల ముందర. అనుకున్నది సాధించాలనుకుంటే అనుక్షణం శ్రమించాల్సిందే మరి. బహుజన బిడ్డలుగా మన సామాజిక బాధ్యతను ఎరిగి బుద్ధిగా వ్యవహరించాలే. సమష్టి ఆలోచన ఉమ్మడి కార్యాచరణతో ముందుకు పోవాలె. తాత్కాలిక ప్రయోజనాలు శాశ్వత ప్రయోజనాలు నిర్ధారించుకోవాలే. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటల అంబేద్కర్ ఆలోచనలను ఆకళింపుచేసుకొని కాన్షీరాంలా అక్షరాల ఆచరించాలే. గౌతమ బుద్ధుడు ఆశించిన సమసమాజాన్ని తప్పక సాధిస్తాం. ఒక మనిషిని ఇంకో మనిషి హింసించని ఆదర్శ సమాజ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలె. ప్రలోభాలకు లొంగ కుండా రాజ్యాంగ బద్ధంగా బాధ్యతలను నెరవేర్చాలే.

లక్ష్యం ఒక్కటే అయితే బహుజనులకు సవాలక్ష సంఘాలు ఎందుకు? అగ్రకులాలను తిట్టుకుంటూ మన విలువైన సమయాన్ని, శక్తిని వృదా చేసుకోవద్దు. నిజం చెప్పాలంటే బహుజనులకు కెసిఆర్ స్ఫూర్తి కావలి. ఇంటికి నలుగురు నాయకులు కావలి. నాయకులు కొందరు ఎదిగి వస్తరు. మరికొందరు ఎగిరి వస్తరు. ఏ నాయకుడికైనా ఉద్యమ ప్రాతిపదిక ఉండాలి. నైతిక విలువలు, సామాజిక బాధ్యత ఉండాలె. సైద్ధాంతికంగా బలమైన నాయకత్వం ఉండాలి. తెలంగాణ ఉదయంల ద్వితీయ శ్రేణి బహుజన నాయకత్వం ఎదిగింది. కానీ రాజకీయ ప్రక్రియ ద్వారానే రాజ్యాధికారం వస్తది. రాజ్యాధికారం కావాలంటే రాజకీయ పార్టీ ఉండాలె. సరైన రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకోవాలి. అది మిగతా పార్టీలకన్నా భిన్నంగా ప్రజాస్వామ్య పద్ధతిల అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించాలే. బహుజనుల మైండ్ సెట్ మార్చలే. భావజాల బానిసత్వం నుంచి విముక్తి చేయాలె. సామాజిక చైతన్యం లేకపోవడం వల్ల వెనుక బాటుతనం ఉంది. బహుజనులల్ల సామాజిక చైతన్యం తీసుక రావలె. ఆ సామాజిక చైతన్యాన్ని రాజకీయ చైతన్యంగా, రాజకీయ చైతన్యాన్ని ఓటు బ్యాంక్ గా మలుచుకోవాలి. తద్వారా ఓటర్లను ప్రభావితం చేసి రాజ్యాధికారంలకు రావలె. రాజ్యాధికారమే సకల సమస్యలకు పరిష్కారం. ఇతర కులాలతో సోదర భావం కలిగి ఉండాలె. ఐక్యత, భాగస్వామ్యం ఉండాలె. నాయకత్వం పట్ల విశ్వాసం ఉండాలె. బలమైన సంకల్పం కావలె. సంకల్పం మంచిదైతే సగం విజయం సాధించినట్టే. విప్లవాత్మక నినాదాలు ఉండాలె. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలె. లోపాలను సరిదిద్దు కోవాలె. కలిసి పని చేసే విధానాలను మనమే రూపొందిచుకోవాలె. కనీస ఉమ్మడి రాజకీయ కార్యక్రమాన్ని రూపొందిచుకోవాలె. గెలిచినోడికి చరిత్ర ఉంటది. ఓడినోడికి భవిష్యత్ ఉంటది. కులంల ఒకడు గుణవంతుడు ఉండినా కులం వెలయు వాని గుణం చేత. ఏ ఒక్క కులం అయినా నూటికి నూరు పాళ్లు ఓట్లు వేసుకున్నా ఆ కులం గెలవదు. కనుక కులం ఒక్కటే సరిపోదు. పక్కన ఉన్న ఇతర బహుజనులను కలుపుకోవాలె. దేశ భవిష్యత్ చిత్రపటాన్ని నిర్మించుకోవాలే.



నేడు తెలంగాణల ప్రజాస్వామ్యం ముసుగుల గడీల దొరతనం రాజ్యమేలుతాంది. పేరుతో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను, ఎంపీలను లొంగదీసుకునుడు కొనసాగుతాంది. నయానభయాన, వివిధరకాల ప్రలోభాలతో ఈ దొంగ నాటకానికి తెరలేపిండ్లు. అభివృద్ధి కోసమే తెలంగాణ శక్తుల పునరేకీకరణ అని వల్లిస్తున్నరు. తెలంగాణల ప్రజల పక్షం వహించాల్సిన ప్రతిపక్షం అధికారంపక్షంతో కుమ్మక్కైంది. ప్రజలను నిలువునా దోచుకోనీకి ప్రతిపక్షం అధికారంపక్షం అంతా ఏకపక్షమైంది. ప్రజల పక్షాన వకాల్తా పుచ్చుకోవాల్సిన ప్రతిపక్షమే లేకుండా పోయింది. నియంతృత్వపు కుటుంబ పాలన కొనసాగుతాంది. దొరతనమే రాజ్యమేలుతాంది. నీళ్ళల పడవ ఉండాలే కానీ, పడవల

- సమాజం మారినా మారని కులం
- అడుక్కోవడం కాదు... సాధించుకోవాలి
- కుల వివక్ష కొనసాగుతూనే ఉంది
- సమస్య మనదే... పరిష్కారం మన చేతుల్లోనే ఉంది
- అంబేద్కర్ ఆలోచనలే మనకు పునాది

నీళ్లు ఉండొద్దు. వేయి బక్క గొడ్లను తిన్న రాబందు కూడా ఒక్క గాలివానకు రాలిపోయినట్లు ఫెడరల్ కాస్ట్రో అన్నట్టు నా ఒక్కడి వల్ల దేశం మారిపోతదా అనుకునే ఏ ఒక్కడి వల్ల దేశం ప్రయోజనం లేదు జనాభా లెక్కలకు తప్పా వాడు ఎందుకూ పనికి రాడు. జీవితం ఎప్పుడూ సవాల్లనే విసురుతుంది. వాటిని ఎదుర్కొని నిలబడ్డవాడే విజేత. యుద్ధం అనివార్యమైతే అరచేయి కూడా ఆయుధమైతది. వద్దనుకుంటే గొడ్డలి కూడా కట్టెలు కొట్టుకుంటది. సంకల్పమే నిజం. మిగతాది కల్పితం. సామాన్యులు భద్రతను కోరుకుంటారు. అసమాన్యులు అవకాశాలను వెతుక్కుంటరు. సత్సంగం వల్ల సత్ప్రవర్తన వస్తుంది. మరణానికి కూడా భయపడని వాడు పదిమందిల మాట్లాడనీకి భయపడుతడు. తూటా కన్నా మాటే శక్తిమంతమైంది. ఒక్క మాటతో ఉన్న సంబంధాలు తెంచుకోవచ్చు. లేని సంబంధాలు పెంచుకోవచ్చు. ఒక్కొక్కరు ఒక పదిమందికి బోధించాలి. మన మహనీయుల బోధనలు వివరించాలే. వినే ఓపిక లేనివాడు అరజ్ఞానిగానే మిగిలిపోతడు. చెప్పే ధైర్యం లేనివాడు పిరికివానిగానే మిగిలిపోతడు. ఇకనైనా సోది ఆపి, సోయి తెచ్చుకుందాం. బహుజనుల మైండ్ సెట్ మార్చాలే. ఓటు బ్యాంకు రాజకీయాలు నేర్పించాలే. ఎందుకంటే ఓట్లు వేసే ప్రజలు ఎవరు అధికారంలకు రావాలో నిర్ణయిస్తరు. తప్పా పరిపాలనల మరే నిర్ణయం చేయలేరు. ఓట్లు వేయించుకొని అధికరంలకు వచ్చినోల్లే అన్ని నిర్ణయాలు తీసుకుంటరు. అందుకే ఇకపై ఓట్లు మనయే. సీట్లు మనయే అని నినదించాలె. స్వపక్ష విజయం. పరపక్ష పరాజయమే మన ధ్యేయం కావలె. దామాషా రీతిల అధికారాన్నీ అభివృద్ధినీ పంచుకోవాలె. సామాజిక తెలంగాణను సాధించుకోవాలే. సమసమాజాన్ని నిర్మించుకోవాలె. జనం మనది, బలం మనది. ఉద్యమిస్తే జయం మనది. మరి ఆలస్యం ఎందుకు? కలిసికట్టుగా సాగాల్సిన సమయం ఆసన్నమైంది. రాజకీయంగా ఎదిగేందుకు ఇదే మంచి సమయం. ఆలోచనలు ఒక్కటిగా ఉన్నోళ్ళందరు ఒక్కటై కదలాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ఇప్పుడు కాకపోతే మరెప్పుడు సంఘటితమవుతమో ఆలోచించాల్సిన సమయమిది. తెలంగాణలో ఉన్న 96 శాతం బడుగుబలహీనవర్గాలు కళ్ళు తెరిస్తే భవిష్యత్తు అధికారమంతా మనదే... మన మేలుకోసం వేరేవారిని అడుక్కోవాల్సిన పని ఉండదు. మన చట్టం మనమే చేసుకోవచ్చు. మన నిర్ణయాలు మనమే తీసుకోవచ్చు.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 2

జననాలు

1696 : ఒట్టోమన్ సుల్తాన్ మహ్మూద్–ఆస్ట్రియన్లు రష్యన్లుతో యుద్ధం చేసాడు.

1832: దివ్యజ్ఞాన సమాజం (థియొసాఫికల్ సొసైటీ) యొక్క మొదటి అధ్యక్షుడు హెన్రీ స్టీల్ ఒల్కోట్

1880: బళ్ళారి రాఘవ, ప్రముఖ న్యాయవాది, నాటక నటుడు

1924: మల్లాది సుబ్బమ్మ, స్త్రీవాద రచయిత్రి, హేతువాది

మరణాలు

1923: అలెగ్జాండర్ గ్రహంబెల్, శాస్త్రవేత్త

బళ్లారి రాఘవ


తెలుగు నాటకరంగం అందించిన అతిగొప్ప నటులలో బళ్ళారి రాఘవ (ఆగష్టు 2, 1880 – ఏప్రిల్ 16, 1946) ఒకరు. ప్రముఖ న్యాయవాది అయినా నాటకాలలో ప్రత్యేకాభిమానం, ప్రతిభతో రాణించాడు. బళ్ళారి ఉన్నత పాఠశాల చేరి మెట్రిక్ పూర్తి చేసి, మద్రాసులోని క్రిష్టియన్ కాలేజీలో న్యాయశాస్త్రం చదవడానికి చేరాడు. న్యాయశాస్త్రంలో 1905లో ఉత్తీర్ణత పొందాక, మద్రాసులో న్యాయశాస్త్రాన్ని ప్రాక్టీసు చేయడం ప్రారంభించారు. కొద్దికాలంలోనే రాఘవ న్యాయవాదిగా, ముఖ్యంగా క్రిమినల్ కేసులు వాదించడంలో, ప్రసిద్ధి చెందాడు. ఆయన ప్రతిభను గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది. రావు బహద్దూర్ అన్న బిరుదు కూడా ఇచ్చింది. తన సమ యాన్ని, సంపదను నాటక రంగ పురోగతికోసం ధారాళంగా వెచ్చించాడు.

మల్లాది సుబ్బమ్మ



మల్లాది సుబ్బమ్మ (ఆగస్టు 2, 1924 – మే 15, 2014) స్త్రీవాద రచయిత్రి, హేతువాది మరియు స్త్రీ స్వేచ్ఛ పత్రిక సంపాదకురాలు. ఎం.వి.రామమూర్తి గారి భార్య. సుబ్బమ్మ 1924, ఆగస్టు 2వ తేదీన గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పోతార్లంకలో జన్మించారు. కేవలం పిల్లల్ని కంటూ, ఇంటి పనులు చేసుకొంటూ, అత్తమామల అదు పాజ్ఞలలో జీవించడమే నా కర్తవ్యమా? అని ప్రశ్నించిన స్త్రీవాది. కుల నిర్మూలన, ఛాందస వ్యతిరేక పోరాటం, మూఢవిశ్వాస నిర్మూలన, స్త్రీ జనోద్ధరణ, కుటుంబ నియంత్రణ, స్త్రీ విద్యకోసం కృషి చేశారు. ఆచార్య సి.నారాయణరెడ్డి ఈమెను గురించి వాలుబట్టి గాలిని బట్టి సాగిపోయిన వ్యక్తికాదు అన్నారు. కానీ, భర్త సహకారంతో ఇంట్లోనే విద్య నేర్చి మెట్రిక్‌కి కట్టారు. వరుసగా పి.యు.సి., బి.ఎ., కూడా చదివి, కుటుంబ నియంత్రణ ప్రచారకురాలిగా కొన్నేళ్లు ఉద్యోగం చేశారు.

అలెగ్జాండర్ గ్రాహం బెల్



అలెగ్జాండర్ గ్రాహంబెల్ (3 మార్చి 1847–2 ఆగష్టు 1922) అమెరికాకు చెందిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు, టెలీఫోనును కనిపెట్టాడు. గ్రహంబెల్ 1847 మార్చి 3న స్కాట్‌లాండ్ లోని ఎడిన్‌బర్గ్లో జన్మించడం జరిగింది. ఆయన బాల్య జీవితమంతా బ్రిటీష్ పౌరుడిగానే గడిచింది. ప్రాథమిక విద్యను తండ్రి వద్దే అభ్యసించాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్ఛారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వనిశాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. ఆపై ఎడింబరో విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో ’గాత్ర సంబంధిత శరీర శాస్త్రం’లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.



స్నాప్ డీల్ ఉద్యోగులకు షాక్: 80% మంది ఉద్యోగులకు ఉద్వాసన

న్యూఢిల్లీ: ఫ్లిప్ కార్ట్‌తో విలీన ఒప్పందం కుదరకపోవడంతో వ్యాపారంలో ఒంటరిగానే ముందుకు సాగాలని స్నాప్ డీల్ నిర్ణయించుకుంది. సంస్థ విలీనానికి ఫ్లిప్ కార్ట్ 950 మిలియన్ డాలర్లు ఇవ్వజూపగా, సంస్థ విలువను అంచనా వేయడంలో విఫలమయ్యారంటూ ఫ్లిప్ కార్ట్ మదుపర్లు ఒప్పందాన్ని అంగీకరించలేదు. దీంతో విలీన ఒప్పందం పూర్తి కాకుండానే ఆగిపోయింది. ఈ నేపథ్యంలో సంస్థ మళ్లీ తిరిగి వ్యాపారంలో మరింత ముందుకు దూసుకెళ్లేందుకు వ్యయాలను తగ్గించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా భారీ స్థాయిలో ఉద్యోగాల కోత విధించనుందని తెలుస్తోంది. సుమారు 80 శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని స్నాప్ డీల్ నిర్ణయించుకుంది. స్నాప్ డీల్ లో ప్రస్తుతం 1200 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. స్నాప్ డీల్ తాజా నిర్ణయంతో సుమారు వెయ్యిమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. తొలగించాల్సిన ఉద్యోగుల జాబితా తయారు చేయాలని ఆయా విభాగాధిపతులకు మేనేజ్ మెంట్ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. గత ఏడాది జూలై ముగిసే సరికి స్నాప్ డీల్ లో 9,000 మంది ఉద్యోగులు ఉండగా, ఈ ఏడాది జూలై నాటికి వారి సంఖ్య 1200కి పడిపోయింది.


బిజినెస్

1-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	31,321.63
ముగింపు	**32,575.17**
మార్పు (పా)	60.23
మార్పు (శా)	0.26

నిఫ్టీ	
ఆరంభం	10,101.05
గరిష్ఠం	10,128.60
కనిష్ఠం	10,065.75
ముగింపు	**10,114.65**
మార్పు (పా)	37.55
మార్పు (శా)	0.37

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,483.30	+33.79	+0.32
S&P BSE SENSEX Next 50	33,850.46	+81.05	+0.24
S&P BSE 100	10,465.10	+32.34	+0.31
S&P BSE MidCap	15,458.31	+68.74	+0.45

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
CHENNPETRO	413.90	+26.50	+6.84
VOLTAS	532.70	+28.95	+5.75
ESCORTS	701.60	+32.90	+4.92
SREINFRA	122.50	+5.50	+4.70
EICHERMOT	31437.05	+1396.45	+4.65

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GODREJCP	964.25	-70.50	-6.81
VIDEOIND	23.65	-1.05	-4.25
SYMPHONY	1391.15	-59.45	-4.10
GET&D	379.55	-15.15	-3.84
SIEMENS	1397.60	-54.25	-3.74

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
TECHM	402.80	98.32	2432430
SPICEJET	122.60	66.49	5445263
TATASTEEL	572.00	60.66	1061067
HEROMOTOCO	3721.55	57.72	156101
MARUTI	7859.10	53.80	68475

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0683	యూరో	75.7415
యన్	58.1200	పౌండ్	84.6214

ఆసియా ధనవంతుల జాబితాలో రెండో స్థానంలో ముకేష్

- గణనీయంగా పెరిగిన ముఖేష్ అంబానీ ఆస్తుల విలువ
- ఆసియాలో తొలి స్థానంలో అలీబాబా అధినేత జాక్ మా
- రెండో స్థఆనంలో హాంకాంగ్ వ్యాపారవేత్త లీ కాంగ్ షింగ్
- అంబానీ ఆస్తుల విలువ రూ. 77 వేల కోట్లు
- జియో ఫీచర్ ఫోన్‌తో మరింత పెరగనున్న సంపద: బ్లూమ్‌బర్గ్



న్యూఢిల్లీ: గత్తంలో ఆసియా ధనవంతుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న లీ కా షింగ్‌ను దాటేసి ఆ స్థానంలోకి ముకేష్ అంబానీ చేరుకున్నారు. ఆయన ఈ స్థానానికి రావడానికి జియో కారణమని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఈ ఏడాది ముకేష్ అంబానీ రూ. 77000 కోట్ల ఆదాయం ఆర్జించారు. త్వరలో రిలయన్స్ విడుదల చేయనున్న ఫీచర్ ఫోన్‌తో వచ్చే ఏడాది ముఖేష్ ఆదాయం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. టెలికం రంగంలో జియో సంచలనాలతో దూసుకెళ్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ గత నెల రూ. 1500కే 4జీ ఫోన్‌ను తమ చందాదారులకు ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 1981 నుంచి వ్యాపార రంగంలో అడుగుపెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ప్రపంచంలోనే ప్రముఖ వ్యాపారవేత్తలో ఒకరిగా నిలిచారు. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో కంపెనీ లాభాలు 28శాతం పెరిగాయి. కాగా, ఈ తొలి స్థానంలో చైనాకు చెందిన అలీబాబా ఈ-కామర్స్ వెబ్‌సైట్ వ్యవస్థాపకుడు జాక్ మా ఉండగా, మూడో స్థానంలో హాంగ్ కాంగ్‌కు చెందిన పారిశ్రామిక వేత్త లీ కా షింగ్ ఉన్నారు.

హీరో మోటో కార్ప్ విక్రయ్లాలో 17శాతం వృద్ధి

- జూలైలో పెరిగిన వాహన విక్రయాలు
- 6 లక్షలకు పైగా వాహనాలు విక్రయించిన హీరో మోటో
- 20 శాతం వృద్ధిని నమోదు చేసిన హోండా



హైదరాబాద్: హీరో మోటో కార్ప్ వాహన విక్రయాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. తొలిసారిగా ఆర్థిక సంవత్సరం 2018 ఏప్రిల్- జూన్ రెండవ త్రైమాసికంలో వృద్ధి చోటుచేసుకుందని ప్రకటించింది. జూలై మాసంలో మొత్తం 6 లక్షలకు మించిన వాహనాలను విక్రయించినట్లు తెలిపింది. దేశంలో జీఎస్‌టి అమలయ్యాక గణనీయంగా వాహన విక్రయాలు జరిగాయని పేర్కొంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ద్విచక్రవాహన సంస్థగా హీరో మోటో కార్ప్ గుర్తింపుపొందింది. అంతకు ముందు జూన్‌లో 6,24,185 వాహనాలు విక్రయించగా, మే మాసంలో 6,33,884 వాహనాలు విక్రయించినట్లు తెలిపింది.


ద్విచక్ర వాహన విక్రయాల్లో హోండా రికార్డు: ప్రముఖ ద్విచక్ర వాహన ఉత్పత్తుల సంస్థ హోండా జూలై-2017లో అత్యధిక వాహనాలు విక్రయించి రికార్డు సృష్టించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. జూలైనాటి విక్రయాల్లో 20శాతం వృద్ధి చోటుచేసుకుని మొత్తం 5,44,508 ద్విచక్రవాహనాలను విక్రయించింది. 2016 జూలైలో మొత్తం 4,53,884 వాహనాలను విక్రయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 30శాతం స్థిరమైన వృద్ధితో హోండా సంస్థ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యాదవీందర్ సింగ్ మాట్లాడుతూ వాహన విక్రయాల్లో హోండా సంస్థ మరో మైలు రాయిని అధిగమించింది. జూలై నెలలో జరిగిన వాహన ఎగుమతులు కూడా అత్యధికంగానే నమోదయ్యాయని పేర్కొన్నారు.

మారుతి సుజుకీ రికార్డు సేల్స్ : దేశీయ దిగ్గజ కార్ల ఉత్పత్తుల సంస్థ మారుతి సుజుకీ సరికొత్త రికార్డును సాధించింది. జులై నెల అమ్మకాల్లో ఈ సంస్థ 20.6శాతం వృద్ధిని నమోదు చేసింది. జులైలో ఈ సంస్థ 1,65,346 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెల్లో ఈ సంఖ్య 1,37,116గా ఉంది. కాగా.. మారుతీ సుజుకీ నెలవారీ అమ్మకాల్లో ఇదే అత్యధికం. ఈ ఏడాది ఏప్రిల్‌లోనూ 1,44,492 యూనిట్లను విక్రయించగా.. ఇప్పుడు ఆ రికార్డును అధిగమించింది. ఇక దేశీయ అమ్మకాల్లో 1,54,001 యూనిట్లు విక్రయించి.. 22.4శాతం వృఎద్ధి సాధించింది. ఇందులో ఆల్టో, వేగాన్‌ఆర్ లాంటి మినీ సెగ్మెంట్ కార్లు ఎక్కువగా అమ్ముడెనట్లు సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఇక కాంపాక్ట్ సెగ్మెంట్‌లో స్విఫ్ట్, ఎస్టిలో, డిజైర్, బాలెనో, ఇగ్నీస్ కార్లు 63,116 యూనిట్లు జులైలో విక్రయించినట్లు పేర్కొంది. ఎగుమతులు మాత్రం స్వల్పంగా పెరిగాయి. జులైలో 11,345 యూనిట్లను ఎగుమతి చేయగా.. గతేడాది ఇదే నెల్లో ఈ సంఖ్య 11,338గా ఉంది.

ఎస్‌బిఐ లైఫ్ 'సంపూర్ణ్ క్యాన్సర్ సురక్ష'

ముంబై: ప్రముఖ ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తాజాగా ఎస్ బిఐ లైఫ్ - సంపూర్ణ క్యాన్సర్ సురక్ష పథకాన్ని ఆవిష్కరించింది. దీనిని నాన్ లింక్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్‌గా పేర్కొంది. ఈ సందర్భంగా ఎస్‌బిఐ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అర్జిత్‌బసు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు క్యాన్సర్ మరింతగా వ్యాప్తిచెందుతోంది. ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు ఈ నూతన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా బాధితునికి వైద్య సదుపాయం కోసం ఆర్థిక సాయం అందుతుందని అన్నారు. ఈ పాలసీ 6 సంవత్సరాల వయసు గల వారి నుంచి 65 సంవత్సరాలు కలిగినవారికి అందుబాటులో ఉంటుందన్నారు. 5 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వ్యవధిలగ పాలసీలను ఈ పథకంలో ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.

త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన టిసిఐ ఎక్స్‌ప్రెస్




హైదరాబాద్: ప్రముఖ టిసిఐ ఎక్స్‌ప్రెస్ జూన్ 30, 2017తో అంతమైన త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈ త్రైమాసికంలో 15.71శాతం అభివృద్ధితో స్థిరమైన అభివృద్ధి చోటుచేసుకుందని సంస్థ తెలిపింది. పన్నుల తరువాత లాభం వృద్ధి 75శాతం మేర వృద్ధి చెందింది. ఈ సందర్భంగా టిసిఐ ఎక్స్ ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ చందర్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలో జిఎస్‌టి అమలు నేపథ్యంలో అందుకు అనుగుణంగా మా వ్యాపార ప్రణాళిక మలచుకున్నాం. దీంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంస్థ స్థిరమైన అభివృద్ధి దిశగా పయనించిందన్నారు.

యూరోప్ నగరాలకు జెట్ ఎయిర్‌వేస్ ఆఫర్లు

న్యూఢిల్లీ: భారత్ ను యూరోప్ లోని అన్ని నగరాలకు చేరువ చేసే లక్ష్యంతో జెట్ ఎయిర్ వేస్ నాన్ స్టాప్ విమాన సర్వీసులను, వన్ స్టాప్ రిటర్న్ ఛార్జీలను ప్రకటించింది. సెప్టెంబరు 15వ తేదీ నుంచి ఈ ఆఫర్ అందుబాటులోకి వస్తుంది. ప్రత్యేకమైన అన్ని పన్నులు సహా ఎకానమి క్లాస్ కు రూ. 39,990, ప్రీమియం క్లాసులో రూ. 99,990 కే ప్రయాణం చేయవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. అక్టోబరు 29వ తేదీ నుంచి చెన్నై-పారిస్, బెంగళూరు-ఆమ్ స్టర్ డామ్, ముంబై- లండన్ హీత్రూ నాన్ స్టాప్ సేవలపై కూడా ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద రైల్వే టన్నెల్

- భారీ నిర్మాణానికి చైనా ప్లాన్
- 12 కి మీ హై స్పీడ్ టన్నెల్
- తలమునకలై ఉన్న చైనా ఇంజనీర్లు
- పేలుళ్ల నుంచి వాల్‌ను కాపాడతాం
- స్పష్టం చేసిన చైనా సర్కార్



బీజింగ్: చైనా దేశం మరో అద్భుత ఆవిష్కరణకు వేదిక కానుంది. 2022 వింటర్ ఒలింపిక్స్ ఈ దేశంలోనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 12 కిలో మీటర్ల పొడవు గల హై స్పీడ్ ట్రెయిన్ టన్నెల్ ను నిర్మించనుంది. అదీ కూడా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గ్రేట్ వాల్ ఆఫ్ చైనా ఉన్న బాడ్లింగ్ ప్రాంతంలోని దీనిని నిర్మించనున్నారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనా ఉన్న ప్రాంతంలో సందర్శకులు అత్యధికంగా పర్యటించే ప్రదేశం బాడ్లింగ్. ఈ క్రమంలో హై స్పీడ్ ట్రెయిన్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఆ దేశ ఇంజనీర్లు సంబంధించిన పనుల్లో తలమునకలై ఉన్నట్టు పీపుల్స్ డెయిలీ పేర్కొంది. గంటకు 350 కిలో మీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేందుకు వీలుగా ఈ టన్నెల్ ను నిర్మించనున్నారు. 2019లో ఈ టన్నెల్ నిర్మాణం పూర్తి కానున్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా బీజింగ్ హై స్పీడ్ రైల్వే లైన్ చీఫ్ ఇంజనీర్ లూ దుహా మాట్లాడుతూ, ఈ టన్నెల్ నిర్మాణానికి మైక్రో బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని, ఈ కొత్త టెక్నాలజీని ఉపయోగించి బ్లాస్ట్ ల ప్రభావం గ్రేట్ వాల్ ఆఫ్ చైనాపై పడదని, ఆ నిర్మాణానికి ఎటువంటి ప్రమాదం ఉండదని అన్నారు. అయితే, పర్యావరణానికి స్వల్పంగా ముప్పు వాటిల్లుతుందని బీజింగ్- ఝూంగ్జాక్ హై స్పీడ్ రైల్వే లైన్ డిప్యూటీ మేనేజర్ డాయి లాంగ్జెన్ పేర్కొన్నారు.

టన్నెల్ నిర్మాణం నిమిత్తం ఓ సారి బ్లాస్ట్ జరిగిన సందర్భంలో తాను గ్రేట్ వాల్ ఆఫ్ చైనాపై నిలబడి ఉన్నానని, బ్లాస్ట్ జరిగినట్టుగా తనకు ఎటువంటి భావన కలగలేదని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచ ఇప్పటివరకు సుమారు 4,500 సార్లు టన్నెల్ నిర్మాణం నిమిత్తం బ్లాస్ట్ లు జరిగాయని నిర్మాణ ప్రాంతంలో ఉన్న బ్లాస్ట్ నిపుణుడు ఝూంగ్ జ్యుహ్ చెప్పారు. టన్నెల్ మధ్య భాగంలో విశాలమైన, అందమైన తీరులో నిర్మించిన రైల్వేస్టేషన్ ను నిర్మించనున్నారని జిన్హా వార్తా సంస్థ పేర్కొంది. 36,000 స్క్వేర్ మీటర్ల ప్రాంతంలో అత్యంత విశాలంగా నిర్మిస్తున్న ఈ నిర్మాణం చరిత్ర సృష్టిస్తుందని, బాడ్లింగ్ ప్రాంతానికి 102 మీటర్ల దిగువన ఈ స్టేషన్ ను నిర్మిస్తున్నట్టు తెలిపింది.

ఎయిరిండియా సిబ్బందిని భయపెడుతున్న దెయ్యాలు


న్యూఢిల్లీ: అమెరికాలోని షికాగో వెళ్లే ఎయిరిండియా సిబ్బంది భయంతో వణికిపోతున్నారు. ఎయిరిండియా తన సిబ్బందికి షికాగోలోని ఒక స్టార్ హోటల్ లో బస ఏర్పాటు చేస్తూ వస్తోంది. అయితే ఆ హోటల్ లో 'బసవద్దు బాబోయ్' అని సిబ్బంది మొత్తుకుంటున్నారు. ఎందుకంటే ఆ స్టార్ హోటల్ లో దెయ్యాలున్నాయట!

ఆ హోటల్ లో అడుగుపెట్టగానే వింత శబ్దాలు వినిపిస్తాయని చెబుతున్నారు. అంతే కాకుండా కళ్ల ముందు దెయ్యం నీడ ప్రత్యక్షమవుతుందని వారు చెబుతున్నారు. ఆ తరువాత హోటల్ రూంకి సంబంధించిన కిటికీలు, తలుపులు ఊగుతూ ఉంటాయని వారు తెలిపారు. దీంతో ఆ హోటల్ లో బస చేసేందుకు ఎయిరిండియా సిబ్బంది బెంబేలెత్తిపోతున్నారు. హోటల్ లో పారానార్మల్ యాక్టివిటీ తరహాలో సంఘటనలు చోటుచేసుకుంటాయని, వారి ప్రవర్తనలో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని వారు చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ హోటల్ లో చోటుచేసుకుంటున్న ఘటనలపట్ల విచారణ ప్రారంభించారు.

త్వరలో బ్యాంక్ అకౌంట్ నంబర్ పోర్టబిలిటీ

న్యూఢిల్లీ: మొబైల్ నంబర్ పోర్టబిలిటీలాగే బ్యాంకు అకౌంట్ నంబర్‌ను నచ్చిన బ్యాంకుకు మార్చుకునే పోర్టబిలిటీ సౌకర్యాన్ని త్వరలో బ్యాంకులు కల్పించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై దృష్టి సారించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ ఎస్ఎస్ ముంద్రా అన్ని బ్యాంకులను ఆదేశించారు. ఒకవేళ ఇది సాకారమైతే బ్యాంకు సౌకర్యాలతో సంతృప్తి చెందని వారు అదే అకౌంట్ నంబర్‌తో వేరే బ్యాంకులో లావాదేవీలు కొనసాగించే సౌలభ్యం కలుగుతుంది. ఆర్థిక రంగంలో పోటీతత్వం పెంచి, వినియోగదారులకు మేలైన సేవలు అందించే ఉద్దేశంతోనే ఈ పోర్టబిలిటీ విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. దీని వల్ల వినియోగదారులకు మంచి సేవలు అందించే బ్యాంకుల్లో అకౌంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది.

మరింత రికార్డుకు సెన్సెక్స్




ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) విధాన పరపతి సమీక్ష నేపథ్యంలో స్టాక్‌మార్కెట్లు రికార్డుల మోత మోగిస్తున్నాయి. అటు అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ప్రభావం కూడా మార్కెట్ సెంటిమెంట్‌కు తోడవడంతో లాభాల జోరును కొనసాగిస్తున్నాయి. క్రితం సెషన్లో సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేసిన సూచీలు.. నేడు కూడా కొత్త రికార్డులను లిఖించాయి. సెన్సెక్స్ 50 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 10,100 మార్క్ పైన స్థిరపడింది. ఆర్‌బీఐ విధాన పరపతి సమీక్షలో కీలక రేట్లలో పావుశాతం మేర కోత విధించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీనిపై సానుకూల ప్రభావంతో ఉన్న మదుపర్లు వరుసగా రెండో రోజు పెట్టుబడుల వెవు మొగ్గుచూపారు. దీనికి తోడు ఐటీ రంగాల షేర్లు రాణించడంతో దేశీయ సూచీలు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నారు. క్రితం సెషన్లో 200 పాయింట్లుకు పైగా లాభపడిన సెన్సెక్స్.. నేడు కూడా అదే ఉత్సాహంతో ట్రేడింగ్ ప్రారంభించింది. అయితే కాసేపటికి ఒత్తిడికి లోనైన సెన్సెక్స్.. స్వల్పంగా నష్టాల బాట పట్టిన చివరకు వుంజుకు'ని 60 పాయింట్లు లాభపడింది. మార్కెట్ ముగిసే సమయానికి 32,575 వద్ద రికార్డు స్థాయిలో స్థిరపడింది. అటు జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ కూడా నేడు సరికొత్త జీవనకాల గరిష్ఠానికి చేరింది. క్రితం సెషన్లో 10,100 మార్క్ వద్ద వూగిసలాడిన నిఫ్టీ.. నేడు దాన్ని అధిరోహించింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో 37 పాయింట్లు లాభపడి 10,115 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 64.09గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఐషర్ మోటార్స్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టెక్‌మహీంద్రా, భారత్ పెట్రోలియం, బోష్ లిమిటెడ్ షేర్లు లాభపడగా.. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఓఎన్‌జీసీ, లుపిన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొటక్ మహీంద్రా బ్యాంకు షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

ఉద్యోగాలు వదిలేస్తున్న మాతృమూర్తులు



హైదరాబాద్: ప్రపంచ తల్లిపాల వారం సందర్భంగా, రొమ్ము పంప్స్, పాలు ఇచ్చేటప్పుడు వాడే ఇతర వస్తువులను తయారుచేసే ప్రఖ్యాత మెడెలా ఇండియా నిర్వహించిన సర్వేలో హైదరాబాద్ లోని ఉద్యోగినులలో 32 శాతం మంది తల్లిగా మారాక తగిన వసతులు లేవనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తల్లి తన పాలు ఇవ్వాలా లేదా అని నిర్ణయించుకోవడాన్న ప్రభావితం చేసే అత్యంత సామాన్య కారణాలను, తల్లిపాలు ఇవ్వడంలో సవాళ్ళను, పరిష్కారాలను ఈ సర్వే విశ్లేషించింది. నిలకడైన ప్రగతిని లక్ష్యంగా చేసుకుని, తల్లులను బిడ్డలకు పాలు పాలు ఇవ్వడానికి ప్రోత్సాహించేందుకు ఈ ప్రపంచ తల్లిపాల వారం నిర్వహిస్తున్నారు.

పొగాకు వ్యాధుల చికిత్సకు భారీగా ఖర్చు



న్యూఢిల్లీ: పొగాకు సంబంధిత వ్యాధుల చికిత్సకు ఒక్క 2011వ సంవత్సరంలోనే ప్రభుత్వం 1,04,500 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి పలు మార్లు ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ఆ విషయాన్ని ఇప్పటికీ ప్రజల దృష్టికి తీసుకురాలేదని ఆర్‌టీఐ కింద కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ తమకు వచ్చిన ఓ ఆర్‌టీఐ ప్రశ్నకు సమాధానంగా భారతదేశంలో పొగాకు సంబంధిత వ్యాధుల వల్ల కలుగుతున్న ఆర్థిక భారంపై పూర్తిస్థాయి నివేదికను అందించింది. ఈ నివేదికలో తెలిపిన దాని ప్రకారం ఈ సంవత్సరం ఈ ఖర్చు పలు రెట్లు పెరిగే అవకాశముందని వెల్లడించింది.

భారతీయులలో మాంసకృత్తుల లోపం

హైదరాబాద్: ప్రముఖ పరిశోధనా సంస్థ ఐఎంఆర్‌బీ జాతీయస్థాయిలో నిర్వహించిన 'అండర్‌స్టాండింగ్ ప్రొటీన్ మిత్స్ అండ్ గ్యాప్స్ ఎమాంగ్ ఇండియన్స్' ద్వారా వెలికితీసిన అంశాలను 1800 స్పందనదారుల సహాయంతో ఈ సర్వే నిర్వహించింది. దీనిలో ప్రొటీన్ అవగాహన స్థాయి, దాని వినియోగంలో ఉన్న లోపాలను గురించి కండరాల నిర్మాణానికి అవసరమైన అంశాల గురించి చర్చించారు. రోగనిరోధకశక్తికి మాంసకృతులు దోహదం చేస్తాయి. మానవ శరీరానికి అతి ముఖ్యమైన పోషక పదార్థాలలో మాంసకృత్తులు ప్రధానమైనవి. ఇవి అందం మెరుగుపరిచేందుకు చర్మానికి అవసరమైన ప్రొటీన్ ఉత్పత్తిని వృద్ధి చేస్తుందని సంస్థ తెలిపింది.

ఏపీలో ఎంవోయూల పురోగతి లేదు

వైసీపీ ప్రశ్నకు స్పష్టంచేసిన కేంద్రం

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2016, 17లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సుల్లో దేశ విదేశాలకు చెందిన వివిధ సంస్థలతో 996 ఒప్పందాలు(ఎంవోయూ) చేసుకుందని, మొత్తం రూ.15,33,219కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో 1,629 ప్రాజెక్టులు నెలకొల్పడానికి ఒప్పందాలు జరిగిందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి మంగళవారం రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానం ఇచ్చారు. 2016లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో మొత్తం రూ.4,78,788 కోట్ల పెట్టుబడులతో 331 ఎంవోయూలపై రాష్ట్ర ప్రభుత్వం సంతకాలు చేసిందని, వీటిలో రూ.2,83,943 కోట్ల పెట్టుబడుల అంచనాతో కుదుర్చుకున్న 99 ఎంవోయూలకు సంబంధించి ఆయా సంస్థలు ఇప్పటి వరకు డీపీఆర్‌లు సమర్పించలేదని పేర్కొన్నారు. అలాగే, రూ.31,000కోట్ల పెట్టుబడుల అంచనాలతో కుదుర్చుకున్న 6 ఎంవోయూలపై ఎలాంటి పురోగతి లేకపోవడంతో వాటిని వదులుకోవాల్సి వచ్చిందన్నారు. 2017 భాగస్వామ్య సదస్సులో మొత్తం రూ.10,54,431కోట్ల పెట్టుబడుల అంచనాలతో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం 665 ఎంవోయూలను కుదుర్చుకుందన్నారు.అయితే,వీటిలో 6,33,892కోట్ల పెట్టుబడులతో కుదుర్చుకున్న 335 ఎంవోయూలకు సంబంధించి ఆయా సంస్థలు ఇంకా డీపీఆర్‌లు సమర్పించలేదన్నారు. రూ.1,75,000 కోట్లు రూపాయలు పెట్టుబడులు అంచనాతో కుదుర్చుకున్న 12 ఎంవోయూల విషయంలో ఆయా సంస్థలతో ఎలాంటి పురోగతి లేకపోవడంతో వాటిని రద్దయినట్లు చెప్పారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లోనూ కేంద్రంలో బీజేపీదే అధికారం అని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు డా. లక్ష్మణ్ అన్నారు.రెండవ మారు ప్రధానిగా నరేంద్ర మోదీని దేశ ప్రజలు ఎన్నుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చి, అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ జాతీయస్థాయి నుంచి, ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారిందని ఎద్దేవా చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనపైనా ఆయన విమర్శలు చేశారు.

ర్యాగింగ్ వద్దు... చదువే ముద్దు

- శిక్షలు కఠినం... భవిత అంధకారం
- జూనియర్లకు మార్గదర్శకులు కావాలి
- సీనియర్లూ వికృత చేష్టలకు పాల్పడరాదు



తిరుపతి,సూర్యప్రతినిధి: విద్యాసంవత్సరం మొదలైంది. కొత్తగా కళాశాలలోకి వచ్చిన జూనియర్లు కాస్త ఆందోళనగా ఉంటారు. తరగతి గదుల్లో కూర్చొని ఎన్నో కలలు కంటుంటారు. వీరిని సీనియర్ల చర్యలు, వేధింపులు భయపెడుతుంటాయి చెప్పడానికి చాలా తేలికగా అనిపించినా దాని బారిన పడిన వారికి ఆ బాధ తెలుస్తుంది. అలాంటి పరిస్థితులు ఇప్పుడెక్కడున్నాయని చాలామంది తీసిపారేసినా. కళాశాలల్లో గుట్టుగా జరుగుతున్న ర్యాగింగ్ తంతు కళాశాలకు కొత్తగా వచ్చే వారిని ఇబ్బంది పెడుతోంది. చిన్నవారిని ప్రేమగా ఆహ్వానించాల్సిన సీనియర్లు వికృతానందం కోసం చేసే కొన్ని ప్రయోగాలు ఒక్కోసారి విఫలమవుతున్నాయి. బాధితుడికి నరకం చూపిస్తే ఆ తర్వాత సీనియర్లు కేసుల్లో ఇరుక్కొని జీవితం నాశనం చేసుకుంటున్నారు. జిల్లాలోని విశ్వవిద్యాలయాలు- 7 ,పేరున్న ఇంజినీరింగ్‌కళాశాలలు-15 ,డిగ్రీ కళాశాలలు-సుమారు 45 , విద్యార్థుల సంఖ్య -సుమారు లక్ష

నూతన విద్యాసంవత్సరం ప్రారంభమై తరగతులు కూడా జరుగుతున్నాయి.

డిగ్రీతోపాటు పీజీ, ఇంజినీరింగ్ విద్యార్థులు ఇటీవలే ఆయా కళాశాలల్లో చేరిపోయారు. ఇప్పుడిప్పుడే చదువులపై దృష్టిసారిస్తున్నారు. జిల్లాలోని కళాశాలల్లో ర్యాగింగ్ ప్రభావం లేకపోయినా అక్కడక్కడ సీనియర్లు జూనియర్‌లను వేధిస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు వికృత చేష్టలు మాని.. చదువుపైనే దృష్టినిలపాల్సి ఉంది. అలాకాకుండా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చట్టాలు ఉన్నాయి. రాష్ట్రంలోని కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధానికి కొన్ని ప్రత్యేక చట్టాలున్నాయి. అవి అమలైతే భవిత అంధకారమే.

1977 ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధక చట్టం

ఈ చట్టాన్ని 1977 జూన్4న తీసుకొచ్చారు. విద్యార్థులను వేధిస్తే ఎవరైనా శిక్షార్హులే. కళాశాలలో లేదా బయట ప్రదేశాల్లో అయినా సరే విద్యార్థులను వేధిస్తే చర్యలుంటాయి. కళాశాలలంటే కేవలం విద్యాసంస్థలే కాక విద్యార్థులకు ఆశ్రయం కల్పించే సంస్థలను దీనిలో చేర్చారు. అనాథ శరణాలయాలు, వసతిగృహాలు, ప్రైవేటు ట్యుటోరియల్స్ దీని పరిధిలోకి వస్తాయి. వీటిలో విద్యార్థిని భౌతికంగా గాయపరిచినా, అమానవీయంగా ప్రవర్తించినా వారు శిక్షార్హులే అవుతారు. విద్యార్థులు అంటే ఆ సంస్థలోని హాజరుపట్టీలో నమోదైన వ్యక్తులు మాత్రమే.ఒక సంస్థలో చదువుతున్న విద్యార్థులు తమకు జరిగిన సంఘటనను వివరిస్తూ లిఖితపూర్వకంగా సంస్థ యజమాన్యానికి లేదా ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై వెంటనే వారు స్పందించాల్సి ఉంటుంది. ఇది నిజమో కాదో తెలుసుకునేందుకు ప్రాథమికంగా ఒక కమిటీని వేసి నిర్ధారించాలి. అది తీవ్రమైనదైతే పోలీసులకు ఫిర్యాదు చేయడం చేయాలి. అలాకాకుంటే వెంటనే నిందితులను సంస్థ నుంచి సస్పెండ్ చేసే అధికారం ఉంటుంది.

వేధింపుల చట్టం సెక్షన్ 4 ప్రకారం

ఈ చట్టం ప్రకారం ఒక విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థికి ఏదైనా నేరంలో 6 నెలల లోపు శిక్ష పడితే వెంటనే సస్పెండ్ చేస్తారు. అంతకు మించి నేరాల్లో శిక్ష పడితే మరే విద్యాసంస్థలో చేరలేని విధంగా తన మార్కుల మెమో, బదిలీ ధ్రువపత్రాల్లో రిమార్కులు రాస్తారు. ర్యాగింగ్‌లో పాల్గొన్నట్లు, దానిలో శిక్ష పడినట్లు తేలితే మార్కుల జాబితాలో చెరపలేని విధంగా రాసి... విద్యాసంస్థ నుంచి బయటకు పంపుతారు.

సెక్షన్ 6(1) ప్రకారం

దీని ప్రకారం ఒక సంస్థలో ర్యాగింగ్, వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు వస్తే వెంటనే సంబంధిత సంస్థ బాధ్యులు చర్యలు తీసుకోవాలి. అలాకాకుండా ప్రవర్తిస్తే వారు కూడా చట్టం ప్రకారం నిందితులుగా పరిగణిస్తారు. నిందితులకు విధించిన శిక్షలే వీరికి అమలవుతాయి. అతడు నేరాన్ని ప్రోత్సహించిన వ్యక్తిగా శిక్షకు అర్హుడవుతారు. బాధిత విద్యార్థి మరణానికి అది దారి తీస్తే శిక్ష చాలా పెద్దదవుతుంది.

ఇవి కూడా ర్యాగింగ్, వేధింపులే

గతంలో కొన్ని ప్రత్యేక కారణాలనే ర్యాగింగ్ కింద చెప్పేవారు. అది కూడా తీవ్రమైనది అయితేనే దాన్ని సీరియస్‌గా తీసుకునేవారు. అయితే 2002 ఆగస్టులో కొన్ని ప్రత్యేక కారణాలు, సంఘటనలను ర్యాగింగ్, వేధింపుల కిందకు ప్రత్యేక అనుబంధ చట్టంగా తీసుకొచ్చారు. దీని ప్రకారం మాస్ కాపీయింగ్ రాయించడం, మాస్‌డ్రిల్ చేయించడం, దుస్తులు ఉతికించడం, ఇష్టం లేని పని చేయించడం, అసభ్యకరమైన చిత్రాలు చూపించడం, మత్తుపానీయాలు తాగించడం, శృంగాపరమైన చర్యలు కూడా వేధింపుల కిందకే తీసుకొచ్చారు.

1997 చట్టానికి మళ్లీ మార్పులు

1997లో తీసుకొచ్చిన విద్యాసంస్థల్లో నిషేధ నియామావళి మార్గదర్శకాలకు 2002లో మళ్లీ మార్పులు తీసుకొచ్చారు. దీని ప్రకారం నిబంధనలు కఠినతరం చేశారు.

దీని ప్రకారం సంస్థలో ప్రవేశానికి ముందే విద్యార్థి, వారి తల్లిదండ్రులు ఎలాంటి ర్యాగింగ్‌కు పాల్పడదరని హామీ పత్రం ఇవ్వాలి. ర్యాగింగ్‌కు ఉన్న చట్టం, దాని శిక్షలను విద్యాసంస్థ అధిపతులే కళాశాలలో చైతన్య కార్యక్రమాలు, గోడప్రతులు అతికించాలి. విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ర్యాగింగ్ నిరోధక కమిటీలు వేయాలి.

శిక్షలు కఠినం.. భవిత అంధకారం

ఒక విద్యార్థిని మాటలతో వేధింపులు, భయభ్రాంతులకు గురిచేసినా, ఇతర మార్గాల్లో ఆందోళనకు గురిచేసినా నిందితులకు 6 నెలల వరకు జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తారు. దౌర్జన్యం చేసి, నేరపూరితంగా వ్యవహరించి ఇబ్బందులకు గురిచేస్తే విద్యార్థిని గాయపరిస్తే నిందితులకు సంవత్సరంలోపు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా ఉంటుంది. అక్రమంగా నిర్బధించినా, స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రవర్తించినా, గాయపరిచినా అలాంటి వారికి రెండు సంవత్సరాల జైలు, రూ.5వేల జరిమానాను న్యాయస్థానం విధిస్తుంది. అపహరణ చేసి అసహజ రీతిలో ప్రవర్తించినా, తీవ్రమైన దాడులకు దిగినా పెద్ద నేరం కిందకు పరిగణిస్తారు. అలాంటి కేసులో నిందితులపై నేరం రుజువైతే 5 సంవత్సరాల జైలు, రూ.10వేల వరకు జరిమానా ఉంటుంది. ర్యాగింగ్, వేధింపులు ఒక వ్యక్తి మరణానికి దారి తీసినా అది హత్య లేదా ఆత్మహత్య అయినా నేరాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. దీనిలో 10 ఏళ్ల జైలు, రూ.50వేల జరిమానాను న్యాయస్థానం విధిస్తుంది.

తిరుపతి ఐఐటీ మార్గదర్శకం

ర్యాగింగ్ నిరోధానికి తిరుపతి ఐఐటీ మంచి మార్గదర్శకాలు తీసుకుంది. నిబంధనలను పక్కాగా అమలు చేస్తోంది. ఇక్కడ ర్యాగింగ్ నిరోధక కమిటీతో పాటు, విద్యార్థులు వారికి వచ్చే సమస్యలను చెప్పుకోవడానికి తగిన కమిటీలను ఎంపిక చేసింది. ఇవి సంస్థ రిజిస్టార్ ఆధ్వర్యంలో యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. సుమారు 8 రాష్ట్రాల విద్యార్థులు చదివే ఈ సంస్థలో ఇప్పటివరకు చిన్నచిన్న ఫిర్యాదులు వచ్చినా సులభంగానే పరిష్కరించారు. ఈ కమిటీల్లో పోలీసు అధికారులను చేర్చడం, విద్యార్థులందరికీ తెలిసేలా ఫోన్ నెంబర్లు ఇవ్వడంతో పాటు ఇక్కడకు వచ్చే విద్యార్థులకు ఎప్పటికప్పుడు చైతన్య కార్యక్రమాలను, సమావేశాలను నిర్వహిస్తున్నారు.పొరుగున ఉన్న శ్రీలంక ర్యాగింగ్ విషయంలో చాలా ఇబ్బందులు పడింది. ఇక్కడి విద్యాలయాల్లో చాలా సులభంగా, ఎక్కువగా ర్యాగింగ్ జరుగుతుండేది. 1997లో వరప్రగాష్ అనే ఇంజినీరింగ్ విద్యార్థి సీనియర్ల వేధింపులకు కిడ్నీ పాడై చనిపోవడం ఆ దేశాన్ని ఒక కుదుపు కుదిపింది. ఆ సంవత్సరంలోనే మరో విద్యార్థి కూడా సీనియర్లు చేయించిన కఠినమైన వ్యాయామం చేయలేక, అల్కాహాలు అతిగా తాగించడంతో అది తట్టుకోలేక మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలతో వెంటనే ప్రభుత్వం ర్యాగింగ్ నిరోధక చట్టం తీసుకొచ్చింది. దీన్ని కఠినంగా అమలు చేయడం మొదలుపెట్టింది. అయినా అక్కడ అంతంతమాత్రమే ర్యాగింగ్ కట్టడి జరుగుతోంది. ఏటా వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి.

ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం

ర్యాగింగ్ గురించి ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు లేవు. అన్నీ కళాశాలల్లో చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తాం. కళాశాలకు మంచి వాతావరణం ఉంటేనే విద్యార్థికి ఉపయోగం. ఇష్టానుసారం ప్రవర్తించే వారిని ఉపేక్షించం. అన్నీ కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను వేయాలి. విద్యార్థులు కూడా ఏదైనా ఉంటే వెంటనే ధైర్యంగా బయటకు చెప్పాలి. మా వంతుగా అండగా నిలుస్తాం..

అభిషేక్ మహంతి, తిరుపతి అర్బన్ ఎస్పీ

ర్యాగింగ్ సంఘటనలు ఇలా

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలోని ఎంసీఏ విభాగంలో రెండేళ్ల కిందట జూనియర్‌లను సీనియర్లు వేధించినందుకు ఏడుగురు విద్యార్థులను కళాశాల నుంచి సస్పెండ్ చేశారు. ఆ తరువాత మళ్లీ చేర్చుకున్నారు. ఇదే యూనివర్సిటీలో డిగ్రీ కళాశాలలో గతేడాది కొందరు సీనియర్‌లు జూనియర్‌లను వేధించినట్లు ఆరోపణలు వచ్చినా ఆ తరువాత సమస్య సమసి పోయింది. తిరుపతి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రీడల సమయంలో బాలు విషయమై సీనియర్లు, జూనియర్‌ల మధ్య వివాదం నెలకొంది. ఆ సమయంలో యూజీసీ పరిధిలోని నేషనల్ ర్యాగింగ్ బ్యూరోకి ఓ విద్యార్థి ఫిర్యాదు చేశారు. తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమస్య తలెత్తితే బయటకు రాకుండా చూస్తున్నట్లు తెలిసింది.

మొదటి పేజీ తరువాయి


వైపీపీలోకి శిల్పా చక్రపాణిరెడ్డి?

పార్టీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చాక తాము ఇప్పుడు గుర్తొచ్చామా అంటూ ధ్వజమెత్తినట్లు తెలుస్తోంది. నిన్న, మొన్నటి వరకు ఆపరేషన్ ఆకర్ష్ రాష్ట్రంలో పలు జిల్లాలలో రాజకీయ సమీకరణలు ఒక్కసారిగా మారిపోగా...తాజాగా మరోమారు నంద్యాల ఉప పోరు నేపథ్యంలోనూ కర్నూలుజిల్లా రాజకీయ సమీకరణలు భారీగా మారనున్నాయా...? మరోసారి టీడీపీ, వైసీపీల బలబలాలు మారనున్నాయా... ఈ మారే బలబలాలు ఉప ఎన్నికల్లో ఏ పార్టీకి లబ్ధిచేకూర్చే అవకాశముంది...? వచ్చే సాధారణ ఎన్నికల్లో మారే ఈ రాజకీయ సమీకరణల ప్రభావమెంతా అన్న చర్చ ప్రస్తుతం రాజకీయ వర్గాలలో సాగుతోంది. వైసీపీలోకి టీడీపీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి చేరడం ఖాయమన్న ప్రచారం ఊపందుకొంది. దీంతో కర్నూలు జిల్లాలో వైసీపీలోకి శిల్పా కుటుంబం రావడం ఇష్టంలేని నేతలకు టీడీపీ వలవేసే కార్యక్రమంలో తలమునకలైనటు తెలుస్తోంది. టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. విషయం తెలిసిన వెంటనే టీడీపీ రాష్ట్ర నాయకులు రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. అంత కుముందు నంద్యాలలోని ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి స్వగృహానికి ఆయన అన్న, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు వచ్చారు. ఇద్దరూ రెండున్నర గంటపాటు ఏకాంతంగా చర్చించుకున్నారు. ఈనెల 3న వైసీపీ అధినేత జగన్ నంద్యాల ఎన్నికల ప్రచారానికి రానున్నారు. రోడ్ షోతో పాటు ఎస్‌పీజీ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. ఈ సభలోనే జగన్ సమక్షంలో శిల్పా చక్రపాణి రెడ్డికి వైసీపీ కండువా వేసే విషయంపై ప్రధానంగా చర్చ సాగిందని విశ్వసనీయ సమాచారం. దీనికి ప్రతివ్యూగా టీడీపీ పలు వ్యూహాలు రచిస్తోంది. ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీలో చేరితే ఆ పార్టీకి షాక్ ఇచ్చేందుకు టీడీపీ ఎత్తులు వేస్తున్నట్లు తెలిసింది. శిల్పాను వైసీపీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ కీలక నాయకులకు గాలం వేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే జిల్లాలో ఉప ఎన్నిక సరికొత్త రాజకీయ సమీకరణాలకు వేదికగా మారుతుందని విశ్లేషకులు పేర్కొంటు న్నారు. టీడీపీ, వైసీపీలనుంచి అటు ఇటు వలసలు సాగడానికి నేతల బంధుత్వా లు, ఒకే పార్టీలో ఉండే నేతల మధ్యనున్న వర్గ పోరు ప్రధానం కానున్నదని సమాచారం.

వలసలు...మారిన రాజకీయ పరిస్థితులు?

రాష్ట్రవిభజన నిర్ణయం రాజకీయ పార్టీలలో సిద్ధాంతాలతో సంబంధం లేకుండా వలసలకు దారితీసింది. ఇప్పుడు పరోక్షంగా ఆ వలస రాజకీయాలే నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలను అస్పష్టతకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారు అన్న దానిపై ఓ స్పష్టమై అంచనాకు రాజకీయ విశ్లేషకులు సైతం రాలేకపోతున్నారు. ఈ ఉప ఎన్నికలో బరిలోనున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిలకు వారి పార్టీ సీనియర్ నేతల మద్దతు అగ్నిపరీక్షలా మారిందా అన్న చర్చ కూడా సాగుతోంది. టీడీపీలో ఉన్నప్పుడు శిల్పామోహన్‌రెడ్డిపై అలుముకొన్న రాజకీయవాతావరణం ఆయన పార్టీ మారాక కూడా మారలేదు. దీంతో శిల్పా మోహన్‌రెడ్డికి ఎవరి మద్దతు ఇస్తారు ఎవరు ఇవరు అన్నది ప్రశ్నగా మారింది. ఇదే పార్టీలలో కొత్త వలసలకు కారణంగా కనిపిస్తోంది. కొంతకాలంగా నంద్యాల రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్న వైసీపీ సీనియర్ నేతలు గౌరు వెంకటరెడ్డి, గంగుల ప్రతాపరెడ్డి, కాటసాని రామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు శిల్పా మోహన్‌రెడ్డికి సపోర్ట్‌గా నిలవడం లేదన్న ప్రచారమూ ఉంది. వీరిని స్వయంగా శిల్పా మోహన్‌రెడ్డి దూరంగా ఉంచడతోపాటు సొంతంగా ప్రచారం చేసుకొంటూ వెళ్తున్నారన్న విమర్శలున్నాయి. శిల్పా మోహన్‌రెడ్డి వ్యవహారశైలితో గుర్రుగానున్న కాటసాని రామిరెడ్డి తన అల్లుడు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి సైలెంట్‌గా సపోర్టు చేయనున్నారన్న ప్రచారం జరుగుతోంది. శిల్పా మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని జగన్ ఆదేశించడంతో ఆయన మనస్ఫూర్తిగా శిల్పా మోహన్‌రెడ్డికి సహకరిస్తారా లేక తన సొంత అల్లుడైనా భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతు ఇస్తారా అన్నది ఆసక్తిగా మారింది. ఒకప్పుడు ఆళ్లగడ్డతోపాటు నంద్యాల రాజకీయాలలో చక్రం తిప్పిన గంగుల వర్గం ప్రస్తుతానికి మౌనంగా ఉంది. అయితే తమ చిరుకాల ప్రత్యర్థి భూమా కుటుంబం కావడంతో శిల్పామోహన్‌రెడ్డికే గంగుల వర్గం మద్దతు ఉంటుందన్న చర్చ సాగుతోంది. ఇక వైసీపీలో కీలకంగానున్న గౌరు వర్గం నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి విజయానికి సహకరిస్తుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో గౌరు వెంకట్‌రెడ్డి గెలవకుండా చేయడానికి నాడు శిల్పా వర్గం ముప్పుతిప్పలు పెట్టింది. దీంతో తమ ఓటమికి కారణమైన శిల్పాతో గౌరు వెంకట్‌రెడ్డి వర్గం అంత సిద్దంగా లేనట్లు తెలుస్తోంది. శిల్పా మోహన్‌రెడ్డి రాక పట్ల గౌరు వెంకట్‌రెడ్డి వర్గం ఏ మాత్రం సంతోషంగా లేదని సమాచారం. భూమా కుటుంబం వైసీపీలో ఉన్నప్పటినుంచి ఆ పార్టీలో రాజగోపాల్‌రెడ్డి కూడా కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. భూమా కుటుంబం పార్టీని వీడటంతో రాజగోపాల్‌రెడ్డి వర్గం పార్టీలో క్రియాశీలంగా మారింది. ఇలా బంధుత్వాలు, సొంత పార్టీలలోని నేతల మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాలే అధారంగా టీడీపీ సైతం ప్రతి వ్యూహాలను రచించి మరోమారు ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపే అవకాశముంది. ఈ ఉప ఎన్నికలలోపే ఈ పరిణామాలు చోటుచేసుకొన్నా లేక ఎన్నికల అనంతరం ఇవి సాగినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇలా టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఉన్న బంధుత్వాలు, వారి మధ్య నెలకొన్న గ్రూపు తగాదాల్లో ఏ పార్టీ నుంచి ఎవరు ప్రత్యర్థి పార్టీలోకి వెళ్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.

చంద్రుల ఆశలపై నీళ్లు



అనంతరం ఇరు రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలు పెంచాలని ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని పలుమార్లు కోరాయి. దీంతో సీట్లు పెరుగుతాయనే ప్రచారం పెద్దఎత్తున జరిగింది. ఈ ప్రచారానికి చెక్‌పెడుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టతనిచ్చింది. ఆర్టికల్ 170ని సవరించకుండా తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు సాధ్యం కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ స్పష్టంచేశారు. విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాలలో సీట్ల పెంపు అంశంపై లోక్‌సభలో టీడీపీ ఎంపీ మురళీమోహన్, టీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. సీట్ల పెంపు అంశంపై ఇప్పటికే న్యాయశాఖను సంప్రదించినట్టు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026 వరకు అసెంబ్లీ సీట్ల పెంపు కుదరదని అటార్నీ జనరల్ అభిప్రాయపడినట్లు మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు.

విభజన చట్టంలోని సెక్షన్ 26ప్రకారం కుదరదు: డిలిమిటేషన్ ప్రక్రియలో మోకాలడ్డుపడిందా..? విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం సీట్లు పెంచుకోవడానికి వీలు పడదని కేంద్ర న్యాయశాఖస్పష్టం చేసింది?. సీట్ల పెంపునకు సంబంధించి కేంద్ర హోంశాఖ భారీ ఎత్తున కసరత్తు చేసింది. ఈ అంశంపై న్యాయశాఖకు, కేంద్ర ఆటర్నీజనరల్ సలహాలు సైతం తీసుకుంది. ఆర్టికల్ 170(3)చట్టానికి సవరణ చేయకుండా పెంపు అసాధ్యమని న్యాయశాఖ స్పష్టం చేయడంతో విభజనప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ఆటకెక్కించింది. విభజన అంశం ఓ కొలిక్కి వచ్చిందంటూ తెలుగు రాష్ట్రాల్లోని అధికారపార్టీ నేతలు సంబరపడుతుంటే కేంద్రహోంశాఖ మంత్రి హన్స్‌రాజ్ బాంబు పేల్చేరారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా సీట్లు పెంచాల్సిందేనంటూ ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చేసిన ప్రయత్నాలు 2016వరకు ఫలించే అవకాశాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ సీట్ల పెంపునకు అడ్డంకిగా ఉన్న ఆర్టికల్ 170 సెక్షన్ 3 కి చిన్న సవరణ చేస్తే సరిపోతుందని ఇంత వరకు కేంద్ర న్యాయశాఖ అభిప్రాయపడి నట్లు వచ్చిన వార్తల్లో ఏమాత్రం నిజం లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఏపీ, తెలంగాణల్లో యధాతథం : ప్రస్తుతం..ఏపీలో 175 నియోజకవర్గాలు అలాగానే ఉంటాయి. డిలి మిటేషన్ ఫలితంగా మరో 50 స్థానాలు పెరిగే అవకాశం ఇప్పట్లో లేదు. అలాగే తెలంగాణ విషయానికి వస్తే ప్రస్తుతం ఉన్న 119 స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి ఉంది. విభజన అనంతరం 34స్థానాలు పెరిగే అవకాశం లేదు.

నేతల్లో నిరాశ: ఇటు తెలంగాణ, అటు ఏపీ అధికారపార్టీ నేతలు నిరాశ వ్యక్తమయ్యింది. రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన టీడీపీ, టీఆర్ఎస్‌పార్టీలు ఆకర్ష్ పేరుతో ఇతర పార్టీల నుంచి గెలుపొందిన వారిని పార్టీ కండువా కప్పారు. అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని ఎక్కడో ఒకచోట వారికి సీట్లు సర్దు తామని మాట సైతం ఇచ్చారు. ప్రస్తుతం అసెంబ్లీ విభజన లేదని స్పష్టం కావ డంతో అధికారపార్టీ నేతలతో పాటు పార్టీ దళపతులు సైతం ఆందోళనలో పడ్డారు.

శ్రీకాకుళం జిల్లాలోని పలు మండలాల్లో ఎలుగుబంట్లు సంచారం

శ్రీకాకుళం,సూర్యప్రతినిధి: జిల్లాలోని సోంపేట, మందస మండలాల్లో ఎలుగుబంట్లు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సోంపేట మండలంలోని తాళభద్ర, అంబుగాం, రాణిగాం, పాత్రుడు వలస గ్రామాల్లో ఆరు ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అటవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు.

వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో సదుపాయాలకు వినతులు

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ నుంచి ఈ ఏడాది తమకు రెండుసార్లు విజ్ఞప్తులు వచ్చినట్లు పౌర విమానాయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా తెలిపారు. ఈ మేరకు మంగళవారంనాడు రాజ్యసభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీనామా

మళ్లీ యూనివర్శిటీలో పాఠాలు చెప్పుకుంటానంటున్న అరవింద్ పనగారియా

న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. ఈ నెలాఖరు వరకు నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (ఎన్ఐటీఐ)కు ఆయన తన సేవలను అందించనున్నారు. ఈ సందర్భంగా అరవింద్ పనగారియా మాట్లాడుతూ, అమెరికాలోని కొలంబియా యూనివర్శిటీలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా తిరిగి తన జీవితాన్ని ప్రారంభిస్తానని, ఇన్నాళ్లు తను సెలవులో వున్నానని, సెప్టెంబర్ 5తో తన సెలవు ముగుస్తుందని, అదే రోజు నుంచి విద్యార్థులకు పాఠాలు చెబుతానని అన్నారు. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పానని ఆయన తెలిపారు. కాగా, 2015 జనవరి 5న నీతి అయోగ్ వైస్ ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు.

ప్రొఫెసర్ పీఎం భార్గవ కన్నుమూత

హైదరాబాద్ : సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ (సీసీఎంబీ) వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ పీఎం భార్గవ కన్ను మూశారు. ఆయన వయస్సు ప్రస్తుతం 89 ఏళ్లు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఉప్పల్ ప్రశాంత్‌నగర్‌లోని ఆయన నివాసంలో పార్థివ దేహం ఉంచారు. భార్గవకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1928 ఫిబ్రవరి 22న అజ్మీర్‌లో జన్మించిన ఆయన 21 ఏళ్లకే సింథటిక్ ఆర్గానిక్ కెమెస్ట్రీలో పీహెచ్‌డీ పట్టా పొందారు. నేషనల్ నాలెడ్జ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గానూ పని చేశారు. ఆయన అందించిన సేవలకుగాను 1986లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది.

మొదటి పేజీ తరువాయి

సాంకేతికతతో ఆదర్శపాలన

ఆన్‌లైన్లో వారికి కావాల్సినవి అందిస్తున్నట్టు చెప్పారు. దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని, ప్రజలు ఇంకా సంతోషంగా ఉంటారని అన్నారు.

ఇ-ప్రగతి సంవత్సరంగా 2017-18 : ఇ-ప్రగతి ఆఫీసర్ల శిక్షణను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18ని ఇ-ప్రగతి సంవత్సరంగా గుర్తించామన్నారు. ఐటీని సామాన్యుల్లోకి తీసుకెళ్లి ఉద్యోగ అవకాశాలు ఇవ్వగలమని ఆయన అన్నారు. టెక్నాలజీ వినియోగంతో డబ్బులు ఖర్చు అనే వాదన సరికాదని తెలిపారు. టెక్నాలజీతో డబ్బు ఎక్కువ ఆదా అవుతుందని అన్నారు. మెరుగైన పనితీరు చూపించడానికి టెక్నాలజీ ఉపయోగపడుతోందని చెప్పారు. అంతా బాగుంటే మీడియాకు రాయడానికి ఏమీ ఉండదని ఆయన అన్నారు. నెగెటివ్ ఉంటే చూస్తారని వారి ఆలోచన అని అన్నారు. ఈ మధ్య కొన్ని తప్పుడు కథనాలు వేస్తున్నారని తెలిపారు.

రూ.2600 కోట్లతో భూగర్భ డ్రైనేజీ

చేశారు. ఆగస్టు 4వ తేదీలోగా పరిపాలనా అనుమతులు అన్ని పూర్తి చేయడంతో పాటు పదో తేదీ నాటికి మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేయాలని లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 15కల్లా శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు సెప్టెంబర్ ఒకటో తేదీకల్లా పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని 100 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ప్రారంభం కావాలన్నారు. ఈ ఏడాది చివరి నాటికి పనులు పూర్తిచేసి స్వచ్ఛ పంచాయతీలుగా అన్ని గ్రామాలను తీర్చిదిద్దాలని ఆదేశించారు.

పంచాయతీరాజ్, నరేగా పనులపై లోకేష్ సమీక్ష...

పంచాయతీరాజ్, నరేగా పనులపై మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి రూ.2600 కోట్లతో పదివేల కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటే లక్ష్యమని తెలిపారు. యాక్షన్ ప్లాన్ గ్రామాల వివరాలను కలెక్టర్ల నుంచి సేకరించాలని ఆదేశించారు. ఆగస్టు 15న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపిన ఆయన ఆగస్టు 4 లోపు ఎరిపాలనా అనుమతులు ఇవ్వాలన్నారు. అలాగే ఆగస్టు పదిలోపుగా మెటీరియల్ సరఫరా చేయాలని లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి...

ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి రూ.2600 కోట్లతో పదివేల కి.మీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటే లక్ష్యమని తెలిపారు. యాక్షన్ ప్లాన్ గ్రామాల వివరాలను కలెక్టర్ల నుంచి సేకరించాలని ఆదేశించారు. ఆగస్టు 15న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపిన ఆయన ఆగస్టు 4 లోపు పరిపాలనా అనుమతులు ఇవ్వాలన్నారు. అలాగే ఆగస్టు పదిలోపు మెటీరియల్ సరఫరా చేయాలని లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

దిగ్విజయ్‌ను తప్పించిన కాంగ్రెస్

చూస్తున్న మంత్రి ప్రమేయముంటే, ఆయన రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్‌పై ఆరోపణలు చేసి పార్టీని సెల్ఫ్‌డిఫెన్స్‌లోకి నెట్టారు. తెలంగాణలో అధికారపార్టీ వరుస విజయాలతో దూసుకువెళ్తుంటే, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టిసారించాల్సిన దిగ్విజయ్ అదేమి పట్టనట్లు వ్యవహరించారన్న విమర్శలున్నాయి. అదేసమయంలో పార్టీలో గ్రూపు తగదాలను పెంచి పోషించారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినవారిపై డిగ్గీరాజా ఏనాడు చర్యలకు సిఫార్సులు చేసిన దాఖలాలు లేవని కాంగ్రెస్‌వర్గాలంటున్నాయి. తన సహచర నాయకునిపై ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి సాక్షాత్తూ దిగ్విజయ్ సమక్షంలోనే గాంధీభవన్‌లో దాడికి యత్నించిపప్పటికీ, దిగ్విజయ్ కఠినంగా వ్యవహరించలేకపోయారన్నారు. ఇదే అలుసుగా పార్టీలోని ప్రతి ఒక్క నాయకుడు క్రమశిక్షణ కట్టుతప్పారని, అదేసమయంలో పార్టీ బలోపేతాన్ని గాలికొదిలేశారని విమర్శిస్తున్నారు. రాష్ట్ర ఇంచార్జిగా దిగ్విజయ్‌ను తప్పించడంపై కాంగ్రెస్‌నేతలు మల్లురవి, పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు స్పందించారు. ఇది తమపార్టీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. ఎవరి సేవలు ఎక్కడ వినియోగించుకోవాలో పార్టీ నాయకత్వానికి తెలుసునన్నారు. దిగ్విజయ్‌స్థానంలో కుంతియాను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు సెక్రటరీగా మరోనాయకుడు సతీశ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



నేరెళ్ల ఘటనపై సిఎం కెసిఆర్ నోరు విప్పాలి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : నేరేళ్ల ఘటనలో దళితులను, బిసిలను పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేశారని పిసిసి సీనియర్ నేతలు ఆరేపల్లి మోహన్, విజయరామారావులు ఆరోపించారు. మంగళవారం హన్మకొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యం ఏలుతుందన్నారు. రామచంద్రాపూర్, నేరేళ్ల గ్రామాలలో వారం రోజులలో నలుగురు లారీల కింద మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికి 25 లక్షల రూపాయాల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటుకు కారణమైన మీరాకుమార్‌ను ప్రభుత్వం అవమానానికి గురిచేసిందని అన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.

ఈ రోజు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ హయంలో మంజూరీ అయిన నిధులతో రోడ్లు భవనాలు ప్రారంభించుకుంటూ మేము అభివృద్ధి చేస్తున్నామంటూ డప్పులు కొట్టుకుంటున్నారని తెలిపారు. అదే విదంగా నూతనంగా ఏర్పడిన జయశంకర్ జిల్లాలో నూతనంగా విదుల్లోకి వచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓలు ముందుగా ఈ ప్రాంతంపై అవగాహన పెంచుకొని ఈ ప్రాంత ప్రజల స్థితిగతులను ఇక్కడ నివసించే ప్రజల జీవన విదానంపై అవగాహన పెంచుకొని తమ విదులు నిర్వహించాలని ఈ సభాముఖంగా తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొపెసర్ చొక్కయ్య దొర, మాజీ ఎమ్మెల్యే వీరయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ సిటి అద్యక్షులు శ్రీనివాస్, జంగా రాఘవరెడ్డి, మహదేవ్‌పుర్ సర్పంచ్ కోటరాజబాబు, నాయకుడు తిరుపతి, శ్రీనివాస్, సమ్మయ్యదొర, రాములునాయక్, ఎర్రయ్య, మహిళానాయకురాలు రాణీబాయి, గీతాబాయి, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు డిఎస్‌కు లైన్ క్లియర్?

- టిఆర్ఎస్‌లో అవమానాలు ఎదుర్కొంటున్న డిఎస్
- తన మాటకు విలువ ఇవ్వడం లేదని ఆవేదన
- కెసిఆర్ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూపు
- నేరుగా రంగంలోకి దిగిన అహ్మద్‌పటేల్
- పార్టీలో తిరిగి చేరాలని ఆహ్వానించిన సోనియా గాంధీ
- డిగ్గీరాజాను తప్పించాలని సూచించిన డిఎస్
- సలహాలు తీసుకోవాలని ఉత్తమ్‌కు సోనియా సలహా



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ రాజకీయాలలో కురువృద్ధుడు రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కృషి చేసిన డి శ్రీనివాస్‌ను తిరిగి కాంగ్రెస్ గూటిలోకి రప్పించేందుకు పార్టీ అధిష్ఠానం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ఎమ్మెల్సీగా ఉన్న ఆయనను తప్పించి ఆ స్థానంలో డిఎస్ శిష్యురాలు ఆకుల లలితకు పార్టీ అధిష్ఠానం అవకాశం ఇచ్చింది. దీంతో ఆగ్రహించిన ఆయన వెంటనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వ సలహదారు పదవితో మొదట్లో రాజ్యసభకు పంపి కెసిఆర్ ఆయనకు తగిన గౌరవమే ఇచ్చారు. ఇక్కడ వరకు బాగానే ఉన్న రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తన కుమారుడు సంజయ్‌కి గానీ లేదా తనకు గాని పోటీ చేసే అవకాశం ఇవ్వాలని డిఎస్ సిఎం కెసిఆర్‌ను కోరారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే చూద్దామని అన్న సిఎం అది జరగకపోవడంతో కుదరదని తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం పెరగకపోతుండడంతో పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నేరుగా రంగంలోకి దిగారు. అహ్మద్ పటేల్ ద్వారా ఆయనను తన నివాసానికి ఆమె పిలిపించుకున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో పార్టీ మారడానికి దారితీసిన పరిస్థితులను డిఎస్ సోనియాకు వివరించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా గుర్తింపు ఉంటుందని ఏ సమస్య అయినా తనతో నేరుగా చర్చించాలని డిఎస్‌కు సూచించిన ఆమె వెంటనే తిరిగి పార్టీలోకి రావాలంటూ ఆహ్వానించారు. అందుకు అంగీకరించిన డిఎస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీగా దిగ్విజయ్‌సింగ్‌ను తప్పించాలని తెలిపారు. పార్టీ అధిష్ఠానానికి ఆయన తప్పుడు నివేదికలు ఇస్తున్నారని తద్వారా సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం అధిష్టానానికి లేకుండా పోతుందని వివరించినట్లు డిఎస్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలను మంగళవారం డిగ్గీరాజా నుండి ఆర్‌సి కుంతియాకు అప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. డిఎస్ సూచనతోనే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ వర్గాలలో జోరుగా ప్రచారం జరుగుతుంది. పార్టీ వ్యవహారాలు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇటీవలే సోనియాగాంధీని కలిశారు. టిఆర్ఎస్ వైఫల్యాలను ఆయన వివరించారు. అనంతరం సోనియా మాత్రం పార్టీని నడిపించే క్రమంలో డిఎస్ సలహాలు తీసుకోవాలని సూచించారని...ఉత్తమ్ మాత్రం డిఎస్ పార్టీ మారిన విషయాన్ని సోనియకు చెప్పే ప్రయత్నం చేశారు. స్పందించిన ఆమె అయినా పర్లేదు మీరు చెప్పిన పని చేయండంటూ ఆదేశించారట. దీంతో విస్తు పోవడం ఉత్తమ్ వంతయిందని ప్రచారం జరుగుతుంది. మేడమ్‌తో చర్చించిన తరువాత పిసిసి బాస్ డిఎస్ చేరికను కన్‌ఫమ్ చేశారని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

టిఆర్ఎస్‌లో డిఎస్‌కు అవమానాలు: నిజామాబాద్ ఎంపి కెసిఆర్ తనయురాలు కల్వకుంట్ల కవిత ద్వారా డిఎస్ టిఆర్ఎస్‌లో చేరారు. అదే సమయంలో టిఆర్ఎస్ అధిష్ఠానం ఆయనకు సముచిత గౌరవాన్ని ఇచ్చింది. క్యాబినేట్ హోదాతో సలహదారుగా నియమించారు. రాజ్యసభ ఎన్నికలు రావడంతో ఆయనను పెద్దల సభకు పంపారు సిఎం కెసిఆర్. ఇక్కడి వరకు బాగానే ఉన్న తన కుటుంబ సభ్యులకు రాజకీయ వారసత్వం ఇచ్చేందుకు డిఎస్ తహతహలాడుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఆయన తయుడు సంజయ్ నిజామాబాద్ కార్పోరేషన్ మేయర్ గా పనిచేశారు. తాను క్రియాశీల రాజకీయాల నుండి వైదొలిగినా తన కుమారుడికి మాత్రం నిజామాబాద్ అర్బన్ కానీ రూరల్ నియోజకవవర్గాల నుండి కానీ పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్ఠానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. దీనికి సంబందించి సిఎం కెసిఆర్ నుండి స్పష్టమైన హామీ మాత్రం డిఎస్‌కు రాలేదని తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరితే తనతో పాటు కుమారుడికి కూడ టికెట్లిచ్చేందుకు అధిష్ఠానం సిద్దంగా ఉండడంతో పార్టీ మారేందుకే డిఎస్ మొగ్గు చూపారని తెలుస్తోంది. ప్రభుత్వ విధానాల రూపకల్పనలోను తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని డిఎస్ తన సన్నిహతుల వద్ద వాపోతున్నారని సమాచారం. ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉందంటున్న డిఎస్ ఇక తిరిగి తన సొంత గూటికే చేరేందుకు నిర్ణయించుకున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఆయన తిరిగి రెండు మూడు రోజులలో కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

'ట్రాఫిక్ పాయింట్ సిస్టమ్‌కు సహకరించాలి'



వరంగల్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ పాయింట్ సిస్టమ్‌కు ప్రజలు సహకరించాలని మంత్రి మహేందర్ రెడ్డి కోరారు. త్వరలో అన్ని జిల్లా కేంద్రాల్లో పెనాల్టీ పాయింట్ సిస్టం అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదాలు అరికట్టా లంటే కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదని ఆయన అన్నారు. రవాణాశాఖలో ఖాళీల భర్తీపై సీఎంతో చర్చిస్తానని ఆయన వివరించారు. ఇకపై జిల్లా కేంద్రాల నుంచి రాజధాని హైదరాబాద్‌కు నేరుగా బస్సులు నడువుతామని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు.

జనగామలోని రవాణా శాఖ కార్యాలయంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం మొక్కలు నాటారు. జనగామ డిపోకు వజ్ర ఏసీ బస్సులు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రజా రవాణా లేని 1200 గ్రామాలకు రోడ్లు వేసి బస్సులు నడుపుతామని చెప్పారు. ప్రజల సహకారంతో హరితహారం కార్యక్రమం సామాజిక ఉద్యమంలా సాగుతోందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలతోపాటు హరితహారం వంటి సీఎం కేసీఆర్ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శాసనమండలిలో ప్రభుత్వ విప్ బోడికుంటి వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ సంస్థల స్పందన అభినందనీయం'



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి: హరిత తెలంగాణ సాధనకు ప్రైవేటు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సిని మాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హరిత హారంలో భాగంగా మంగళవారంనాడు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి ఎండీ భాస్కర్‌రావు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ.. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ముందుకు రావడం సంతోషదాయక`మన్నారు. కిమ్స్ ఆస్పత్రి ముందున్న మినిస్టర్ రోడ్డులో మొక్కలు నాటి వాటి సంరక్షణకు 2వేల ట్రీ గార్డుల ఏర్పాటు చేయాలని కిమ్స్ యాజమాన్యం నిర్ణయించింది. దీని కోసంరూ. 2లక్షల చెక్‌ను మంత్రికి కిమ్స్ ఎండీ అందజేశారు.

మాఫియా సేవ చేయడానికే మంత్రివయ్యావా?



మేజర్‌న్యూస్– కరీంనగర్: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరేళ్ల ఘటన బాధితులను మంగళవారం విరసం నేత వరవరరావు జిల్లా జైలులో పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, పోలీసులపై నిప్పులు చెరిగారు. మంత్రి కెటిఆర్ ఇసుక మాఫియాకు సేవ చేయడానికే మంత్రి అయ్యావా అని ప్రశ్నించారు. అమాయకులపై కేసులు పెట్టి

- గోల్ట్‌స్పాండ్ కంపెనీ యజమానులపై అట్రాసిటీ కేసు పెట్టాలి
- నేరేళ్లనుండే టిఆర్ఎస్ ప్రభుత్వ పతనం
- తెలంగాణలో రాజ్యమేలుతున్న మాఫియా
- సింగపూర్, మలేషియాలకు తరలుతున్న ఇసుక
- విరసం నేత వరవరరావు

కరెంట్ షాకులు, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. స్థానిక మంత్రి, అధికారుల అండతోనే పోలీసులు నేరేళ్ల బాధితులను చిత్రహింసలకు గురి చేశారని, నేర ఆరోపణలు ఉన్నవారు నిందితులుగా, నేరం చేసినవారు బయట ఉండడం విచారకరమన్నారు. గోదావరి, వాటి ఉప నదుల ఇసుకను సింగాపూర్, మలేషియా దేశాలకు తరలిస్తూ ఇసుక మాఫియా కోట్లు కొల్లగొడుతున్నారని దుయ్యబట్టారు.

ఇసుక వ్యాపారం చేస్తున్న గోల్డ్‌స్యాండ్ కంపెనీ సిఎం బంధుజాలంనుండి వచ్చిన వ్యక్తి అని పేర్కొన్నారు. స్థానిక మంత్రి కెటిఆర్ బాధితులను పరామర్శించకుండా ఇసుక మాఫియాకు అండదండలం దించడం బాధాకరమన్నారు. ఆరు నెలల్లో 8మంది చనిపోయిన బాధలో, ఉద్రేకంలో ఉన్న ఆ గ్రామాల ప్రజలు భూమయ్య చనిపోవడంతో సహనం కోల్పోయి ఘటనకు పాల్పడ్డారని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కాని అమాయకులపై పాశవికంగా చిత్రహింసలకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. నేరేళ్ల బాధితుడు బానయ్య (మాజీ సర్పంచ్) కేంద్ర ప్రభుత్వంచే ఢిల్లీలో రూ. 25వేల అవార్డు తీసుకున్న దళిత ప్రజాప్రతినిధి అని, అలాంటి వ్యక్తిని చావబాదడం ఎంత వరకు సమంజసమన్నారు. తెలంగాణలోని ఇసుకను విదేశాలకు తరలిస్తూ స్థానిక ప్రజలకు సాగు, తాగు నీరు లేకుండా చేస్తారా అని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ఎలా పరిపూర్ణత సాధిస్తాయని ప్రశ్నించారు. తెలంగాణ మాఫియా రాజ్యమేలుతోందని, లిక్కర్, ఇసుక, ల్యాండ్, మైనింగ్, ఎడ్యూకేషన్‌తోపాటు అనేక రంగాల్లో మాఫియాగా ఏర్పడి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. గోల్డ్‌స్యాండ్ కంపెనీ నిర్వహిస్తున్న సంతోష్‌రావు, శ్రీనివాస్‌రావులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టాలని, ఇసుక క్వారీలు నిర్వహిస్తున్నవారి ఆస్తులను, లారీలను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన ఎస్‌పితో సహా సంబంధిత పోలీసులపై కేసులు పెట్టి జైలుకు పంపించారా అని సూటిగా ప్రశ్నించారు. సిరిసిల్ల పోరాటాల గడ్డ అని, టిఆర్ఎస్ ప్రభుత్వ పతనం నేరేళ్లనుండే ప్రారంభమయిందని, బాధితులకు సరైన న్యాయం చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్వాడి సుదర్శన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జూడాల ఆందోళన
వైద్యం అందక రోగుల ఇబ్బందులు



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి ః ఉస్మానియా ఆస్పత్రిలో జూనియర్ వెద్యులు ఆందోళన కొనసాగిస్తున్నారు. రెండోరోజూ ఓపీ సేవలు నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి రోగి బంధువులు దాడి చేశారంటూ జూనియర్ వెద్యులు ఆందోళనకు దిగారు. తమ డిమాండ్లు పరిష్కరించేవరకు వెద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ వారితో చర్చలు జరిపినప్పటికీ జూడాలు వెనక్కి తగ్గలేదు. దీంతో వారి డిమాండ్లపై కమిటీ వేశారు. కమిటీ నివేదిక గురువారం వచ్చే అవకాశముంది. కమిటీ నివేదికలోని అంశాలను చూసిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని జూడాల సంఘం అధ్యక్షుడు అభిషేక్ తెలిపారు.

ప్రభుత్వ కానుకగా పేద మహిళలకు బతుకమ్మ చీరలు : ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్‌రంజన్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఆహార భద్రత కార్డులు పొందిన కుటుంబాలలో 18 ఏండ్లు నిండిన మహిళలు అందరికీ ప్రభుత్వం కానుకగా బతుకమ్మ పండుగకు చీరలు అందచేయాలని ముఖ్యమంత్రి కె.సి.ఆర్ నిర్ణయించినట్లు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు పరిశ్రమలు, మైనింగ్ శాఖ కమీషనర్ జమేష్‌రంజన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ దసరా ప్రరంభం రోజు నుండి 9వ రోజు వరకు పండుగల చీరల పంపిణికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామ సమైఖ్యలు, గ్రామ పంచాయితీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాప్ డీలర్ లకు అవగాహన కల్పించాలని చెప్పారు. 18 ఏండ్లు నిండిన మహిళల జాబితాను గ్రామాల వారీగా పౌర సరఫరాశాఖ వెబ్సైట్ నందు ఉంచనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల సూరత్ నుండి చీరాలను నేరుగా జిల్లా రెండు, మూడు చోట్ల స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఆగష్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో కార్యక్రమాలు జరపాలని చేనేత జౌళిశాఖ సంచలకులు శైలజ రామ్మయ్యర్ తెలిపారు. ప్రభుత్వం యంత్రాంగం తో పాటు ప్రైవేట్ విద్యా సంస్థలు, పరిశ్రమలలో చేనేత వినియోగానికి శ్రద్ద తీసుకోవాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్, డి.ఆర్.ఓ యాదిరెడ్డి, డి.ఆర్.డి.ఓ కిరణ్‌కుమార్, డిఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

దళిత ద్రోహులుగా మిగలొద్దు



మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ ప్రధాన ప్రతి నిధి : నల్గురు చనిపోతేనే మంత్రి కేటీఆర్ స్పందిస్తడా అంటూ నేరెళ్ల సమస్యను అపహా స్యం చేస్తున్న మీరు దళిత ద్రోహులుగా మిగలొద్దని ఎంపి బాల్కసుమన్, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్యలకు అలంపూర్ ఎంపి హితవు పలికారు. మంగళవారం స్థానిక డీసీసీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్గురు కాకుండా 400 మంది హతమైతేనే మీకు వాస్తవ సంఘటనలు కళ్ళకు కనిపించవా అంటూ ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా నేరేళ్ళ, జిల్లెళ్ళ గ్రామాల దళితులు 8 మంది అక్రమంగా జైలులో మగ్గుతుంటే ఒక్కనాడైనా వారిని పలకరించారా అన్నారు. 50 ఏళ్ళ ప్రత్యేక రాష్ట్ర అందోళనలను స్వయంగా చూసి అప్పటి లోకసభ స్పీకర్ తెలంగాణ రాష్టం ఏర్పాటుకు సహకరించిందని,

- తెలంగాణ ఇచ్చింది సోనియా
- మీరాకుమార్ భిక్షవల్లే బాల్కసుమన్ ఎంపి
- దొరల కనుసన్నల్లో టిఆర్ఎస్ నేతలు
- ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

సిరిసిల్ల దళితులకు అండగా ఉండడానికి వచ్చిన ఆమెను డిల్లీ డైరెక్షన్ గల్లీ యాక్షన్ అంటూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అనడం సిగ్గు చేటని అన్నారు. మీరాకుమార్ పెట్టిన బిక్షవల్లనే బాల్కసుమన్ ఎంపి అయ్యాడని, మిగతా అధికార పదవులన్ని ఆమె వల్లనే దక్కాయని అన్నారు. యావత్ సమాజం చీదరించుకుంటున్న ఆ సంఘటన పట్ల చిల్లర మాటలు మాట్లాడితే చరిత్రహీనులు అవుతారని హెచ్చరించారు. దొరల కనుసన్నలు, ప్రగతిభవన్, ఫాంహౌజ్‌ల ముందు మోకరిల్లొద్దని హితవు పలికారు. ప్రాణం ఉండి కూడా జీవచ్చవాల్లా బతుకొద్దని ఎద్దేవా చేశారు.

–బహిరంగ చర్చకు సిద్దం...

సిరిసిల్ల జిల్లా సంఘటనపై బహిరంగ చర్చకు టిపిసిపి ప్రధాన కార్యదర్శిగా దళిత ఎమ్మెల్యేగా తాను సిద్దమని, తన సవాల్‌ను టిఆర్ఎస్ నేతలు స్వీకరించాలని ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సవాల్ విసిరారు. ఈ నెల 4 లోగా స్పందించాలని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ అధక్షుడు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కంచిమి లక్ష్మణ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'గ్రేటర్ వరంగల్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి'



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః గ్రేటర్ వరంగల్ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కమీషనర్ శృతి ఓఝా కోరారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమో మాట్లాడుతూ వరంగల్ నగరంలోని 25వేల కుటుంబాలు బయటికే స్వచ్ఛ భారతు కల నెర వేరే లా వరంగల మహా నగరం స్మార్టు సిటీగా దిశగా అడుగులు వేస్తోంది. కొద్ది రోజుల్లో రూపాయలు రెండు వందల కోట్ల నిదులతో ఆధునిక హంగుసమస్యలపై స్పదించండి.స్వచ్ఛ యపులోడు చేయండని ప్రజలకు శ్రుతి ఓజా విజ్ఞప్తి చేశారు.సోషలు వీదియా ద్వారా స్వచ్ఛ యాపును ఉపయోగలించుకొని పరిశుభ్రతకు సంహదించిన సమస్యలను గుర్తించి అఫులోడు చేయాలని ప్రజలను కోరారు. ఒకపుడు రోడ్లపై చెత్త నిండి పోయిన వరంగల్లు మహా నగరం స్మార్టు సిటీగా రూపు దిద్దు కుంటుటోంది. కొద్ది రోజజుల్లో కోట్ల నిదులతో ఆధునిక హంగులతో ఆకర్షనీయంగా రూపుదిద్దుకోబోతుంది. ఈ వేళ ఓ చేదు నిజం వెలుగు చూసింది. మహా నగరంలో ఇరవై రెండువేల గ్రుహాలకు కనీసం మరుగుదొడ్లులేవు. ఈ కుటుంబాల ద్వారా ఆరుబయటే మల,మూత్ర విసర్జన కానిచ్చేస్తున్నారు. అంతే కాకుండా మరో ఇరవై మూడు వేల ఇళ్లలో సెప్టికు ట్యాంకులు లేవు. మరుగు దొడ్ల నుంచి మలినాలను మురుగు కాల్వలోకి వదులుతున్నారు. ఈ విషయం గ్రేటరు పాలక ,అధికార వర్గాలకు తెలుసు . కానీఇంత కాలం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. తాజాగా గ్రేటరు కమీషనరు శ్రుతి ఓజా ఇంటింటా మరుగు దొడ్లు, సెప్టికు ట్యాంకులేని మరుగుదొడ్లపై సర్వే చేయాలని ఆదేశాలు సారీ చేయడంతో ఈ వివరాలన్నీ వెలుగు లోకి వస్తున్నాయి.

తెలంగాణలో పోలీసు రాజ్యం



మేజర్‌న్యూస్– కరీంనగర్:రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరేళ్ల ఘటన బాధితులను మంగళ శారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ జిల్లా జైలుకెళ్లి పరామర్శించారు. ఈ సందర్భ ంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో పోలీసు రాజ్యం నడుస్తుందని అన్నారు. మంత్రి కెటిఆర్ అండదండలతోనే ఇసుక మాఫియా రాజ్యమేలుతుందని, అమాయకులపై తప్పుడు కేసులు పెట్టి చిత్రవధకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై థర్డ్ డిగ్రీ, కరెంట్ షాకులు పెట్టడం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదని, ఓట్లు వేసి గెలిపించింది అమాయకులపై కేసులు పెట్టడానికేనా అని

- మంత్రి అండతో రాజ్యమేలుతున్న ఇసుక మాఫియా
- తప్పుడు కేసులు పెట్టి చిత్రవధకు గురి చేశారు
- ఓట్లు వేసి గెలిపించింది థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికేనా?
- బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్

మంత్రి కెటిఆర్‌ను ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఇంతటి దురాగతం జరగలేదని, పోలీసులు కర్కశంగా వ్యవహరించడం చూస్తుంటే తెలంగాణ ఎటువైపు పయనిస్తుందో అర్థమవుతలేదన్నారు. ఇసుక లారీలపై ఉన్న ప్రేమ పేద ప్రజల ప్రాణాలపై లేదా అని ప్రశ్నించారు. నేరేళ్ల ఘటన బాధితులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాని, సంఘటన బాధ్యులను సస్పెండ్ చేయాలని, బాధితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బిజేపి వారికి అండగా ఉంటుందన్నారు. బాధితులను పరామర్శించినవారిలో బిజేపి నాయకులు డా. విజయేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

2019లో అధికారమే లక్ష్యంగా సన్నాహాలు

2019లో అధికారమే లక్ష్యంగా సన్నాహాలు చేపడుతుందని, అందులో భాగంగానే పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో బిజేపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తెలంగాణలో మూడు రోజుల పాటు పర్యటిస్తారని తెలిపారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు, అభివృద్ధితోపాటు 2019లో అధికారం చేపట్టడంకోసం కావల్సిన వ్యూహాలను వివరిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే దానిపై బిజేపి వివరిస్తారని వెల్లడించారు. గ్రామాస్థాయినుండి జిల్లాస్థాయి వరకు ప్రతి గ్రామంలో బూత్‌స్థాయి లీడర్లను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మోడీ ప్రభుత్వం 2017వ సంవత్సరంలో 40శాతం సంక్షేమ రంగానికి నిధులు కేటాయించిందని, కాని తెలంగాణ ప్రభుత్వం ఆ ఫలాలను పేదలకు అందకుండా అడ్డుకుంటుందని విమర్శించారు. కనీస వేతన చట్టాన్ని రాష్టంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన సలహా మండలి 43 అంశాలపై చేసిన సిఫారసుల్లో ఏ ఒక్కటి ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం కార్మికులపై కెసిఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. మజ్లీస్ పార్టీకి తల వంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అసంఘటిత కార్మికులు, కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, సింగరేణి వారసత్వ ఉద్యోగాలు కెసిఆర్ వివాదస్పద నిర్ణయంతోనే రద్దు అయ్యాయని వివరించారు.

ఈ సమావేశంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కొరివి వేణుగోపాల్, సుజాతారెడ్డి, గాజుల స్వప్న, బేతి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రజారంజక పాలనను చూసి మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామ ఎంపిటిసి జీడి వనిత– సదయ్య, వంద మంది బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ సమక్షంలో బిజేపిలో చేరారు.

3న ఎన్‌టిఆర్ వైద్యసేవా శిబిరం



తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రివారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సంయుక్త సహకారంతో 3వ తేది గురువారం రోజున ఉదయం 9గంటలకు చిత్తూరు జిల్లా, వరదయ్యపాళెం మండలం, కోవాకోళి గ్రామంలోని స్థానిక యం.పి.పి. హైస్కూల్ నందు డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవా శిబిరంను, నిర్వహిస్తున్నట్లు స్విమ్స్‌ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ బి.సి.యం.ప్రసాద్ తెలియచేస్తున్నారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డా॥ఎన్.టి.ఆర్.వైద్యసేవ శిబిరాన్ని, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఏ.) వారి సహకారంతో నిర్వహించబడుతున్నది. గుండెజబ్బులు, గుండె శస్త్రచికిత్సలు, మెదడు, వెన్నముక, నరముల జబ్బులు, ఉదరకోశ వ్యాధులు, మూత్రకోశవ్యాధులు, మూత్రపిండ వ్యాధులు, గర్భకోశవ్యాధులు మరియు క్యాన్సర్ వ్యాధితో బాధపడే వారందరూ ఈ వైద్య శిబిరంలో స్విమ్స్ డాక్టర్లను సంప్రదించవచ్చునన్నారు. ఈ వైద్యశిబిరంలో ఎంపికచేయబడిన రోగులను తదుపరి వైద్యసేవల కోసం స్విమ్స్‌కు రెఫర్ చేసి, అవరసరమైన పేద రోగులకు క్యాంపు నందు స్విమ్స్ తరఫున ఉచితంగా మందులను కూడా అందచేస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా డాక్టర్ బి.సి.యం.ప్రసాద్ కోరారు.

స్టూడెంట్ ఒలింపిక్ క్రీడల్లో స్వర్ణపతకం విజేత

వీర్ల మహేష్‌బాబును అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, సూర్య ప్రధానప్రతినిధి : చిత్తశుద్ధి , కఠోర పరిశ్రమ చేస్తే క్రీడల్లో విజయాలు సాధ్యం అనడానికి వీర్ల మహేష్‌బాబు యాదవ్ ఒక నిదర్శనమని మంత్రి కొల్లురవీంద్ర అన్నారు. జూలై 27 నుండి 30 వరకు శ్రీలంకలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్స్ క్రీడల్లో రాష్ట్ర కీర్తిని ఇనుమడింప చేసిన కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం కూడేరు గ్రామానికి చెందిన వీర్ల మహేష్‌బాబు యాదవ్‌ను రాష్ట్ర క్రీడా శాఖమంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి కొల్లురవీంద్రను మహేష్ బాబు కలిసి గోల్డ్‌మెడల్ పొందిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విద్యతోపాటు యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచు కోవాలన్నారు. దేశ, రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపచేయడంలో క్రీడాకారులు ప్రముఖ భూమికను ప్రదర్శిస్తారన్నారు. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి కృష్ణా జిల్లాలోని మారుమూల గ్రామం అయినప్పటికి అకుంఠిత దీక్ష , క్రీడల పట్ల మక్కువ కలిగిన మహేష్‌బాబు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలోనే 10వ తరగతి వరకు చదివి విద్యతోపాటు క్రీడలలో కూడా తన ప్రతిభను చాటుకున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (మెకానికల్) ఇంజనీరింగ్ అభ్యసిస్తున్న మహేష్‌బాబు విశాఖలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో, నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తద్వారా జూలై 27 నుండి 30 వరకు శ్రీలంకలో జరిగిన స్టూడెంట్ ఒలింపిక్స్‌లో భారతదేశ తరవున పాల్గొన్నారు. ఆ క్రీడలలో డిస్కస్‌త్రో విభాగంలో స్వర్ణపతకం సాధించి రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగురవేసి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభ్యున్నతికి అవిరాళంగా కృషి చేస్తోందని విద్యతో పాటు క్రీడారంగానికి కూడా తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.



వ్యాధి లేకుండా నిర్మూలనే లక్ష్యం

- **ఏపిలో తట్టు- రుబెల్లా టీకా కార్యక్రమం ప్రారంభించిన ఏపి శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు**
- **బిషప్ ఆజరయ్య హైస్కూల్‌లో ప్రారంభించిన ఏపి జల వనరుల శాఖమంత్రి దేవినేని ఉమ**

విజయవాడ, సూర్య ప్రధానప్రతినిధి : 9 నెలల నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలందరికీ తల్లిదండ్రులు తట్టు- రుబెల్లా టీకాను విదిగా వేయించాలని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలువునిచ్చారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తట్టు-రుబెల్లా టీకా కార్యక్రమంలో పాల్గొని చిన్నారు లకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాలను మీ చిన్నారులు చదివే పాఠశాలల్లో లేదా అంగన్వాడీ, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నిర్ణీత సమయం వరకూ వేస్తారని ఈ సదవకాశం చిన్నారుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని పిలువునిచ్చారు. ఈ టీకాల వల్ల చిన్నపిల్లలను న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వంటి ప్రాణాంతక వ్యాదుల నుండి కాపడవచ్చున్నారు. దగ్గడం, తుమ్మడం ద్వారా ఒకరి నుండి మరోకరికి సోకే ఈ వ్యాది వ్యాక్సిన్ ద్వారా దూరంగా ఉండాలని పిలువునిచ్చారు. గర్భంతో ఉన్న మహిళకు రుబెల్లా సోకితే ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుందని కాబట్టి గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని





పిలువునిచ్చారు. ఈ సందర్భంగా హస్పటల్‌లో నూతనంగా కడుతున్న అదనపు అంతస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్‌తో పాటు సత్తెనపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


రాష్ట్రంలో 2020 నాటికి తట్టురుబెల్లా వ్యాధి లేకుండా నిర్మూలన చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు చెప్పారు. మంగళవారం ఉదయం విజయవాడలోని బిషప్ ఆజరయ్య హైస్కూల్‌లో తట్టురుబెల్లా టీకా కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని కోరారు. ఆగస్టు 1 నుండి సెప్టెంబర్ 8వ తేది వరకు ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, టీచింగ్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 2020 వ సంవత్సరం లోవు రాష్ట్రంలో రుబెల్లా వ్యాధి లేకుండా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి అనుగుణంగా ఆధికారులు రుబెల్లా టీకాపై ప్రజలలో అవగాహన కల్పించి 15 సంవత్సరాలలోవు చిన్నపిల్లలందరికి వేయించేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 4,205 పాఠశాలల్లో 3,812 అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు వాక్సినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రుబెల్లా టీకాను ప్రతి చిన్నారికి అందేలాగా ఆధికారులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వేయించాలని కోరారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ నగరంలో 2 లక్షల 9 వేల 628 మంది చిన్నారులకు వాక్సినేషన్ వేసే ఏర్పాట్లు చేశామని, 15 సంవత్సరాలలోవు పిల్లలకు ఈ వ్యాక్సినేషన్ వేయించాలని, ప్రజలకు ఆధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ ఆధికారులు, డాక్టర్లు, నర్సులు పాల్గొన్నారు.

తట్టు – రూబెల్లా టీకా ప్రారంభించిన మంత్రి కె.ఎస్.జవహర్

కొవ్వూరు నియోజకవర్గంలో తట్టు–రూబెల్లా కార్యక్రమాన్ని మంత్రి జవహర్ మంగళవారం ఉదయం ప్రారంభించారు ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ, 9 నెలల నుండి 15 సంవత్స్వరాల మధ్య పిల్లలకు తప్పని సరిగా ఈ టీకా వేయించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1 నుండి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు టీకా కార్యక్రమం జరుగుతుందన్నారు. 2020 లోవు రుబెల్లా వ్యాధి లేకుండా చేయాలనేది తెదేపా ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికి అనుగుణంగా విద్య,వైద్యశాఖ అధికారులు రుబెల్లా టీకాపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రుబెల్లా టీకా ను ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



అభివృద్ధి పనులకు కోడెల శంకుస్థాపన



నరసరావుపేట, సూర్య ప్రధానప్రతినిధి : నరసరావుపేట, సత్తెనపల్లి పట్టణాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద రావు అన్నారు. నరసరావుపేటలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 48 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పట్టణంలోని 32,33,34 వార్డులో నిర్మించవలసిన సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాల్లో నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో గత 60 సంవత్సరాల్లో ఎప్పుడూ జరగని అభివృాఎద్ధి చేసుకున్నా మన్నారు. రెండు నియోజక వర్గాల పరిధిలో ఇప్పటికే అన్ని రోడ్లు సిమెంట్ రోడ్లు వేసుకున్నామని ఇక రానున్న సంవత్సర కాలంలో మిగిలినవి సీసీ రోడ్లు వేసుకుందామన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మున్సిపల్ చైర్మన్, కమిషన్, ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల కోసమే 'ఆదివాసీ ఆరోగ్య'


ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్ బాబు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతి నిధి :గిరిజన పాఠశాలలు, గురు కులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు మెరుగైన వైద్యం, పోషకాహారం అందిస్తామని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. మంగళవారం ఏటీ అగ్రహారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశా లలో 'ఆదివాసీ ఆరోగ్య' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల కోసం ఆదివాసీ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. బాల్యం నుంచే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువు, క్రీడల్లో రాణిస్తారని తెలిపారు. ఆదివాసీ ఆరోగ్య కార్యక్రమంపై పూర్తి వివరాల కోసం 9న సీఎం వెబ్‌సైట్ ప్రారంభించనున్నట్లు మంత్రి నక్కా ఆనందబాబు వెల్లడించారు.

కాలినడక భక్తులకు శ్రీవారి దర్శనానికి సౌకర్యం

తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు



తిరుపతి, మేజర్‌న్యూస్ : కాలినడక భక్తులకు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో టోకెన్లు మంజూరు చేయడం ద్వారా నిర్ణీత కాలంలో సౌకర్య వంతంగా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని, భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని టిటిడి తిరుమల జెఈవో శ్రీ కె.ఎస్. శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో మంగళవారం అధికారులతో జెఈవో వారపు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ ప్రతిరోజూ కాలినడక భక్తులకు అలిపిరి మార్గంలో 14 వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 6 వేల టోకెన్లు కలిపి మొత్తం 20 వేల టోకెన్లు జారీ చేస్తున్నామని తెలిపారు.

ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి పితాని సత్యనారాయణ

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కోటిఇరవై లక్షలమంది పిల్లలకు మిజిక్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఎం.ఆర్ టీకా బృహత్తర కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖమంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. స్థానిక కస్తూరిభా బాలికోన్నత పాఠశాలలో మంగళ వారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎంఆర్ టీకా వేసే కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా నివారించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 1 నుండి సెప్టెంబర్ 8 వరకు ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకే టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. తద్వారా పశ్చిమగోదావరిజిల్లాలో 9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న 8.36 లక్షల మంది పిల్లలందరికీ ఎంఆర్ టీకాను



వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, వినెసర్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, లయన్స్ ఇంటర్‌నేషనల్ సహకారంతో ఈ టీకా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. పోలీయో వ్యాధిని ఏవిధంగా నిరోధించగలిగామో అదేరీతిలో భవిష్యత్తులో తట్టు, రుబెల్లా వ్యాధుల బారిన చిన్నారులు పడకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా॥ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు 8,36,802 మంది పిల్లలకు కచ్చితంగా తట్టు పొంగు నిరోధక ఎంఆర్ టీకాలను అందించాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య, ఐసిడియస్, విద్యాధిశాఖాధికారులపై ఉందన్నారు. జిల్లాలో ఆవయస్సు కలిగిన వారిపేర్లు టెలిఫోన్ నెంబరుతో సహా సమాచారాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే కలెక్టరు మాట్లాడుతూ ఈ టీకా వేయించుకునే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాళీ కడుపుతో ఎంఆర్ టీకాలు వేసుకోకూడదని తప్పనిసరిగా టీకా వేసుకొనే ముందు అల్పాహారం, భోజనం కచ్చితంగా భుజించాలన్నారు. ఈ సందర్భంగా టీకాలు వేయించుకొన్న పిల్లలకు మంత్రి పితాని ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి రాము సూర్యారావు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పలువురు అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



జూపూడి ప్రభాకరరావు

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి : దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రణాళిక బద్ధంగా అమలుచేస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర షెడ్యూలు కులముల ఆర్థిక సేవ సహకార సంస్థ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనం లోని గురజాడ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి చేస్తున్న కృషిని చైర్మన్ ప్రభాకరరావు వివరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద రూ.2,713 కోట్ల బడ్జెట్ కేటాయించి 20 లక్షల దళిత కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు సంకల్పించి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దళిత నిరుద్యోగ యువతి యువకులకు వృాఎత్తి నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా హోటల్ మేనేజ్మెంట్, కంప్యూటర్, మెకానికల్, పారిశ్రామిక, వైద్య రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణను ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 131 మంది నిపుణు లచే నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణను ఇస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి, ఆపై విద్యార్హత కలిగి డ్రైవింగ్‌లో అనుభవం వున్న వారికి ఒక్కొక్కరికి సుమారు రూ.20 లక్షల విలువ కలిగిన ఇన్నోవా వాహనాలను రాష్ట్ర వ్యాప్తంగా 125 మందికి డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున సీఎం నారా చంద్రబాబు చేతులమీదుగా రాష్ట్ర రాజధాని అమరావతిలో పంపిణి చేశామన్నారు. రూ. 100 కోట్ల బడ్జెట్ కేటాయించి స్మృతి వనం ఏర్పాటుతోపాటు 125 అడు గుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్ సి కార్పొరేషన్, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో 500 గ్రామ పంచాయతీలను గుర్తించి ఆ గ్రామాలలో పారిశుధ్య పనుల నిర్వహణకు 42 హార్స్ ఫవర్ గల ట్రాక్టర్లను ఎస్‌సి లబ్దిదారులకు సమకూర్చనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఎస్ సి కార్పొరేషన్‌ను రద్దు చేసే ప్రశక్తే లేదని, ఈ అంశంపై వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.

నిజాయతీ అధికారికి నిలువెత్తు నిదర్శనం నాగేశ్వరరావు

ఉద్యోగ సంఘాల జెఏసి నేత అశోక్‌బాబు

గుంటూరు, మేజర్‌న్యూస్ : డిప్యూటి డైరక్టర్‌గా పనిచేస్తూ ఖజానా శాఖ నందు వివిధ హోదాల్లో పనిచేసి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్య లను పరిష్కరించడంతోపాటు ఖజానా శాఖకు సంబంధించిన నిమయ నిబంధనలపై రూపొందించిన పుస్తకాలను ఎన్‌జీవో హోం గ్రంథాలయానికి అందించిన ఉద్యోగుల మనస్సును చూరగొన్న డిప్యూటీ డైరక్టర్ నందిపాటి నాగేశ్వరరావు ఆదర్శవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఉద్యోగ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్‌బాబు అన్నారు. ట్రెజరి మరియు అకౌంట్స్ శాఖలో డిప్యూటి డైరక్టర్‌గా పనిచేస్తూ పదవీవిరమణ చేసిన నందిపాటి నాగేశ్వరరావుకు ట్రెజరి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం గాంధీనగర్‌లోని ఎన్‌జీవో హోం నందు అభినందన సభను నిర్వహిం చారు. ఉప ఖజానా అధికారి మరియు ఆంధ్రప్రదేశ్ ట్రెజరి సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రాబత్‌మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సభకు హాజరైన అశోక్‌బాబు మాట్లాడుతూ ఖజానా శాఖలో గుంటూరు, ఒంగోలు, కడప, కృష్ణా జిల్లాల్లో పనిచేసి అధికారుల, సిబ్బందితో నాగేశ్వరావు స్నేహ పూర్వకంగా ఉండేవారన్నారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఖజానా కార్యాలయం నుండి చెల్లింపులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఎదురైన వాటిని ఏ హోదాలో ఉన్నప్పటికి స్వయంగా వాటిని నివృత్తి చేసి ఉద్యోగుల మనస్సు లను చూరుగున్న నిజాయితీగల అధికారి నాగేశ్వరరావు అని కొని యాడారు. ఎపి ఎన్‌జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లా డుతూ సర్వీస్ నిబంధనల విషయంలోను, ట్రెజరీ కోడ్ల తదితర పరిపా లన విషయాలలోను రాష్ట్రంలో పేరెన్నికగల అధికారులలో నాగేశ్వరరావు ఒక రని అన్నారు. ఉద్యోగులు ఖజానా శాఖకు సంబంధించిన నియమ నిబంధ నలను ముందుగా తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా చెల్లింపులకు మార్గ సుముఖం చేయలనే ఉద్దేశ్యంతో ఎంతో విలువైన నియమ నిబంధనల నియా మావళిలను మొట్టమొదటిగా జిల్లా ఎన్‌జీవో హోంకు ఉచితంగా అందిం చారన్నారు. డిప్యూటీ డైరక్టర్ గెజిటెడ్ హోదా అయినప్పటికి ఆయన ఎన్‌జీవో హోంను తరచు సందర్శించడం ఎన్‌జీవోలపట్ల ఆయన అభిమానానికి నిదర్శనమన్నారు. అభినందన సభలో ఎన్‌జీవో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ట్రెజరిస్ అండ్ల అకౌంట్స్ శాఖ సి.ఎఫ్. ఎస్.ఎస్ విభాగం జాయిం ట్ డైరక్టర్ ఎ. శివప్రసాద్, డిప్యూటి డైరక్టర్ జి.లలిత, వి. నాగమహేష్ ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ నాయకులు ఎండి ఇక్బాల్, బి.ఆనంద్, డి. సత్యనారా యణరెడ్డి,



కోనేరు రవి, పెన్షనర్ల సంఘం నాయ కులు సోమేశ్వరరావు, కె.దాళినాయుడు, వెంకటేశ్వరరావు, ట్రెజరి అసోసి యేషన్ గుంటూరు, తూర్పు గోదావరి జిల్లాల అధ్యక్షులు యస్.శ్రీనివాస్, పి. శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మొక్కలతోనే ప్రకృతి సురక్షితం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతీ విద్యార్ధి పర్యావరణ ప్రేమికులై మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవ రావు సతీమణి, ఆర్యవైశ్య మహిళా రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు లక్ష్మీ పద్మావతి, కోడలు లక్ష్మీ సృతి పిలుపునిచ్చారు. 'వనం–మనం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లక్ష్మీ పద్మావతితోపాటు కోడలు సృతి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్ధులకు స్వయంగా ముద్రించిన నోట్ బుక్స్‌ను అందజేశారు. సుమారు 600 మందికి శిద్దా లక్ష్మీపద్మావతి, సృతి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కలుషితమైపోతున్న ప్రకృతిని కాపాడుకోవాలంటే మొక్కలతోనే సాధ్యపడుతోందన్నారు. ప్రతీ విద్యార్ధి ప్రకృతి ప్రేమికుడై విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యతలు కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చుండు దేవదాసు, కొటారి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల తొలగింపు సరైనదే

ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు కుటుంబరావు


అమరావతి, సూర్యప్రధానప్రతినిధి : బెల్టు షావులు తొలగింపుపై ప్రజల నిర్ణయానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని సర్వే ద్వారా ప్రజలు హర్షం వ్యక్తం చేసిన్నట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు కుటుంబరావు తెలిపారు. మంగళవారం విజయవాడ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు కుటుంబరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆస్తవ్యస్థ విధానాలతో గ్రామాలలో విచ్చలవిడిగా ఏర్పాటు చేయబడ్డ బెల్టు షావులను తొలగించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల కోరిక మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆ చర్యలపై రియల్‌టైమ్ గవర్నెస్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలే ముందు కాల్ సెంటర్ ద్వారా చేపట్టిన సర్వేలో 3,39,368 మందికి కాల్ చేయగా అందులో 1,84,490 మంది తమ అభిప్రాయాలు వెల్లడించారన్నారు. ఈ కాల్ సెంటర్ ద్వారా చేసిన సర్వేలో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ప్రజలు పూర్తి మద్దతు తెలియజేశారు. మద్యం అమ్మకాల నియన్త్రణ, బెల్టు షావుల తొలగింపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు క్రింది స్థాయి వరకు తూచా తప్పకుండా అమలవుతున్నాయని, ఈ సర్వేలో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, చంద్రన్న భీమా, రేషన్ సరుకులపై కూడా ప్రజల నుంచి ఫీడ్ల బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం విధానం బాగుందని మెజారిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. బెల్టు షావుల మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని 98 శాతం మంది ప్రజలు అభిప్రాయ పడ్డారన్నారు. మీ చుట్టుప్రక్కల ఎవరైనా బెల్టు షావులను ఆక్రమంగా నడువుతున్నారా అన్న



ప్రశ్నకు నడపడం లేదని 81 శాతం మంది పేర్కొన్నారని తెలిపారు. మద్యం అమ్మకాలను రాత్రి 11 గంటల నుంచి 10 గంటలకే కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమేనని 85 శాతం మంది తెలియజేశారన్నారు. నివాస ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలు తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు బాగున్నాయని 91 శాతం మంది ప్రజలు తెలియజేశారన్నారు. ఇంకా ఎకడైనా బెల్టు షావులు ఉంటే ప్రజలే ముందు కాల్ సెంటర్ 1100 కు కాల్ చేయవచ్చని సూచించారు. కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేసిన తరువాత ఆ ఫిర్యాదుపై తగిన చర్యతో పాటు పరిష్కారమైన విధానం పై సంబంధిత వ్యక్తికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలే ముందు ద్వారా మంచైనా, చెడైనా ప్రజలకు వివరించాలన్న ఉద్దేశ్యంతో ఈ చర్యలు తీసుకుంట్నుట్లు తెలియజేశారు.

బాబుతో నడిచి పరపతి కోల్పోకండి

జనసేన నేత పవన్‌కళ్యాణ్‌కు ముద్రగడ లేఖ



కాకినాడ, సూర్య ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి నడవడం ద్వారా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పరపతి కోల్పోయే పరిస్థితి ఉంటుందని కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఓ లేఖ రాశారు. విజయభాస్కర్‌రెడ్డి కాపులను బిసిల్లో చేరుస్తూ ఇచ్చిన జీవో నంబరు 30, దీనిని కొట్టేశారంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్న అంశాలను ప్రస్తావించారు. ఈ జీవో సక్రమంగానే వుందని, 1995 ఏప్రిల్ 7న ఓ ప్రముఖ పత్రికలో వచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు గత సంవత్సరం ఫిబ్రవరి 8న 7 నెలల్లో అంటే 2016 ఆగస్టు లోగా కమీషన్ రిపోర్టు రప్పించుకొని తీర్మానం చేసి కేంద్రానికి 9వ షెడ్యూల్‌లో పెట్టమని పంపుతామని ఇచ్చిన హామీ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వీరి మాటలు వినడానికి తమ జాతికి సిగ్గేస్తుందని, ఈ వాస్తవాలన్నీ తెలియజేసేందుకు అప్పటి పేపర్ కటింగులు కూడా పంపుతున్నట్టు ముద్రగడ పేర్కొన్నారు.

ఇదిలా వుండగా ఆకలి కేకలు పేరుతో కంచాలపై గరిటెలతో కొడుతూ నిర్వహించే ఆందోళన కార్యక్రమాలు, ముద్రగడ గృహ నిర్బంధానికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు జిల్లా వ్యాప్తంగా కొనసాగాయి. కిర్లంపూడిలో ముద్రగడ గృహం వద్ద కంచాలతో గరిటెలు కొట్టే కార్యక్రమంలో ముద్రగడ సతీమణి పద్మావతితోపాటు కాపు జెఏసి కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంతం నానాజీ, కాపు జెఏసి నాయకులు ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





పెడిక్యూర్‌తో పాదాలకు అందం

ఉదయం

నుంచి సాయంత్రం వరకు ఎంతో దూరం నడుస్తుంటాం. దాంతో పాదాలు ఎంతో అలసి పోతుంటాయి. అంతేకాకుండా కొంతమందికి పాదాలు పగిలి నలుగురిలో కలిసినప్పుడు ఆ పాదాలను దాచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాకాకుండా వాటిపై కొంచెం శద్ధతీసుకుంటే ఎంతో అందంగా తయారవుతాయి. అప్పుడు ఇతరుల ముందు పాదాలను దాచుకునే దుస్థితి రాదు. మీ పాదాలను అందంగా మలుచుకునేందుకు కొన్ని చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం...అందమంటే ముఖము చక్కగా ఉంటే చాలదు.

పాదాలను కూడా అందంగా ఉండాలని కోరుకుంటు న్నారు నేటి ఆధునిక యువతులు. వీరి అభిలాషకు తోడుగా నగరాలలో అనేక పెడిక్యూర్ సెంటర్లు వెలిశాయి. కానీ, ఇంట్లోనే ఉండి కొన్ని చిట్కాలను పాటిస్తే సెంటర్లకు పోకుండా మనమే మన పాదాలను అందంగా చేసుకోవచ్చు.

కాలంతో పనిలేదు...

పాదాలను ఎండాకాలంలోనే సంరక్షించుకోవాలనే రూలేం లేదు. అన్ని కాలాల్లోనూ శ్రద్ధతీసుకున్నప్పుడే అవి అందంగా తయారవుతాయి. అందుకోసం ఇంట్లోనే తయారు చేసుకునే పదార్థాలతోపాటు, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వారానికి ఒక అరగంట సమయం మీ పాదాలకోసం కేటాయిస్తేచాలు అందమైనా పాదాలు మీసొంతం. రోజుకు కొన్ని నిమిషాలు మీ పాదాలపై మీ దృష్టి సారించాలి.

స్మూత్‌గా తయారవుతుంది...

ఒక ప్లాస్టిక్ బౌల్‌లో గోరువెచ్చని నీటిలో సాఫ్ట్‌నెస్ కోసం కొన్ని చుక్కల 'చామోమైల్' వేయాలి. తరువాత పాదాలను అందులో పదినిమిషాల పాటు అందులో ఉంచాలి. తరువాత తీసి టవల్‌తో తుడిచేస్తేచాలు మీ పాదాలు ఎంతో నునుపుగా తయారవుతాయి. ప్యూమిక్ స్టోన్‌ను నీటిలో ఒక నిమిషం పాటు ఉంచి ఆ రాయితో పాదాల చర్మాన్ని సున్నితంగా రుద్దాలి. అప్పుడు చర్మంపై ఉండే మృతకణాలు చనిపోయి సాఫ్ట్ అండ్ స్మూత్‌గా తయారవుతాయి. మాయిశ్చరైజింగ్‌క్రీమ్‌గానీ, ఆయిల్‌తో గానీ మీ పాదాలన మర్థనా చేసుకుంటే మీ పాదాలకు విశ్రాంతి కలుగుతుంది. అంతేకాకుండా తిరిగి ఉత్తేజంగా తయారవుతుంది.

అపుడే అందం వస్తుంది...

మీరు కాలిగోళ్లకు పాలిష్ వేయాలను కున్నప్పుడు ముందుగా గోరును శుభ్రపరుచుకోవాలి. ఇందుకోసం నెయిల్‌పాలిష్ రియూవర్‌ను ఉపయోగించవచ్చు. రిమూవర్‌ను ఉపయోగించిన తరువాత టవల్‌తో పూర్తిగా శుభ్రపరిచిన తరువాతే పాలిష్ వేసుకోవాలి. అప్పుడే అందం వస్తుంది. పాలిష్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ చర్మానికి తాకకుండా చూసుకోవాలి. లేదంటే ఎంతో కష్టపడి వేసుకున్నా అందంగా కనిపించదు. ఈ విషయ గుర్తించుకోవాలి. ఎందుకంటే చాలా మంది నెయిల్ పాలిష్ వేసుకుంటే చుట్టుపక్కల చర్మానికి కూడా పెయింట్ అయివుంటుంది. నెయిల్ పాలిష్‌ను రిమూవ్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా చేయాలి. ఇలా వారానికి ఒక సారి మీపాదాలపై శ్రద్ధుఉంచితే అందమైన పాదాలు మీ సొంతం అవుతుంది.





మనసున ఉన్నది

ఆందోళనకు ఆమడదూరంలో ఉండాలనుకుంటాం కానీ అది సాధ్యమవ్వదు. ఎప్పుడూ ఏదో ఒక సమస్యతో సతమతమయ్యే వారు అనేకం. సమస్యను ఎవరితోనైనా చెప్పుకోవాలంటే భయం, బిడియం ఆవహించేస్తాయి. బయిటికి చెప్పలేక దాచుకోలేక మదనపడే సమస్యలన్నింటినీ పేపరు మీద పెడితే ఆ ఒత్తిడంతా ఎగిరిపోతుంది.

సమస్య చిన్నదైనా పెద్దదైనా అది మనసును బాధపెడుతుంది. కొన్ని చెప్పుకునే సమస్యలు ఉంటే మరికొన్ని చెప్పుకోలేని సమస్య లుంటాయి. ఈ కష్టాలన్నీ తీరాలంటే సమస్యని పేపర్ మీద ఉంచండి చాలు అంటున్నారు నిపుణులు. బాధ కలిగినప్పుడు కన్నీ ళ్లు ఓదార్పునిచ్చినా అవి కాసేపు మాత్రమే ఉపశమనాన్ని కలిగి స్తాయి. కాసేపటికి తేరుకున్నాక తిరిగి బాధ మనసుని తొలిచి వేస్తూనే ఉంటుంది.

రాస్తేనే మేలు

చాలా కొద్దిమందికి మాత్రమే డైరీ రాసే అలవాటుంటుంది. డైరీ రాయని వారి కన్నా రాసే వారిలో మాససిక సమస్యలు తక్కువగా ఉంటాయని సర్వేలు చెబుతున్నాయి. మనం రోజూ చేసేపనులను డైరీలో పొందుపర్చుకోవాల్సిన అవసరం లేదు. కేవలం ముఖ్య మైన అంశాలను రాసుకుంటే చాలు రాసినంత తేలికగా బాధ మాయవవుతుంది.



ఒత్తిడి పడకుండా

ఇలా మనసులోనే బాధపడితే ఆ ఒత్తిడి నేరుగా జీర్ణక్రియమీద పడుతుంది. తద్వారా జీర్ణసంబంధిత సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. బాగా ఒత్తిడికి గురైనప్పుడు కొన్నిసార్లు మనం ఇలాంటి సమస్యలు గమనిస్తూనే ఉంటాం. కాబట్టి వీటన్నింటినీ తరిమి కొట్టాలంటే నలుగురికీ చెప్పుకోనవరం లేకుండానే పేపర్‌మీద రాస్తే చాలు.

మనసునుండి పేపర్ మీదకు

బాధలో వచ్చే ఎలాంటి విషయాన్నైనా అమరికలు లేకుండా రాస్తేనే మనసుకు ప్రశాంతత లభిస్తుంది. రాసిందాన్ని ఎవరికీ చూపించ నవరసం లేదు కనుక స్వేచ్ఛగా మీ బాధను మీకే చెప్పుకోండి. సమస్యను మనసులోంచి పేపర్‌మీదకు పంపించిన తరువాత ఎంతటి ఉపశమనాన్ని పొందుతారో మీకే అర్థమవుతుంది.

ఎప్పుడైనా

కోరుకున్న గమ్యాన్ని చేరుకోలేనప్పుడు, ఎవరైనా మోసగించినా, ప్రమోషన్ పెరగకపోయినా, దగ్గరివాళ్లు దూరమైనా ఇలా మనసును బాధపెట్టే ఎలాంటి అంశాలయినా ఈ మంత్రం ఉపశమనాన్ని ఇస్తుంది. మీరు అనుకున్నది పొరపాటు అయినా ఆ విషయం మీ మనసుకు కాస్త ఆలస్యంగానైనా తెలుస్తుంది. బాధని మరొకరితో పంచుకుంటున్నప్పుడు వాదనలు జరిగే అవకాశం ఉంటుంది. రాసుకుంటున్నప్పుడు ఎలాంటి వాదనలు ఉండవు. కాబట్టి హాయిగా రాయడం అలవాటు చేసుకోండి.

పెద్దలకే కాదు

బాధ అనేది ఎవరికైనా ఉంటుంది. పెద్దవాళ్లకు మాత్రమే బాధలుంటాయనుకోవడం పొరపాటే. వయ సుతో సంబంధం లేకుండా ఎవరైనా సరే బాధలో ఉన్న ప్పుడు తమ భావాలని రాసుకో వచ్చు. ఇలా రాసుకోవడం వల్ల మీలోని బలహీ నతలు, బలాలు, జయా లు, అపజయాలన్నీ బయటపడ తాయి. దీని వల్ల మీకు సాధామ సాధ్యమ య్యే విషయాల పైన స్పష్టమైన అవ గాహన పెరుగు తుం ది. తద్వారా లోపాలను సరిచేసుకుం టే విజ యానికి చేరువవుతారు కూడా.

ప్రతిరోజూ...

సమస్య వచ్చిన ప్పుడు రాయడం వేరు. కానీ మామూ లు స్థితిలో ఉన్న ప్పుడు ఒక పద్ధతి ప్రకారమే రాయాలి.

హాయిగా నిదురపో..


నిద్ర మనలోని చికాకులన్నింటినీ తరిమేసే అద్భుత ఔషధం. కానీ కొందరు నిద్రలేమితో సతమతమవుతుంటారు. సాధారణంగా ప్రతీవ్యక్తికీ ఆరునుండి ఎనిమిది గంటల నిద్ర అవసరం. అయితే స్త్రీలకు మరోగంట అదనంగా నిద్ర అవసరం. ఇది పరిశోధనల్లో తేలిన అంశం. ఆడవారికి శ్రమతో పాటు ఆందోళనా అధికంగానే ఉంటుంది. కాబట్టి కాస్త ఎక్కువ నిద్రే అవసరం. వీరు నిద్రపోయే సమయంలో కనీసం పదిహేను నిమిషాలు తగ్గినా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సివస్తుంది. అదే గంటల తరబడి నిద్రని వాయిదా వేస్తూ పోతే ఒత్తిడి ఎక్కువవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

నిద్రలేమితో బాధపడేవారు కొన్ని చిట్కాలను పాటిస్తే నిద్రరాకపోవడమన్న సమస్య ఉండదు. నిద్రలేమి వల్ల ఊబకాయం వచ్చే అవకాశాలు ఉంటాయి.

- పడుకునే సమయంలో కాఫీ, టీ సేవించ కూడదు. ఒకసారి టీ తాగితే దాని ప్రభావం మూడు గంటల వరకు ఉంటుంది. వాటిలో ఉండే కొన్ని రకాల పదార్థాలు సరైన నిద్రకు భంగం కలిగిస్తాయి.
- మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.
- ప్రతిరోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది.ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.
- భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం సరైన పద్ధతి కాదు. దానివల్ల తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక భోజనం చేసిన తర్వాత కొంతసమయం నడవడం వంటివి చేస్తే ఆరోగ్యానికి మంచిది.
- భోజనవేళలను సరిగా పాటించాలి. లేకపోతే దీనివల్ల ఆజీర్ణం వంటి సమస్యలు తలెత్తి నిద్రమీద దాని ప్రభావం చూపుతుంది. అందుకే సమయానుకూలంగా భోజనం చేయడం ద్వారా నిద్రలేమిని కొంత వరకు అరికట్టవచ్చు.
- ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసు కోవాలి.దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.



కమలా 'ఫలం'



కమలా పండు చూడటానికే కాదు తినడానికీ బాగుంటుంది. దీనిలో ఎన్నో విటమిన్లు దాగున్నా సి విటమిన్ మరింత పుష్కలంగా ఉంటుంది. సత్వర ఉత్సాహాన్ని ఇచ్చే కమలా పండు చర్మసంరక్షణకూ ఉపయోగపడుతుంది.

- కమలాపండు తొనలతో చర్మం మీద మృదువుగా రుద్దుకొని కాసేపాగి గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే బ్యాక్టీరియా మొత్తం నశిస్తుంది.
- ఈ పండులో బీటాకెరోటిన్ అత్యధికంగా ఉంటుంది.
- ఫోలిక్ యాసిడ్ శాతం కూడా ఎక్కువే కాబట్టి దీనిని ఎక్కువగా తీసుకుంటే మెదడు సమర్ధవంతంగా పనిచేస్తుంది.
- ఇందులో ఉండే మెగ్నీషియమ్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది.
- కాల్షియం దంతాలు, ఎముకలను పటిష్టంగా ఉంచడానికి దోహదం చేస్తుంది.
- కమలా పండులోని ఫైబర్ శరీరంలోని కొవ్వుశాతాన్ని తగ్గిస్తుంది.



సెప్టెంబర్ 1న పైసావసూల్

విలన్స్‌కు 101 ఫీవర్... ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్... స్టంపర్ ఈజ్ సింప్లీ సూపర్... సోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కడ చూసిన ఇదే డిస్కషన్ .

నట సింహం వేట ఎలా ఉండబోతుందనేది దర్శకుడు పూరి జగన్నాథ్ స్టంపర్ అనే చిన్న శాంపిల్ తో చూపించారు. నందమూరి బాలకృష్ణ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ నిర్మిస్తున్న సినిమా పైసా వసూల్. ఇటీవల విడుదలైన ఈ సినిమా స్టంపర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. అభిమానులయితే ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ సంతోషంలో వారికి ఇంకో శుభవార్త. పైసా వసూల్‌ను సెప్టెంబర్ 1న విడుదల చేస్తున్నట్టు నిర్మాత వి. ఆనందప్రసాద్ ప్రకటించారు. ఈ సినిమా చిత్రీకరణ, డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు తుదిదశకు చేరుకున్నాయి. అనూప్ రూబెన్స్ సంగీతమందించిన పాటల్ని అతి త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు పూరి జగన్నాథ్ మాట్లాడుతూ నందమూరి అభిమానులు కోరుకునే అంశాలన్నీ సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. బాలకృష్ణగారు ఫుల్ ఎనర్జిటిక్ పాత్రలో ఇరగదీసి నటించారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లను ఆయన డూప్ లేకుండా చేశారు. ఇప్పటివరకు ఆయన్ను చూడని విధంగా, ఓ కొత్త పాత్రలో ఇందులో చూస్తారు. తొలిసారి బాలకృష్ణగారితో పని చేస్తున్నందుకు గర్వంగానూ, ఆనందంగానూ ఉంది. మా నిర్మాత ఆనందప్రసాద్‌గారు ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా సినిమా బాగా రావడానికి కృషి చేశారు అన్నారు.

నిర్మాత వి. ఆనందప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పైసా వసూల్ స్టంపర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. తమ్ముడూ... నేను జంగిల్ బుక్ సినిమా చూడలె . కాని అందులో పులి నాలాగే ఉంటుందని చాలామంది చెప్పారు. అది నిజమో కాదో మీరే చెప్పాలి, మందేసిన మదపుటేనుగునిరా! క్రష్ ఎవ్రీవన్ డైలాగులు అభిమానులను అలరిస్తున్నాయి. సినిమా కూడా ఇదే రేంజ్‌లో ఉంటుంది. సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. బాలకృష్ణగారి ఇమేజ్‌కి, కథకు తగ్గ పాటలను అందించారు అనూప్ రూబెన్స్ . త్వరలో ఆడియో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.

శ్రీయ, ముస్కాన్, కైరా దత్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్‌హాలీవుడ్ నటుడు కబీర్ బేడి ప్రత్యేక పాత్ర పోషించారు. ఇంకా అలీ, పృథ్వీ, పవిత్రా లోకేష్, విక్రమ్ జిత్ తదితరులు నటించిన ఈ సినిమాకు సంగీతం: అనూప్ రూబెన్స్.



ఆగస్ట్ 2న మహేష్ స్పైడర్ ఫస్ట్ సాంగ్ రిలీజ్

సూపర్‌స్టార్ మహేష్ హీరోగా ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్. సినిమా ఎల్ ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాల పై ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పైడర్'. తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది. కాగా, ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సాంగ్ 'బూమ్ బూమ్' ఆగస్ట్ 2న విడుదల చేస్తున్నారు. ఆగస్ట్ 9న సూపర్‌స్టార్ మహేష్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ టీజర్‌ను రిలీజ్ చేస్తారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి దసరా కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

సూపర్‌స్టార్ మహేష్, రకుల్‌ప్రీత్ సింగ్, ఎస్.జె.సూర్య తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేరిస్ జయరాజ్, సినిమాటోగ్రఫీ: సంతోష్ శివన్ ఎఎస్‌సి.ఐఎస్‌సి, ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రూపిన్ సుచక్, ఫైట్స్: పీటర్ హెయిన్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాత: ఎన్.వి.ప్రసాద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎ.ఆర్.మురుగదాస్.

- ఆగస్ట్ 9న సూపర్‌స్టార్ మహేష్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ టీజర్‌ను రిలీజ్ చేస్తారు.
- తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది. కాగా, ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ సాంగ్ 'బూమ్ బూమ్' ఆగస్ట్ 2న విడుదల చేస్తున్నారు.



జయజానకినాయక ఆడియో విడుదల

బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'జయజానకినాయక'. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుద్ల కార్యక్రమం ఇటీవల హైదరాబా ద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో వి.వి.వినాయక్, బోయపాటి శ్రీను,జగపతిబాబు, మిర్యాల రవీందర్ రెడ్డి, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్ ప్రీత్ సింగ్, శరత్‌కుమార్, వాణీ విశ్వనాథ్, రైటర్రత్నం, సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ, దేవిశ్రీప్రసాద్, సాహిసురేష్, ప్రేమ్ రక్షిత్, కోటగిరి వెంకటేశ్వర రావు, తరుణ్ అరోరా తదితరులు పాల్గొన్నారు. బిగ్ సీడీని, ఆడియో సీడీలను వి.వి.వినాయక్ విడుదల చేశారు. తొలి ఆడియో సీడీని బోయపాటి శ్రీను అందుకున్నారు. ఈ సందర్భంగా...

జగపతిబాబు మాట్లాడుతూ –"సినిమాలో నటించే వారికి ప్రతిరోజూ బోయపాటి ఓ హెడ్ మాస్టార్‌లా ఏ టాస్క్ చేయాలో చెప్పేవారు. తన కెరీర్‌లో ఇది మరోలెజెండ్ అవుతుంది. డిఫరెంట్ స్క్రిప్ట్. చాలా బాగా హ్యాండిల్ చేశాడు. హ్యాట్సాఫ్ టు శ్రీను. డబ్బింగ్ విషయంలో కూడా శ్రీను చాలా కేర్ తీసుకున్నాడు. దేవిశ్రీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. రిషి పంజా బీగారి సినిమాటోగ్రఫీ ఎక్సలెంట్. ఈ సినిమాతో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ అనే స్టార్ పుట్టాడు. సాయిశ్రీనివాస్ చాలా మంచి ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. రకుల్ చాలా బాగా యాక్ట్ చేసింది. రవీందర్‌రెడ్డిగారు ఓ కాన్ఫిడెన్స్‌తో సినిమాను పూర్తి చేశారు" అన్నారు.

రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ – "జానకి పాత్రను నాకు ఇచ్చిన బోయపాటిగారికి థాంక్స్. చాలా కొత్తగా ఉంటుంది. మంచి ఎమోషన్స్ ఉండే క్యారెక్టర్. నా పై నమ్మకం పెట్టారు. సరైనోడు తర్వాత జయ జానకి నాయక బోయాపాటిగారితో పనిచేసే అవకాశం వచ్చింది. బెల్లంకొండ శ్రీనివాస్ చాలా హార్డ్ వర్క్ చేశాడు.



కృతి ఫ్యాన్స్ మండిపడుతున్నారు

బాలీవుడ్ హీరోయిన్, మహేష్ బాబు నేనొక్కడినే స్టార్ కృతిసనన్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియా మారుమ్రోగిపోతోంది. బాలీవుడ్‌లో పెద్ద పెద్ద అవకాశాలు లేకపోయినా.. దొరికిన అవకాశాలు చేసుకుంటూ పోతున్న కృతిసనన్ పై పలు హిందీ టివి సీరియల్స్, సినిమాల్లో నటించిన భైరవి గోస్వామి అనే నటి ఘాటుగా విమర్శలు చేసింది. ప్రస్తుతం కృతి సనన్ అర్జున్ కపూర్ ముబారకన్ సినిమాలో ఓ ఐటమ్ పాటకు డ్యాన్స్ వేసింది. ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వేళ..కృతిపై భైరవ్ గోస్వామి సంచలన వ్యాఖ్యలు చేసింది. రాబ్తా సినిమా ఫ్లాప్ కావడంతో కృతి బాగా డిస్టబ్ అయినట్లు కనిపిస్తోందని కేఆర్కే చేసిన ట్వీట్‌కు రీ ట్వీట్ చేస్తూ.. అవును ఆమెకు పిచ్చెక్కినట్లుంది. అలానే ప్రవర్తిస్తోంది. ఇంతకీ కృతి హీరోయిన్ ఎలా అయ్యిందో అర్థం కావట్లేదని భైరవి గోస్వామి విమర్శించింది. కృతి సనన్ కంటే కాలేజీల్లో చదివే విద్యార్థినులు అందంగా ఉంటారని కామెంట్ చేసింది. దీనిపై కృతిసనన్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. కృతిని విమర్శించే ముందు తనేంటో తెలుసుకోవాలని కామెంట్లు చేశారు. సినిమాల్లో అవకాశాలు లేక సీరియల్స్‌లో నటిస్తున్న భైరవి.. ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా పాపులర్ కావాలని ప్రయత్నిస్తుందని ఫ్యాన్స్ తిట్టిపోస్తున్నారు.



ఇది నా తరహా కథ కాదు - సుకుమార్

సుకుమార్ రైటింగ్స్, బి.టి.ఆర్.ఎన్. క్రియేషన్స్, ప్లేబ్యాక్ పిక్చర్స్ పతాకాల పై ప్రముఖ దర్శకుడు సుకుమార్ సమర్పణలో అశోక్, ఈషా జంటగా జక్కా హరిప్రసాద్ దర్శకత్వంలో బి.ఎన్. సి.ఎస్.పి. విజయకుమార్, థామస్‌రెడ్డి అదూరి, రవిచంద్రసట్టి నిర్మిస్తున్న డిఫరెంట్ లవ్‌స్టోరీ 'దర్శకుడు'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్ట్ 4న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర సమర్పకుడు సుకుమా ర్‌తో జరిపిన ఇంటర్వ్యూ..

దర్శకుడు ఔట్‌పుట్... చూశాను. చాలా బాగుంది. ఇది నేను ఓ ప్రొడ్యూసర్‌గా చెప్పడం లేదు. ప్రేక్షకుడిగా చెప్తు న్నాను. కొన్నిసార్లు సినిమా చూస్తున్న ప్పుడే తెలిసిపోతుంది.

సుకుమార్ స్టైల్... ఇది నా తరహా కథ కాదు. అందుకే నాకు బాగా నచ్చిందేమో. అశోక్‌కి బాగా తెలిసిన డైరెక్టర్‌ని నేనే కాబట్టి నా బాడీ లాంగ్వేజ్ అలా వచ్చేసిందేమో. ఇందులో అతను చేసింది డైరెక్టర్ క్యారెక్టర్. చాలా కాలంగా నా పక్కనే వున్నాడు కాబట్టి నా బిహేవియర్ కాస్త వచ్చి వుంటుంది.

అశోక్‌ని వద్దన్నారా... నేనంటే చిన్నప్పటి నుంచి డైరెక్టర్ అవ్వాలని ప్యాషన్‌తో వచ్చిన వాడిని. అశోక్ నన్ను చూసిన ఇన్‌స్పైర్ అయి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేస్తానని వచ్చాడు. నేను వద్దని చెప్పాను. అయితే చిన్నప్పటి నుంచి కథలు, కవితలు రాసేవాడు. డైరెక్షన్ జాబ్ అంత ఈజీ కాదని వద్దన్నాను. దానికి వాడికి కోపం వచ్చింది. 100 పర్సెంట్‌లవ్ చిత్రంలో అతన్ని తీసుకునే ఛాన్స్ వుంది. కానీ, నేను తీసుకోలేదు. 1 నేనొక్కడినేకి మళ్ళీ వచ్చి అడిగాడు. ఈ సిని మాకి నేను ఒక కథ అనుకుంటున్నాను. దానికి నీ వెర్షన్ రాసివ్వమని చెప్పాను. చాలా బాగా రాశాడు. బాగా రాయగలుగుతున్నాడని డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోకి తీసుకున్నాను.

హీరోగా అతన్నే అనుకోవం... కథ చాలా బాగుంది. ఎవరైనా మార్కెట్ వున్న హీరోతో చేస్తే బాగుంటుంది అని కాదు, కొత్తవాళ్ళయితే వర్కవుట్ అవుతుంది. అశోక్‌ని పెట్టి తీస్తానన్నాడు. అతనితో ఎలా చేయించుకోవాలో నాకు తెలుసు అన్నాడు. వర్క్‌షాప్స్ పెట్టి అతనితో చేయించాడు. బాగా పెర్‌ఫార్మ్ చేశాడు. అప్పుడు నమ్మకం కలిగి తీసుకున్నాం.

అశోక్ నటనలో నచ్చింది... సీరియస్ ఎమోషన్స్ బాగా చేశాడు. చాలా ఎక్స్‌పీరియన్స్ వున్న ఆర్టిస్టులా పెర్‌ఫార్మ్ చేశాడు. రియల్ ఎక్స్‌ప్రెషన్స్ అతని ఫేస్‌లో కనిపించాయి. కోపం అంటే నిజమైన కోపం, బాధ అంటే నిజమైన బాధ.. ఇలా అన్నీ రియల్‌గా అనిపించాయి.

సినిమా చూస్తున్నప్పుడు ఫీలింగ్... అలాంటిదేమీ లేదు. ఎందుకంటే ఇది నా కథ కాదు. ఒక దర్శకుడికి, ఒక కాస్ట్యూమ్ డిజైనర్‌కి మధ్య నడిచే ప్రేమకథ. ఒక డైరెక్టర్‌గా చెప్పాలంటే వాడికి ఎక్కువ తెలిసిన డైరెక్టర్‌ని నేనే. సెట్‌లో ఒక్కోసారి నా బిహేవియర్ చూసి కొన్ని సీన్స్‌లో అలా చేసి వుండొచ్చు.

అశోక్ హీరోగా చేశాడు. డైరెక్షన్ అవకాశం... చేతిలో నైపుణ్యం వుంటే దానితో ఎలాగైనా బ్రతికేయొచ్చు. ఈ సినిమా హిట్ అవ్వడాన్ని బట్టి అశోక్ ఫ్యూచర్ వుంటుంది. ఈ సినిమా సూపర్‌హిట్ అయితే తనకి రెండు, మూడు ఛాన్సులు వస్తాయి. హీరోగా కంటిన్యూ అయిపోవచ్చు. అలా కాని పక్షంలో చేతిలో విద్య వుంది. డైరెక్టర్ అవుతాడు. అది అతని చాయిస్.

రంగస్థలం ఎంతవరకు 1985 అని ప్రత్యేకించి టైటిల్‌లో చెప్పడానికి కారణం... 50 శాతం పూర్తయింది. సంక్రాంతికి రిలీజ్ అవుతుంది. ఇక 1985 అని స్పెసిఫిక్‌గా చెప్పడానికి రీజన్ ఏమిటంటే కథపరంగా ఆ సంవత్సరానికి వెళ్ళాల్సి వచ్చింది. అలా చేస్తే ఆ కథ వర్కవుట్ అవుతుంది. అప్పట్లో మొబైల్ ఫోన్స్ లేవు అనే లాజిక్ వుంది కదా.



ఈనెల 4న విడుదలవుతున్న ఇదేం దెయ్యం

ఏ.వి రమణమూర్తి సమర్పణలో చిన్మయనంద ఫిలిమ్స్ పతాకంపై ఎస్. సరిత నిర్మిస్తోన్న చిత్రం 'ఇదేం దెయ్యం'. శ్రీనాథ్ మాగంటి హీరోగా పరిచయం అవుతున్నాడు. సాక్షికక్కర్ , రచన స్మిత, రుచి పాండే నాయికులు. రచ్చరవి, కిరాక్ ఆర్.పి కీలక పాత్రధారులు. వి. రవివర్మ దర్శకత్వం వహించగా, బాలు స్వామి సంగీతం అందించారు. అన్ని పనులు పూర్తిచేసుకుని ఈనెల 4న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా చిత్ర హీరో మాగంటి శ్రీనాద్ మాట్లాడుతూ, ' హాస్యానికి పెద్ద పీట వేస్తూ తెరకెక్కించిన సినిమా ఇది. భయపడే సన్నివేశాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. సినిమా కోసం చాలా కష్టపడ్డాం. కానీ ఆ కష్టాలు థియేటర్‌కు వచ్చిన ఆడియన్స్‌ను నవ్విస్తాయి. ముఖ్యంగా రచ్చరవి, ఆర్ పి తో నా కాంబినేషన్ సీన్స్ బాగుంటాయి. సినిమా బాగా వచ్చింది. ఈ నెల 4న సినిమా రిలీజ్ అవుతుంది. తెలుగు ప్రేక్షులంతా మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాం' అని అన్నారు.

చిత్ర దర్శకుడు రవి వర్మ మాట్లాడుతూ, ' రచ్చరవి, ఆర్.పి, శ్రీనాధ్ ను దృష్టిల్లో పెట్టుకుని కథ రాసుకున్నా. నేను అనుకున్న దానికన్నా బాగా నటిం చారు. శ్రీనాధ్ కొత్త కుర్రాడైనా చక్కగా నటించాడు. కామెడీ హైలైట్ గా ఉంటుంది. హారర్ సన్నివేశాలు ప్రేక్షకులని థ్రిల్ కు గురిచేస్తాయి. సినిమా చూసిన వాళ్లంతా బాగా ఎంజాయ్ చేస్తారు. అన్ని పనులు పూర్తిచేసి ఈనెల 4న రిలీజ్ చేస్తున్నాం. మాకు మంచి డిస్ట్రిబ్యూటర్స్ దొరికారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 100 థియేటర్లో సినిమా రిలీజ్ చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులంతా తప్పకుండా మా చిత్రాన్ని ఆదరిసారని కోరుకుంటున్నాం' అని అన్నారు.



ఈనెల 4న విడుదలవుతున్న ఇదేం దెయ్యం

ఏ.వి రమణమూర్తి సమర్పణలో చిన్మయనంద ఫిలిమ్స్ పతాకంపై ఎస్. సరిత నిర్మిస్తోన్న చిత్రం 'ఇదేం దెయ్యం'. శ్రీనాథ్ మాగంటి హీరోగా పరిచయం అవుతున్నాడు. సాక్షికక్కర్ , రచన స్మిత, రుచి పాండే నాయికులు. రచ్చరవి, కిరాక్ ఆర్.పి కీలక పాత్రధారులు. వి. రవివర్మ దర్శకత్వం వహించగా, బాలు స్వామి సంగీతం అందించారు. అన్ని పనులు పూర్తిచేసుకుని ఈనెల 4న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా చిత్ర హీరో మాగంటి శ్రీనాద్ మాట్లాడుతూ, ' హాస్యానికి పెద్ద పీట వేస్తూ తెరకెక్కించిన సినిమా ఇది. భయపడే సన్నివేశాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. సినిమా కోసం చాలా కష్టపడ్డాం. కానీ ఆ కష్టాలు థియేటర్‌కు వచ్చిన ఆడియన్స్‌ను నవ్విస్తాయి. ముఖ్యంగా రచ్చరవి, ఆర్ పి తో నా కాంబినేషన్ సీన్స్ బాగుంటాయి. సినిమా బాగా వచ్చింది. ఈ నెల 4న సినిమా రిలీజ్ అవుతుంది. తెలుగు ప్రేక్షులంతా మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాం' అని అన్నారు.

చిత్ర దర్శకుడు రవి వర్మ మాట్లాడుతూ, ' రచ్చరవి, ఆర్.పి, శ్రీనాధ్ ను దృష్టిల్లో పెట్టుకుని కథ రాసుకున్నా. నేను అనుకున్న దానికన్నా బాగా నటిం చారు. శ్రీనాధ్ కొత్త కుర్రాడైనా చక్కగా నటించాడు. కామెడీ హైలైట్ గా ఉంటుంది. హారర్ సన్నివేశాలు ప్రేక్షకులని థ్రిల్ కు గురిచేస్తాయి. సినిమా చూసిన వాళ్లంతా

ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఐ ఫోన్‌తో చిత్రీకరించిన లవర్స్ క్లబ్

ప్రవీణ్ గాలిపల్లి సమర్పణ్లో, భరత్ అవ్వారి నిర్మాతగా ధృవ శేఖర్ దర్శకత్వంలో అనిష్ చందర్, పావని ,ఆర్యన్. పూర్ణిలు జంటగా మెట్టమొదటిసారిగా ఎమెషనల్ లవ్‌స్టోరిగా తెరకెక్కిన చిత్రం లవర్స్‌క్లబ్. ఈ చిత్రాన్ని ప్లాన్ బి ఎంటర్ టైన్మెంట్స్ మరియు శ్రేయ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం యెక్క టీజర్, స్టిల్స్ ఇప్పటికే టాక్ ఆఫ్ ద యూత్ కాగా, ఇప్పుడు ట్రైలర్ ని విడుదల చేశాము. పక్కా యూత్‌ఫుల్ ఎమెషనల్ లవ్‌స్టోరిగా యువతని ఆక్టుకుంటుంది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం అగస్టు 25 న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత భరత్ అవ్వారి మాట్లాడుతూ.. 2017 లో పెద్ద చిత్రాలు ఏరేంజి లో సూపర్‌హిట్స్ అయ్యాయో చిన్న చిత్రాలు అదే రేంజి విజయాలు సాధించాయి. కంటెంట్ ఈజ్ కింగ్ అని ఆడియన్స్ ప్రూవ్ చేశారు. చిన్న చిత్రాలు మనుగడకి మార్గం వేశారు. అదే ధైర్యంతో మా లవర్స్ క్లబ్ ని విడుదల చేస్తున్నాం. మా కంటెంట్ పక్కా ఎమెషనల్ గా అందరిని ఆక్టుకుంటుంది. కొత్త వారితో చేసినా మెచ్యురిటిగా మా దర్శకుడు ధృవ శేఖర్ అందరితో పెర్‌ఫార్మెన్స్‌ని రాబ్టుకున్నారు. మా చిత్రానికి సంభందించిన అన్ని ప్రచార చిత్రాలు ప్రేక్షకులు ఆదరించారు. ఈ అగస్టులో విడుదల కానున్న మా ఈ చిత్రాన్ని కూడా ఆదరిస్తారని నమ్ముతున్నాం. అని అన్నారు.

దర్శకుడు ధృవ శేఖర్ మాట్లాడుతూ.. లవర్స్ క్లబ్ కి అండగా నిలబడే ఒక యువకుడి జీవితంలో కొన్ని అనుకోని సమస్యలు వస్తే వాటిని ఎలా ఎదుర్కొన్నాడన్నదే ఈ చిత్ర కథాంశం. యదార్ధ సంఘటనలకు ఇన్స్పైర్ అయ్యి ఈ చిత్రాన్ని తెరకెక్కించాం.



ఐఎస్‌లో చేరిన కేరళవాసి డ్రోన్ దాడిలో మృతి

న్యూఢిల్లీ : ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థలో చేరిన మరో కేరళ వాసి మృతి చెందాడు. అఫ్గానిస్తాన్‌లో జరిపిన డ్రోన్ దాడుల్లో కేరళకు చెందిన మహమ్మద్ మర్వాన్ అనే యువకుడు చనిపోయినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారి ఒకరు తెలిపారు. ఈ మేరకు అతని తండ్రికి అక్కడి నుంచి సమాచారం అందినట్లు చెప్పారు. గత ఏడాది కేరళ నుంచి ఐఎస్‌లో చేరేందుకు వెళ్లిన 20 మందిలో మహమ్మద్ ఒకరని పోలీసులు భావిస్తున్నారు. మర్వాన్ తండ్రికి సోమవారం అఫ్గనిస్తాన్‌లోని ఓ వ్యక్తి నుంచి సమాచారం అందింది. డ్రోన్ దాడుల్లో మర్వాన్ చనిపోయాడు. 'ఈ ఘటన జరిగి కొన్ని రోజులు అవుతోంది' అని టెలిగ్రామ్ ద్వారా ఈ సందేశం పంపారు. ఇటీవల కేరళకు చెందిన ముగ్గురు వ్యక్తులు బెస్టిన్ విన్సెంట్, మహమ్మద్ హఫీజుద్దీన్, ముర్షిద్ మహమ్మద్ అఫ్గాన్‌లో డ్రోన్ దాడుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే.

డోక్లాం ఎఫెక్ట్: చైనా కంపెనీకి భారత్ షాక్

న్యూఢిల్లీ : భారత్, చైనా సరిహద్దు ప్రాంతమైన డోక్లాంలో ఉద్రిక్తతల నేపథ్యంలో చైనా ఫార్మా కంపెనీకి భారత్ షాక్ ఇచ్చింది. భారత్‌లో గ్లాండ్ ఔషధ పరిశ్రమతో షాంఘైకి చెందిన ఫోసన్ ఫార్మా కంపెనీ కుదుర్చుకున్న కీలక ఒప్పందాన్ని భారత్ తిరస్కరించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎకనమిక్స్ అఫైర్స్ కమిటీ గ్లాండ్ ఫార్మాలో చైనా కంపెనీ ఫోసన్ ఫార్మా 86 శాతం వాటా (1.3 బిలియన్ డాలర్లకు) కొనుగోలు ప్రక్రియను బ్లాక్ చేసినట్టు సమాచారం. అయితే, ఈ అంశంపై సదరు కంపెనీలు అధికారిక ప్రకటన వెలువరించాల్సి ఉంది. 1962 చైనాతో యుద్ధం తరువాత ఇరు దేశాల మధ్య సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ మధ్య కాలంలో చైనా సరిహద్దు ప్రాంతంలో మరింత దూకుడును ప్రదర్శిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



మరోసారి బయటపడ్డ చైనా అక్కసు

బీజింగ్ : భారత్ పట్ల అంతర్జాతీయ సమాజం సానుకూల వైఖరితో ఉండడాన్ని సహించలేని చైనా మరోసారి తన ఓర్వలేనితనాన్ని బయటపెట్టింది. భారత్ పట్ల పాశ్చాత్య దేశాల మీడియా అనుకూల వైఖరిని అవలంబిస్తోందని తప్పు పట్టింది. కేవలం భారత్ ఓ ప్రజాస్వామ్య దేశమన్న కారణంతో ఈ వైఖరిని అవలంబిస్తున్నాయని, అంతే కాక చైనాతో పోలిస్తే కింది స్థాయిలో ఉండడంతో భారత్ పట్ల సానుభూతి ధోరణితో ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు చైనా అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఓ కథనం వెలువరించింది. చైనా బాధిత దేశంగానే భారత్‌ను పాశ్చాత్య మీడియా చూస్తోందని పేర్కొంది. భారత్ అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడినా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి చైనా–భూటాన్ సరిహద్దు వివాదంలో జోక్యం చేసుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించింది. డోక్లామ్ వివాదంలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్నదని పాశ్చాత్య మీడియా పేర్కొంటోందని ఆరోపించింది. భారత్‌కు అనుకూలంగా, భారత్ మీడియా దృష్టి కోణంలోనే పాశ్చాత్య మీడియా వార్తలను ప్రసారం చేస్తోందని ఆరోపించింది. భారత్‌లో పాశ్చాత్య రాజకీయ సంస్కృతి అమలులో ఉందని, ప్రజాస్వామ్యం ముసుగులో ఆ దేశం అక్రమాలకు పాల్పడుతోందని పేర్కొంది. ఏళ్లుగా భారత్ శాంతి కాముక దేశంగా పేరుందని, బ్రిటిష్ పాలకుల నుంచి అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించింది కాబట్టి ఆయా దేశాల మీడియా అదే కోణంలో భారత్‌ను చూస్తున్నాయని తెలిపింది. భారత్ శాంతికి



నిలయమని భావిస్తున్నాయని పేర్కొంది. ఈ కారణాల రీత్యా ఆ దేశం ఇతర దేశాల పట్ల దురాక్రమణ పూరితంగా వ్యవహరించదన్న విషయాన్నే దృఢంగా నమ్ముతున్నాయని 'గ్లోబల్ టైమ్స్' పేర్కొంది. కానీ, తన అంగబలంతో తన పొరుగున ఉన్న చిన్న చిన్న దేశాలను నియంత్రిస్తోందన్న విషయాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించింది

మరోసారి హెచ్చరికలు జారీ చేసిన చైనా అధ్యక్షుడు

గత కొన్ని రోజులుగా చైనా దూకుడుగా వ్యవహరిస్తోంది. అవసరమైతే యుద్ధానికైనా రెడీ అంటూ సమర నాదం చేస్తోంది. తాజాగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన శత్రు దేశాలకు మరో హెచ్చరిక జారీ చేశారు. తమ దేశ సార్వభౌమత్వం, భద్రత విషయంలో ఏమాత్రం రాజీ పడబోమని ఆయన అన్నారు. తమ భూభాగాన్ని ఆక్రమించుకోవాలని అనుకుంటున్న శక్తులను ఓడించే ఆత్మవిశ్వాసం తమకు ఉందని తెలిపారు. చైనాను ఎట్టి పరిస్థితుల్లో విచ్ఛిన్నం కానివ్వబోమని, దురాక్రమణకు ప్రయత్నించే ఏ వ్యక్తిని కాని, వ్యవస్థను కాని, రాజకీయ పార్టీని కాని సహించబోమని, వారి ప్రయత్నాలను విఫలం చేస్తామని చెప్పారు. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ 90వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేశారు. సిక్కిం సెక్టార్‌లో భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. చైనా ప్రజలు స్వతహాగా శాంతి కాముకులని, తమ దేశాన్ని విస్తరించుకోవాలని కాని, దురాక్రమణలకు పాల్పడాలని కాని చైనీయులు ఎన్నడూ కోరుకోరని, అయితే, తమ భూభాగాన్ని ఆక్రమించుకోవాలని భావించే వారిని ఓడించే సత్తా మాత్రం తమకు ఉందని జిన్‌పింగ్ అన్నారు. గత మూడు రోజుల్లో ఇలాంటి హెచ్చరికలను ఆయన చేయడం ఇది రెండోసారి..

బీజేపీ ఎంపీలపై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ : మంగళవారం ఉదయం బీజేపీ ఎంపీల సమావేశం జరగగా, పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఎంపీల వైఖరిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంటు కార్యక్రమాలకు దుమ్మా కొట్టే విషయంలో మిగతా పార్టీలతో పోలిస్తే బీజేపీ ఎంపీలే ముందు (ఃఇ ,గుర్తు చేసిన అమిత్ షా పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని హెచ్చరిం చారు. సోమవారం వెనుకబడిన తరగతుల బిల్లు రాజ్యసభకు వచ్చిన వేళ, ఆ బిల్లు ఆమోదం కోసం వోటింగ్ జరగగా, బీజేపీ కొంత ఇబ్బంది పడి అతి కష్టంమీద గట్టెక్కిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎంపీలందరూ హాజ రైతే, ఈ పరిస్థితి ఉండేది కాదని, పార్లమెంట్‌లో తమ సమస్యలపై గళం విప్పు తారన్న ఆశతోనే ప్రజలు వోట్లు వేసి గెలిపించారన్న విషయాన్ని గుర్తు ఉంచు కోవాలని అమిత్ షా క్లాస్ పీకినట్టు తెలుస్తోంది. ఇక సోమవారం రాజ్యసభకు హాజరు కాని ఎంపీలతో విడివిడిగా మాట్లాడిన అమిత్ షా వారి గైర్హాజరుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాగా, బీజేపీ ఎంపీలు అధినేతలతో చివాట్లు తినడం ఇదే తొలిసారి కాదు. గత వారంలో ప్రధాని నరేంద్ర మోడీ సైతం లోక్ సభ, రాజ్యసభ సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందేనని, అత్యవసరమైతే తప్ప, ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ అజెండాను ముందుకు తీసుకువెళ్లాలంటే, నిత్యమూ సభ్యులంతా సభకు



హాజరు కావాలని ఆదేశించారు. కాగా, సోమవారం ఐదుగురు మంత్రులు సహా, మొత్తం 30 మంది ఎన్డీయే ఎంపీలు పార్లమెంటుకు హాజరు కాలేదు. దీన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావించిన కాంగ్రెస్ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఏర్పాటు బిల్లుపై వోటింగ్‌కు పట్టుబట్టింది. బిల్లుకు అనుకూలంగా 74, వ్యతిరేకంగా 52 వోట్లు రావడంతో గట్టెక్కింది.

దేశంలోని ముస్లింలందరూ హిందువుల వారసులే

బీజేపీ ఎంపీ హుకుమ్‌దేవ్ నారాయణ్



న్యూఢిల్లీ : దేశంలోని మెజారిటీ ముస్లింలు హిందువుల వారసులేనని, కాబట్టి రెండు మతాల వారు పరస్పరం గౌరవించుకుని, ఒకరి మనోభావాలను మరొకరు అర్థం చేసుకుని ముందుకు సాగాలని బీజేపీకి చెందిన మధుబని ఎంపీ హుకుమ్‌దేవ్ నారాయణ్ యాదవ్ సోమవారం లోక్‌సభకు సూచించారు. ముస్లింలపై జరుగుతున్న దాడుల అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తిన ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేశాయి. దీంతో స్పందించిన ఎంపీ మాట్లాడుతూ, ఇటువంటి ఘటలను ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కేరళలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల హత్యల గురించి మాట్లాడారు. వారిపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. కేంద్రాన్ని అభాసుపాలు చేసేందుకు కొందరు రామాయణంలోని రాక్షసుల్లా ప్రవర్తిస్తుండగా, మరి కొందరు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య దశాబ్దాలుగా పోరాటం జరుగుతూనే ఉందని చెప్పారు. అయితే, ఎవరైతే ఆర్థిక ప్రగతి, జాతీయవాదంపై నడుస్తారో వారు విజయం సాధిస్తారని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అన్న మాటలను గుర్తు చేశారు. దేశంలోని ముస్లింలందరూ హిందువుల వారసులే అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క ముస్లిం హిందువుల మనోభావాలను గౌరవించాలని, అదే సమయంలో ప్రతి హిందువు ముస్లింల మనోభావాలకు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు.

పాక్ ప్రధానిగా అబ్బాసీ

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానమంత్రిగా పాకిస్థాన్ ముస్లిం లీగ్ (నవాజ్) నేత షహీద్ ఖాకన్ అబ్బాసీ ఎన్నికయ్యారు. దిగువ సభ నేషనల్ అసెంబ్లీలో ఆయనకు మద్దతుగా 221 వోట్లు లభించినట్లు పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. పాక్ ఆపద్ధర్మ ప్రధాని పదవి కోసం ఆరుగురు పోటీ పడగా చివరికి అబ్బాసీనే విజయం సాధించారు. నేషనల్ అసెంబ్లీలో మొత్తం 342 మంది సభ్యులు ఉండగా విజయం సాధించడానికి 172 వోట్లు కావాలి. అంత కంటే ఎక్కువ వోట్లనే అబ్బాసీ పొందారు. పనామా గేట్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నవాజ్ షరీఫ్ ప్రధాని పదవికి అనర్హుడని ఆ దేశ సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దాంతో ఆయన తన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా ఎన్నికైన అబ్బాసీపైనా అవినీతి కేసు ఉంది. రూ. 22 వేల కోట్లు విలువ చేసే ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) కాంట్రాక్టు మంజూరులో అవినీతికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై 2015లో జాతీయ జవాబుదారీ సంస్థ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతోంది.



అవినీతి కేసులో పాక్ ఆపద్ధర్మ ప్రధాని షాహిద్ ఖాకన్ అబ్బాసీ:అధికార పార్టీ పీఎంఎల్–ఎన్ తరపున పాకిస్తాన్ ఆపద్ధర్మ ప్రధానిగా ఎన్నికైన షాహిద్ ఖాకన్ అబ్బాసీ మీద అవినీతి కేసు విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు పెట్రోలియం, సహజ వనరుల శాఖ మంత్రిగా పని చేసిన అబ్బాసీ మీద 2015లో గ్యాస్ కాంట్రాక్ట్ విషయంలో నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో అవినీతి కేసు నమోదు చేసింది. ఇంకా విచారణ కొనసాగుతున్న ఈ కేసులో షాహిద్ ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా ఆపద్ధర్మ ప్రధానిగా షాహిద్ ఎన్నికను సవాలు చేస్తూ పాకస్తాన్ సుప్రీం కోర్టు లాహోర్ రిజిస్ట్రీలో ఓ పిటిషన్ దాఖలైంది. అవినీతి కేసులో విచారణ ఎదుర్కొం టున్న షాహిద్ను ఆపద్ధర్మ ప్రధానిగా ఎలా ఎన్నుకుంటున్నారని ఈ పిటిషన్ ప్రశ్నిస్తోంది.

ఆ సినీ ప్రముఖులందరికీ నోటీసులు ఎందుకు ఇవ్వకూడదు?

ముంబయి : డ్రగ్స్ వ్యవహారంలో సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసినప్పటి నుంచి ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రచ్చ రచ్చ చేస్తున్న సంగతి తెలిసిందే. సాక్షాత్తు ఎక్సైజ్ డైరెక్టర్ అకున్ సబర్వాల్‌ను కూడా ఆయన వదల్లేదు. తాజాగా ఆయన సినీ రంగ ప్రముఖులపై చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఇటీవల



నిర్వహించిన యాంటీ డ్రగ్స్ ర్యాలీకి ఒకరిద్దరు మినహా సినీ ప్రముఖులు ఎవరూ హాజరు కాలేదు. దీనితో, వారిపై వర్మ నిప్పులు చెరిగారు. యాంటీ డ్రగ్ ర్యాలీకి హాజరుకాని సినీ ప్రముఖులు ఏదో ఒక రూపంలో డ్రగ్స్‌కు కనెక్ట్ అయ్యారా అనే సందేహాన్ని వర్మ వ్యక్తం చేశారు. యాంటీ డ్రగ్ మూవ్‌మెంట్‌కు మద్దతు ఇవ్వకుండా ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు ఎందుకు జారీ చేయకూడదని ఆయన ప్రశ్నించారు. చివర్లో 'జస్ట్ అడుగుతున్నానంతే' అంటూ ముగించారు. తన ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా వర్మ ఈ మేరకు విమర్శలు గుప్పించారు.

నరేంద్ర మోడీ టీమ్‌లోకి అన్నా డీఎంకే: 4న నిర్ణయం

చెన్నై : 1998 నుంచి 1999 వరకు, ఆపై 2004 నుంచి 2006 వరకూ ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న అన్నా డీఎంకే మరోసారి అదే గొడుగు కిందకు చేరనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు పలకాలని అన్నా డీఎంకే ఎమ్మెల్యేలు, ఎంపీల్లోని అత్యధికులు అభిప్రాయపడుతుండగా, ఈ నెల 4న జరిగే పార్టీ సమావేశం తరువాత దీనిపై ఓ ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో 50 మంది ఎంపీలతో బీజేపీ, కాంగ్రెస్ తరువాత అతిపెద్ద పార్టీగా అన్నా డీఎంకే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నెలాఖరులోగా నిర్ణయం వెలువడుతుందని పళనిస్వామి ప్రభుత్వంలోని సీనియర్ మంత్రి వెల్లడించారు. ఈ విషయంలో ఇప్పటి వరకూ తాము నిర్ణయం తీసుకోలేదని, శుక్రవా రం చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని ఆయన తెలిపారు. కాగా, 2019 పార్లమెంట్ ఎన్నికల నాటికి దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో బలం పుంజుకోవాలని భావిస్తున్న బీజేపీ వ్యూహంలో భాగంగానే అన్నా డీఎంకేను ఆ పార్టీ ఆహ్వాని స్తోందని గతంలోనే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అన్నా డీఎంకేను ఎన్డీయే గొడుగు కిందకు చేర్చే బాధ్యతలను ఓ సీనియర్ బీజేపీ నేతకు మోడీ, అమిత్ షా అప్పగించినట్టు తెలుస్తోంది.



సిరియాలోను వారి జాడ లేదు



డమాస్కస్ : ఇరాక్‌లోని మోసుల్ ప్రాంతంలో కనిపించకుండా పోయిన 39 మంది భారతీయుల జాడ కోసం భారత్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వారికి సంబంధించిన ఎటువంటి ఆధారాలూ లభించడం లేదు. దీనిపై సిరియాలో భారత రాయబారి రియాద్ కమల్ అబ్బాస్ స్పందించారు. 'అదృశ్యమైన 39 మంది భారతీయుల కోసం ఇరాక్, సిరియాలోని అన్ని ప్రాంతాల్లో వెతుకుతున్నాం. కానీ వారికి సంబంధించిన ఏ చిన్న ఆధారం కూడా లభించడం లేదు. మా భూభాగంలో ఉన్నారేమో అని వెతికి వాళ్లని భారత్ తిరిగి పంపించేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ ఎటువంటి ఆధారాలూ లభించడం లేదు' అని అబ్బాస్ తెలిపారు. అదృశ్యమైన వారి సమాచారం కోసం భారత్‌కు చెందిన అధికారులు ఇరాక్, సిరియాలో పలు మార్లు పర్యటనలు కూడా చేసినట్లు ఆయన తెలియజేశారు. 2014లో భారత్‌కు చెందిన 39 మంది ఇరాక్‌లోని మోసుల్ ప్రాంతంలో కనిపించకుండా పోయారు. ఇటీవల మోసుల్ ప్రాంతాన్ని ఐసిస్ ఉగ్రవాదుల నుంచి ఇరాకీ భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అదృశ్యమైన భారతీయులు జైలులో ఉన్నట్లు సమాచారం వచ్చినప్పటికీ అందులో ఎంత నిజం ఉందన్నది తెలియరాలేదు. దీనిపై ఇటీవల విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ లోక్‌సభలో మాట్లాడారు. వారి జాడ తెలియకుండా వాళ్లు చనిపోయినట్లు చెప్పి పాపాన్ని నెత్తిన వేసుకోలేనని, వారి కోసం వీలైనన్ని ప్రయత్నాలు చేస్తామని ఆమె తెలిపారు.

వంట గ్యాస్ రాయితీ ఎత్తివేతపై ఆందోళన



న్యూఢిల్లీ : వంటగ్యాస్‌పై రాయితీని క్రమంగా ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రణాళికను వ్యతిరేకిస్తూ విపక్షాలు మంగళవారం రాజ్యసభలో ఆందోళన చేపట్టాయి. దీంతో సభ రెండు సార్లు వాయిదా పడింది. ప్రతినెల ఒక్కొక్క సిలిండర్ ధరపై రూ. 4 మేర పెంచాలంటూ చమురు, సహజవాయు మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేయడాన్ని టీఎంసీ సభ్యుడు డెరెక్ ఓ బ్రెయిన్ సభలో ప్రస్తావించారు. ధరలు తగ్గిస్తామంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్డీయే సర్కార్ విస్మరిస్తోందని విమర్శించారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఇందుకు మద్దతు పలికిన ఇతర ప్రతిపక్ష సభ్యులు రాయితీ ఎత్తివేతపై రాజ్యసభకు కనీసం సమాచారమైనా ఇవ్వలేదని ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. ఎన్డీయే సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగారు. వంట గ్యాస్‌పై రాయితీ ఎత్తివేయరాదని అంటూ నినదించారు. ఈ గందరగోళం మధ్య రాజ్యసభ ఒకసారి వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తరువాత చమురు, సహజవాయువు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. పేదలకు రాయితీ కొనసాగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయినా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించగా రాజ్యసభ మరోసారి వాయిదా పడింది.

న్యూస్ రూమ్‌లోకి చొరబడ్డ పాము

ధైర్యంగా సంచిలో కుక్కిన మహిళా ఉద్యోగి



మెల్‌బోర్న్ : ఓ పాము ఎలా వచ్చిందో ఏమో కాని ఓ వార్తా చానల్ న్యూస్ రూమ్‌లోకి వచ్చి చేరింది. కంప్యూటర్ డెస్క్ పైకి చేరిన ఆ పాము స్పీకర్ వెనుక నక్కింది. ఈ ఘటన ఆస్ట్రేలియాలోని '9 న్యూస్ డార్విన్' చానల్‌లో చోటు చేసుకుంది. న్యూస్ రూమ్‌లో ఉన్న పామును ముందు ఓ కెమెరామన్ గమనించాడు. వెంటనే ఆ సమాచారాన్ని ఇతరులకు అందించాడు. ఈ నేపథ్యంలో ఓ మహిళా ఉద్యోగి ధైర్యంగా అక్కడకు వచ్చి ఆ పామును పట్టుకొని ఓ సంచిలో వేసింది. మధ్యలో ఆ పాము ఎదురుతిరిగే ప్రయత్నం చేసినప్పటికీ ఆమె భయపడలేదు. అయితే, ఆమెకు పాములు పట్టడంలో నైపుణ్యం ఉందని చానల్ సిబ్బంది తెలిపారు.

వైట్ హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్‌పై ట్రంప్ వేటు

నియమించిన పది రోజులకే తొలగించిన అధ్యక్షుడు



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య నిర్ణ యం తీసుకున్నారు. వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ గా పది రోజుల క్రితం నియమితులైన ఆంథోనీ సారముక్కిని ఆ పదవి నుంచి తొలగించినట్టు సమా చారం. ఆంథోనీని స్వయంగా ట్రంపే ఆ పదవిలో నియమించ గా, ఇప్పుడు ఆయనే ఆంథోనీని ఇంటికి పంపారని పేర్కొంది. ఆంథోనీ తీరు వివాదాస్పదంగా మారడం ఇందుకు కారణమని తెలిపింది. సహచరులను చీటికి మాటికి బెదిరించుకుంటుండడం తో పాటు చీఫ్ ఆఫ్ స్టాఫ్ రియెన్స్ ప్రీబస్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన ఉద్యో గం వదిలి వెళ్లిపోయేందుకు ఆంథోనీ కారణమయ్యారన్న ఆరోపణలు ఉన్నా యి. కొత్తగా నియమితుడైన చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాన్ కెల్లీ అభ్యర్థన మేరకే ఆంథోనీ ని తొలగించినట్టు 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది.

ఉత్తర కొరియా సంగతి మేం చూసుకుంటాం: ట్రంప్



వాషింగ్టన్ : ఉత్తం˘కొరియా సంగతి తాము చూసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. వాషింగ్టన్‌లోని వైట్ హౌస్‌లో నిర్వహించిన కేబినెట్ భేటీలో ట్రంప్ మాట్లాడుతూ, ఉత్తర కొరియాను నియంత్రించే శక్తి సామర్థ్యాలు తమ దగ్గర ఉన్నాయని అన్నారు. అందుకు తగ్గ ప్రణాళికలను మాత్రం వివరించేందుకు ఆయన నిరాకరించారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉందని ఆయన చెప్పారు. కాగా, గత నెలలో ఉత్తర కొరియా రెండు ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ రెండు పరీక్షలు విజయవంతమయ్యాయని, అమెరికాలోని ఏ ప్రాంతాన్నైనా తాకగల శక్తి తమకు వచ్చిందని ఉత్తర కొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ట్విట్టర్ ద్వారా ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఉత్తర కొరియాను నియంత్రించేందుకు చైనా ఏమాత్రం సాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు.

అతిపొడవైన వేలాడే బ్రిడ్జి

పది వారాల్లో నిర్మాణం పూర్తి



బెర్న్ : స్విట్జర్లాండ్‌లోని జెర్మాట్ మ్యాటర్హాన్‌లోని అతిపొడవైన వేలాడే పాదచారుల బ్రిడ్జి చార్ల్స్ కౌనెన్ సస్పెన్షన్ బ్రిడ్జిపై పర్యాటకుల రాకపోకలు ప్రారంభమయ్యాయి. 494 మీటర్ల పొడవు ఉన్న ఈ బ్రిడ్జి ఇంతకు ముందు జర్మనీలో ఉన్న అతిపొడవైన వేలాడే బ్రిడ్జి పొడవును దాటేసింది. కేవలం 10 వారాల్లోనే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారు. భూమికి 85 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ బ్రిడ్జిని దాటడానికి పర్యాటకులు అమితాసక్తి చూపిస్తున్నారు. కేవలం 65 సెంటీ మీటర్లు నడవగల వెడల్పు ఉన్న ఈ బ్రిడ్జి ద్వారా ఆల్ప్స్ పర్వతాల అందాలు చూడటానికి సందర్శకులు క్యూ కడుతున్నారని స్విస్ ఆల్పైన్ రిసార్ట్ నిర్వాహకులు తెలియజేశారు.

సిగ్గుండాలి

నితీష్‌పై లాలూ తిట్ల దండకం



పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తిట్టిపోశారు. గతంలో ఎప్పుడూ లేనంత ఆగ్రహం వ్యక్తం చేశారు. నితీష్ ఓ రాజకీయ ద్రోహి అని అన్నారు. నితీష్ ఓ ఫల్తూ–రామ్ అంటూ ధ్వజమెత్తారు. నితీష్ అధికారంలో కోసం వెంపర్లాడతాడని ఆరోపించారు. ఇన్ని సార్లు వైఖరులు మార్చుకున్న నేతను తానెప్పుడూ చూడలేదని, తమను అధికారంలో నుంచి తొలగించడానికి అతడు చెప్పిన పలు కారణాలు సహించలేకే తాను ఇక స్పందించాల్సి వస్తున్నదని మంగళవారం మీడియా ప్రతినిధులతో చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ విషయంలో నితీష్ వైఖరిని గమనిస్తే అతను ఎలాంటి వారో తెలిసిపోతుందని అన్నారు. మొన్నటి వరకు మోడీ అంటే చిర్రుబుర్రులాడిన నితీష్ ఇప్పుడు మాత్రం తెగ పొగడ్తల్లో ముంచెత్తుతున్నాడని మండిపడ్డారు. మోడీని ఓడించడమే తన లక్ష్యం అని చెప్పిన నితీష్ 2019 ఎన్నికల్లో మోడీని ఓడించే నాయకుడే లేడంటూ భజనకు దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015 బీహార్ ఎన్నికల్లో లాలూకు వోట్లు రావడానికి తాను కూడా ఒక కారణం అంటూ నితీష్ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. 'నితీష్ నా కోసమే వోట్లు పొందానని చెప్పాడు. ఇలా చెప్పడానికి నితీష్‌కు సిగ్గు ఉండాలి. నేను అతడి కంటే చాలా అనుభవజ్ఞుడిని' అని లాలూ రుసరుసలాడారు. 'తానే నన్ను ముఖ్యమంత్రిని చేశానని నితీష్ చెప్పాడు. కానీ, ఆయన బలమెంతో బీహార్ ప్రజలు 2010 ఎన్నికల్లో చూపారు' అని అన్నారు. 'గతంలో నువ్వు (నితీష్) తీసుకున్న నిర్ణయంపైనే ఉండలేకపోయావ్. ఆ విషయం మరచిపోయావా. నువ్వు రెండు సార్లు ఓడిపోవడం మాత్రమే కాదు. లోక్ సభ ఎన్నికల్లో కూడా పెద్ద మొత్తంలో దెబ్బ తిన్నావు' అని లాలూ ఎద్దేవా చేశారు.

'గర్భవతుడి'గా పుట్టిన బాబు

అత్యంత అరుదైన కేసంటున్న ముంబయి డాక్టర్లు



ముంబయి : భారత వైద్య చరిత్రలో ఇది అత్యంత అరుదైన కేసు. ఇండియాలో ఏమిటి? ప్రపంచంలోనే ఇటువంటి కేసు లు ఇప్పటి వరకూ ఓ 200 మాత్రమే వెలు గులోకి వచ్చాయి. ముంబయి బిర్లా ఆసు పత్రిలో ముంబ్రా ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి పురుడు పోసుకోగా, పూర్తి ఆరోగ్యంతో పండంటి బాబు జన్మించాడు. రొటీన్‌గా అతన్ని స్కాన్ చేసిన వైద్యులు ఆశ్చర్యపోయే విషయాన్ని కనుగొన్నారు. అతని కడుపులో మరో బాబు ఉండ˘డమే ఇందుకు కారణం. 7 సెంటీ మీటర్ల పొడవుతో, తల, కాళ్లు, చేతులు అభి వృద్ధి చెందిన స్థితిలో మరో చిన్నారి పిండాన్ని కనుగొన్నారు. బిడ్డ పుట్టిన తొమ్మి దో రోజున విషయం తెలుసుకున్న వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సను చేసి ఆ పిండాన్ని బయటకు తీశారు. ప్రస్తుతం ఆ బిడ్డ, తల్లి ఆరోగ్యంగానే ఉన్నారని, చిన్నారి గర్భవతుడి కడుపు నుంచి 150 గ్రాముల బరువు ఉన్న పిండాన్ని వెలికితీశామని తెలిపారు. ఇది అత్యంత అరుదైన కేసు అని తెలిపారు.

కరడుగట్టిన ఉగ్రవాదిని ఏరిపారేసిన సైన్యం

కాశ్మీర్ లష్కరే చీఫ్ అబు దుజానా హతం

శ్రీనగర్ : తలపై పది లక్షల రూపాయల రివార్డు ఉన్న ఉగ్రవాదిని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఘటన వివరాల్లోకి వెళితే, జమ్మూ కాశ్మీర్ పుల్వామా జిల్లాలోని హక్రీపోరా గ్రామంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో వేకువ జామునే భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఆ గ్రామ పరిసరాల్లో భద్రతా సిబ్బంది కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో ముప్పు గమనించిన ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిపై కాల్పులకు దిగారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఎదురు కాల్పులు ప్రారంభించారు. ఈ క్రమంలో లష్కర్ కమాండర్ ఆరిఫ్‌ను తొలుత మట్టుబెట్టారు. అనంతరం కాశ్మీర్ లష్కరే తాయిబా చీఫ్ అబు దూజానాను హత మార్చారు. అబు దూజానాపై పది లక్షల రివార్డు ఉండడం విశేషం. కాశ్మీర్‌లో అల్లర్లు, మారణహోమానికి కారణం అబు దూజానా అని భద్రతాధికారులు పేర్కొంటున్నారు. కాగా, ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య హోరాహోరీ కాల్పులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో తనిఖీలు నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. దీంతో అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులు ప్రారంభించాయి. దీంతో రెండు వర్గాల మధ్య హోరాహోరీగా కాల్పులు సాగుతున్నాయి. ఉగ్రవాదుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండడంతో వారిలో కీలక నేతలు ఉన్నారని భద్రతాధికారులు అభిప్రాయపడుతున్నారు. లష్కరే తోయిబా చీఫ్ అబూ దుజానా ఉన్నాడని భద్రతా బలగాలు చెబుతున్నాయి. ఇప్పటికే లష్కరే కమాండర్ ఆరిఫ్‌ను మట్టుబెట్టినట్టు వారు తెలిపారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
2 ఆగస్టు 2017

సూర్య స్పోర్ట్స్

కోహ్లీ జెర్సీ భలే క్రేజ్

లండన్ : పాక్ క్రికెట్ జట్టు మాజీ సారథి షాహిద్ అఫ్రిది తన వద్ద ఉన్న విరాట్ కోహ్లీ జెర్సీకి వేలం నిర్వహించారు. అఫ్రిది ఎస్ఏ ఫౌండేషన్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం(జులై 30) లండన్‌లో అఫ్రిది ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశాడు. అనంతరం తన దగ్గర ఉన్న భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ జెర్సీకి వేలం పాట నిర్వహించాడు. వేలంలో ఈ జెర్సీ 4,300 యూరోలకు(సుమారు రూ.3,25,740) అమ్ముడుపోయింది. దీంతో పాటు తన దగ్గర ఉన్న పలువురి ఆటగాళ్లకు చెందిన జెర్సీలను అఫ్రిది వేలంలో ఉంచాడు. వేలం ద్వారా వచ్చిన నగదును తన ఫౌండేషన్ ద్వారా చిన్నారుల విద్య కోసం వినియోగించనున్నట్లు ఈ సందర్భంగా అఫ్రిది తెలిపాడు. 2016లో భారత్‌లో టీ20 ప్రపంచ కప్ టోర్నీ సమయంలో కోహ్లీ.. అఫ్రిదికి తన జెర్సీని కానుకగా అందజేశాడు. టోర్నీలో భాగంగా గ్రూప్ స్టేజ్‌లో ఇరు జట్ల మధ్య మ్యాచ్ అనంతరం కోహ్లీ జెర్సీపై భారత ఆటగాళ్లు కోహ్లీ, యువరాజ్ సింగ్, నెహ్రా, బుమ్రా, రైనా, పవన్ నేగి, సమి, జడేజా, భువనేశ్వర్, రహానె, ధావన్, అశ్విన్ పాండ్య సంతకాలు చేసిన జెర్సీని అఫ్రిదికి అందజేశారు. అఫ్రిది లండన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి క్రికెటర్లు మహ్మద్ అమిర్, ఇమాద్ వసీం కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి అఫ్రిది ఫౌండేషన్ తరఫున థార్ ఆస్పత్రికి 20 మంచాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు.





టైటాన్స్‌కు మరో ఓటమి

హైదరాబాద్ : ప్రో కబడ్డీ ఐదో సీజన్‌లో తెలుగు టైటాన్స్ మరో సారి నిరాశ పరిచింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో కొత్త జట్టు యూపీ యోధాస్ చేతిలో 18-31 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. ప్రథమార్ధం వరకు రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఐతే ద్వితీయార్ధంలో తెలుగు టైటాన్స్ డిఫెండర్లు సమన్వయం కోల్పోయారు. ప్రత్యర్థి రైడర్లను పట్టడంలో విఫలమయ్యారు. సారథి రాహుల్ చౌదరి 7 పాయింట్లు చేసి ఫర్వాలేదనిపించాడు. టైటాన్స్ 13 రైడ్, 4 ట్యాకిల్, 1 అదనపు పాయింట్లు సాధించింది. యూపీ యోధాస్ 17 రైడ్, 11 ట్యాకిల్, 2 ఆలౌట్, 1 అదనపు పాయింట్లు కైవసం చేసుకొంది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ 26-20 తేడాతో దబాంగ్ ఢిల్లీని ఓడించింది.

పారిస్‌లో 2024 ఒలింపిక్స్



లూసానే (స్విట్జర్లాండ్) : మరో ఏడేళ్లు, ఆ తరువాత మరో నాలుగేళ్ల (2024, 2028లలో) తరువాత జరుగనున్న విశ్వ క్రీడా సంబరాల కోసం (ఒలింపిక్స్ క్రీడల) వేదికలను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) తాజాగా ప్రకటించింది. 2024లో ఈ ప్రతిష్ఠాత్మక క్రీడలకు పారిస్ (ఫ్రాన్స్), 2028లో లాస్ ఏంజిల్స్ (అమెరికా) నగరాలు ఆతిథ్యమిచ్చే అవకాశం సొంతం చేసుకున్నాయి. గతంలో పారిస్‌లో రెండుసార్లు (1900, 1924)లో ఒలింపిక్స్ జరిగాయి. సరిగ్గా వందేళ్ల తర్వాత ఈ సిటీ ఆఫ్ లవ్ మళ్లీ ఒలింపిక్స్ కోసం సిద్ధం కానుండటం విశేషం. లాస్ ఏంజిల్స్ (1932, 1984) కూడా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌ను నిర్వహించింది. 2020లో జపాన్ రాజధాని టోకో

మాపై ఇదేమి వివక్ష

- మేం కష్టపడకుండానే పతకాలు వచ్చాయా?
- ఇలాగైతే సాధించిన పతకాలు తిరిగి ఇచ్చేస్తాం
- టర్కీలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్ల ఆవేదన





న్యూఢిల్లీ : గత ఏడాది రియోలో జరిగిన ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ పోటీల్లో పతకాలు గెలిచి స్వదేశానికి చేరుకున్న క్రీడాకారులకు అభిమా నులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రహ్మరథం పట్టాయి. వారం రోజుల క్రితం మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమి చవి చూసి భారత్ చేరుకున్న మిథాలీ సేనకు ముంబైలో ఘనస్వాగతం పలికారు. తాజాగా టర్కీలో ముగిసిన డెఫ్లింపిక్స్‌లో ఐదు పతకాలు(ఒక స్వర్ణం సహా) గెలిచిన భారత్ చేరుకున్న క్రీడాకారులకు ఢిల్లీ విమానాశ్రయంలో నిరాశ ఎదురైంది. దీంతో వారు విమానాశ్రయం నుంచి బయటికి వచ్చేదిలేదని తేల్చిచెప్పారు.
క్రీడాకారులు, సహాయ సిబ్బంది సహా మొత్తం 46 మంది డెఫ్లింపిక్స్ పోటీలను ముగించుకుని ఈ రోజు ఉదయం దిల్లీ చేరుకున్నారు. అభిమానులు, ప్రభుత్వం నుంచి తమకు వూహించని రీతిలో స్వాగతం లభిస్తుందని వారంతా అనుకున్నారు. కానీ, వారిని విమానాశ్రయంలో గుర్తించిన వారే లేరు. ఇక స్వాగత ఏర్పాట్లు ఎక్కడా కనిపించలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన క్రీడాకారులు, సిబ్బంది... తాము సాధించిన పతకాలను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని తెలిపారు. ఆగస్టు 1న స్వదేశానికి చేరుకుంటామని కేంద్ర మంత్రిత్వ శాఖకు ముందుగానే తెలియజేశామని వారు చెప్పారు. డెఫ్లింపిక్స్‌లో గతంలో ఎన్నడూ సాధించని రీతిలో మన క్రీడాకారులు ఇప్పుడు స్వర్ణంతో సహా ఐదు పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా డెఫ్ కౌన్సిల్ ప్రతినిధి కేతన్ షా మాట్లాడుతూ... ఒలింపిక్స్, పారాఒలింపిక్స్‌లో పతకాలు సాధించి ఆటగాళ్లు స్వదేశం చేరుకున్న సమయంలో సంబరాలు చేసుకున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మన క్రీడాకారులు ఐదు పతకాలతో తిరిగి వచ్చారు. మరి ఇప్పుడు ఆ వేడుకలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. జులై 25న క్రీడల మంత్రి విజయ్ గోయెల్‌కి ఆగస్టు 1న భారత్ చేరుకుంటామని మెయిల్ చేశాం. వారి నుంచి ఎలాంటి స్పందన లేదు అని ఆయన తెలిపారు. డెఫ్లింపిక్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో శేఖర్‌తో జోడీ కట్టిన తెలంగాణ అమ్మాయి జఫ్రీన్ కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే.



అశ్విన్ @ 2

- ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అమాంతం ఎగబాకిన టీమిండియా స్పిన్నర్
- 21 స్థానాలు దాటేసిన ధావన్
- తాజా ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్ : ఐసీసీ తాజాగా టెస్టు ర్యాంకింగ్స్‌ని విడుదల చేసింది. భారత ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ తిరిగి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. శ్రీలంకతో జరిగిన టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 190, రెండో ఇన్నింగ్స్‌లో 14 పరుగులు సాధించిన ఓపెనర్ శిఖర్ ధావన్ ఏకంగా 21 స్థానాలు ఎగబాకి 39వ స్థానంలో నిలిచాడు. బౌలర్ల జాబితాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ అగ్రస్థానాల్లో కొనసాగుతున్నారు. గతంలో ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో శ్రీలంక ఆటగాడు రంగన హెరాత్ రెండో స్థానాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. భారత ఆటగాళ్లు ధావన్, షమి తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇటీవల భారత్-శ్రీలంక మధ్య తొలి టెస్టు ముగిసింది. ఈ టెస్టులో అశ్విన్ నాలుగు వికెట్లను తన ఖాతాలో వేసుకోగా హెరాత్‌కు కేవలం ఒక వికెట్ మాత్రమే దక్కింది. దీంతో తాజా ఐసీసీ వెల్లడించిన ర్యాంకింగ్స్‌లో హెరాత్ తన స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ తీసిన హెరాత్‌కు రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా దక్కలేదు.

స్టోక్స్.. కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు

ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ స్టోక్స్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో తన కెరీర్‌లోనే బెస్ట్ ర్యాంకులో నిలిచాడు. ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మధ్య జరుగుతోన్న టెస్టు సిరీస్‌లో స్టోక్స్ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు తన ర్యాంకును మెరుగుపరుచుకోగలిగాడు. బ్యాట్స్‌మెన్ జాబితాలో స్టోక్స్ 12 స్థానాలు ఎగబాకి 25వ స్థానంలో నిలిచాడు. అలాగే బౌలింగ్ విభాగంలో రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 19వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.



టెస్టు జట్టు ర్యాంకింగ్స్‌లో 123 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. దక్షిణాఫ్రికా (117), ఆస్ట్రేలియా (100), ఇంగ్లాండ్ (99), న్యూజిలాండ్ (97) ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. బ్యాట్స్‌మెన్ జాబితాలో స్మిత్ (941), రూట్ (885), విలియమ్సన్ (880), పుజారా (866), కోహ్లీ (826) టాప్-5లో కొనసాగుతున్నారు. లంకతో జరిగిన టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు చేసిన ధావన్ ఏకంగా 21 స్థానాలు ఎగబాకి 39వ స్థానాన్ని దక్కించుకున్నాడు. షమి ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 23వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. బౌలర్ల జాబితాలో తొలి రెండు స్థానాల్లో భారత్‌కు చెందిన రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ నిలిచారు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా, అశ్విన్.. రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు.

సచిన్‌ను ఎందుకు బహిష్కరించ వద్దు?



న్యూఢిల్లీ : మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ ప్రముఖ నటి రేఖ.. రాజ్యసభ సమావేశాలకు హాజరుకాకపోవడంపై మరోసారి విమర్శలు చెలరేగాయి. రాజ్యసభలో నామినేటెడ్ సభ్యుల హాజరు తక్కువగా ఉంటుందంటూ సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ నరేశ్ అగర్వాల్ విమర్శలు చేశారు. సమావేశాలపై ఆసక్తి లేకపోతే సచిన్, రేఖ తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. మంగళవారం జరిగిన రాజ్యసభ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తిన ఎంపీ నరేశ్.. సచిన్, రేఖలను దేశం విడిచి పారిపోయిన లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాతో పోల్చడం గమనార్హం. మాల్యాను సభ నుంచి బహిష్కరించగలిగితే.. సచిన్, రేఖలను కూడా బహిష్కరించలేమా? అని ప్రశ్నించారు. పలు బ్యాంకులకు వేల కోట్ల రూపాయల రుణాలు ఎగవేసిన మాల్యా.. గతేడాది దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. కాగా.. సచిన్, రేఖల హాజరుపై ఎంపీ నరేశ్ అగర్వాల్ విమర్శలు చేయడం ఇది తొలిసారి కాదు. ఈ ఏడాది మార్చిలో పార్లమెంట్ సమావేశాలు జరిగిన సమయంలోనూ నరేశ్ దీని గురించి ప్రస్తావించారు. నామినేటెడ్ సభ్యులు సమావేశాలకు వస్తారని ఎంతో ఆత్రూతగా చూశాం. కానీ వారు రాలేదు. సమావేశాలు మొత్తం పూర్తయినా వారిని ఒక్కసారైనా చూడలేదు అని సచిన్, రేఖలనుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

చైనా సత్తా చూపిస్తా.. కాచుకో విజేందర్

న్యూఢిల్లీ : ఓటమి ఎరుగని ప్రొ బాక్సర్ విజేందర్ సింగ్ చేసిన చైనా ప్రొడక్ట్ వ్యాఖ్యలపై అతడి చైనా ప్రత్యర్థి జుల్ఫికర్ మైమైతియాలి ఘాటుగా స్పందించాడు. ఈ ఇద్దరూ ఆగస్టు 5న ముంబయిలో బ్యాటిల్ గ్రౌండ్ ఆసియా పేరుతో నిర్వహించే భారీ బౌట్‌లో తలపడనున్నారు. బౌట్‌కు ముందు ఒకర్నొకరు మాటలతో కవ్వించుకుంటున్నారు. నా కోసం ప్రార్థించండి. మరో నాకౌట్ చేసేందుకు 100 శాతం పోరాడతా. ప్రత్యర్థి (జుల్ఫికర్)ని 45 సెకన్లలో నాకౌట్ చేసేందుకు ప్రయత్నిస్తా. ఎందుకంటే చైనా ఉత్పత్తులు ఎక్కువ కాలం మన్నికగా ఉండవు మరి! అని విజేందర్ అన్నాడు. దీనిపై స్పందించిన జుల్ఫికర్ చైనీయుల సత్తా ఏంటో విజేందర్‌కు చూపిస్తా. సమయం వచ్చినప్పుడు చైనా సామర్థ్యం ఏంటో చూపించాం. విజేందర్ గుణపాఠం నేర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది. విజేందర్.. ఆగస్టు 5న మీ ఇంటికొస్తున్నా. నా బెల్ట్‌తో పాటు మీ బెల్ట్ కూడా తీసుకెళ్తా. తొలి రౌండ్లలోనే నిన్ను ఓడిస్తా అని ఘాటుగా బదులిచ్చాడు.

కొత్త చర్చకు తెర తీసిన కోచ్

ధోనీ, కోహ్లీలో ఎవ్వరు గొప్ప అనేదే హాట్ టాపిక్



కొలంబో: టీమిండియా కోచ్ రవిశాస్త్రి సరికొత్త వాదనకు తెరతీశాడు. కోహ్లీ, ధోనీల్లో ఎవరు గొప్ప అన్నదే ఆ చర్చ! ఎవరికీ సాధ్యం కాని రీతిలో వరుసగా రికార్డుల్ని బద్దలు కొడుతున్నాడు సారథి విరాట్ కోహ్లీ. మూడు ఐసీసీ టోర్నీలైన వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్‌ను నిలబెట్టాడు ధోనీ. ఆ ఘనతలను కోహ్లీ అందుకుంటాడని రవిశాస్త్రి అంటున్నాడు.

ఆ ఇద్దర్నీ దాటేశాడు

కోహ్లీ భారత జట్టును అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నాడని రవిశాస్త్రి అంటున్నాడు. 20 టెస్టులకు పైగా సారథ్యం వహించిన అందరు కెప్టెన్లలో కోహ్లీ విజయాల శాతమే (62.96) ఎక్కువ. 27 టెస్టులకు సారథ్యం వహించి 17 గెలిపించాడు. ధోనీ 60 మ్యాచుల్లో 27 విజయాలు (45 శాతం), గంగూలీ 49 టెస్టుల్లో 21 విజయాలు (42.85) అందించారని రవిశాస్త్రి ఉదహరిస్తున్నాడు.

అందుకోవడం ఖాయం!

విరాట్ ఎదుగుదల చూస్తుంటే కచ్చితంగా ధోనీని అందుకుంటాడని అనిపిస్తోంది. ఆటగాడిగా, వ్యాఖ్యాతగా, కోచ్‌గా 35 ఏళ్లు నేను క్రికెట్‌లో ఉన్నా. సచిన్‌ను మినహాయిస్తే కోహ్లీలా రికార్డులు బద్దలు కొడుతున్న వారిని ఇప్పటి వరకు చూడలేదు. కెరీర్ సగంలోనే అతడు దిగ్గజాలను చేరుకున్నాడు. అసలు కోహ్లీ ఎక్కడ ఆగుతాడో అని నాకు ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది. ధోనీ ఎదిగిన బాటలోనే కోహ్లీ పయనిస్తున్నాడు. సారథిగా డాన్ బ్రాడ్‌మన్ 101.51, స్టీవ్‌స్మిత్ 73.27 తర్వాత అత్యుత్తమ సగటు కోహ్లీదే (61.09). అతడు వారిద్దరినీ దాటేయడం మనం చూడొచ్చు అని రవిశాస్త్రి అన్నాడు.

మిథాలీకి బీఎండబ్ల్యూ కారు

గోపీచంద్ అకాడమీలో అందజేసిన చాముండేశ్వరినాథ్



హైదరాబాద్ : ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత మహిళల జట్టు సారథి మిథాలీరాజ్‌కు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు చాముండేశ్వరినాథ్ బీఎండబ్ల్యూ కారును కానుకగా అందజేశారు. గోపీచంద్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాముండేశ్వరినాథ్.. మిథాలీ రాజ్‌కి కారు తాళాలు అందించారు. ఇంగ్లాండ్‌లో ప్రపంచకప్‌లో భారత్ సెమీఫైనల్లో విజయం సాధించిన అనంతరం చాముండేశ్వరినాథ్.. సారథి మిథాలీకి బీఎండబ్ల్యూ కారును అందజేస్తానని వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం గోపిచంద్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మిథాలీకి కారును అందజేశారు. 2016లో రియో ఒలింపిక్స్‌లో పతకాలు గెలిచిన పీవీ సింధు, సాక్షి మాలిక్, తృటిలో పతకం చేజార్చుకున్న దీప కర్మాకర్, సింధు కోచ్ గోపిచంద్‌కి చాముండేశ్వరినాథ్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ చేతుల మీదుగా బీఎండబ్ల్యూ కార్లు అందజేసిన సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·